ప్రకటనల కోసం
సంప్రదించండి
9848 328 698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
03.06.2024 సోమవారం | సంపుటి : 10 సంచిక : 324 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
JANAMSAKSHI TV
తెలంగాణ  Simultaneously Published from Hyderabad & Karimnagar  ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



### తెలంగాణకు రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

గొప్ప వారసత్వం, భిన్న సంస్కృతులు తెలంగాణలో కనిపిస్తాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఆమె ఎక్స్(ట్విటర్) వేదికగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐటీ సేవల్లో రాష్ట్రం గుర్తింపు పొందిందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి తెలంగాణ అందించిన సహకారం ప్రతి భారతీయుడికి గర్వకారణ మని తెలిపారు. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్లు నరేంద్ర మోదీ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. తెలంగాణప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.. దేశాభివృద్ధికి అందించిన సహకారం మరువలేనిది.. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి తెలంగాణ ప్రత్యేకతలు.. తెలంగాణ అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం.. అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తెలంగాణ సోదర సోదరీమణులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రం, దేశాభివృద్ధికి అందించిన సహకారం ప్రతి భారతీయునికి గర్వకారణం . గొప్ప చరిత్ర,విశిష్టమైన సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం..'నరేంద్ర మోదీ..



# ట్యాంక్‌బండ్‌పై జయ జయహో తెలంగాణ



## మాట నిలబెట్టుకున్నాం.. తెలంగాణ ఇచ్చాం..

- అమరుల స్వప్నాన్ని సాకారం చేస్తాం
- తెలంగాణకు శుభాకాంక్షలు తెలిపిన సోనియా గాంధీ

న్యూఢిల్లీ: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంపై సోనియా వీడియో సందేశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.. తెలంగాణ అమరులకు శ్రద్ధాంజలి ఘటించిన సోనియా.. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఏర్పాటు చేశామన్నారు. పదేళ్లలో తెలంగాణ ప్రజలు నన్ను ఎంతో గౌరవించారని.. ప్రజల కల నెరవేర్చే బాధ్యత తమపై ఉందన్నారు. అమరవీరుల కలలను నెరవేర్చాలి.. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను.. రేవంత్ సర్కార్ అమలు చేస్తుందని ఆశిస్తున్నా అంటూ .. సోనియా వీడియో

## అంబరాన్నంటిన సంబురాలు

### తెలంగాణ చరిత్రను కండ్లకుకట్టిన కళారూపాలు

**రాష్ట్ర గీతానికి 5 వేల మంది ట్రైనీ పోలీసులతో ఫ్లాగ్ వాక్**

> స్వరాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ... అందెశ్రీ కలం నుండి జాలువారిన "జయ జయహే తెలంగాణ.." గేయాన్ని రాష్ట్రం గీతంగా ప్రకటించుకోవడం గర్వంగా ఉంది.
> - సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, జూన్ 2 (జనంసాక్షి) : రాష్ట్రావిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన సంబురాలు అంబరాన్నంటాయి. ట్యాంక్‌బండ్‌పై 'పదేళ్ల పండుగ' పేరుతో రాష్ట్ర చరిత్ర, వైభవాన్ని చాటేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ రాధాకృష్ణన్‌తో కలిసి అక్కడ స్టాళ్లను పరిశీలించారు. అనంతరం సభాస్థలికి గవర్నర్‌ను సీఎం ఆహ్వానించగా, ముఖ్యమంత్రికి సీఎస్ శాంతి కుమారి ఆహ్వానం పలికారు. గవర్నర్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేపట్టారు.

భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చరిత్రను, వైభవాన్ని చాటి చెప్పేలా 17 రకాల కళారూపాలు ప్రదర్శించారు. వేడుకలు జరుగుతున్న సమయంలో వర్షం పడటంతో సాంస్కృతిక కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడినప్పటికీ, 5 వేల మంది ట్రైనీ పోలీసులతో పరేడ్?తో పాటు కళాకారుల కార్నివాల్ సాగింది. వర్షంలోనూ ఘట విన్యాసం, ఒగ్గుడోలు, బోనాల కోలాటం, గుస్సాడీ, బతుకమ్మ తదితర కళారూపాల ప్రదర్శన ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. అనంతరం వేదికపై తెలంగాణకు నృత్య నీరాజనం పేరుతో సంప్రదాయ, పేరిణి భేరిణి శివతాండవం తదితర నృత్య రూపాలు అందరినీ ఎంతగానో ఆకర్షించాయి. కళారూపాల ప్రదర్శన అనంతరం పూర్తి నిడివి కలిగిన "జయ జయహే తెలంగాణ" రాష్ట్ర గీతాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం గీత రచయిత అందె శ్రీ, స్వరకర్త కీరవాణిని సీఎం సన్మానించారు. మిగతా 2లో..

## అభివృద్ధి కోసం 3 జోన్లుగా రాష్ట్రం

### సమగ్రాభివృద్ధి సాధిస్తాం..



- ఆత్మగౌరవం కోసమే తెలంగాణ.. బానిసత్వం కోసం కాదు
- మెగా డీఎస్సీ, ఉద్యోగ కల్పన సాకారం చేసేదిశగా పాలన
- అన్నదాతల కష్టాలను తీర్చేవిధంగా సర్కారు నిర్ణయాలు
- పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించి ప్రసంగించిన సిఎం రేవంత్‌రెడ్డి
- అందెశ్రీ జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆవిష్కరణ

తెలంగాణ జీవనశైలి స్వేచ్ఛ అని.. ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం రాష్ట్ర ప్రజల తత్వమని చెప్పారు. సంక్షేమం ముసుగులో చెరబట్టాలని చూస్తే ఇక్కడి సమాజం సహించదన్నారు.

## తెలంగాణకు మేమే రక్ష

### అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకోసం పనిచేస్తాం

- బస్సు యాత్రతో ప్రజల్లో మళ్లీ కదలిక వచ్చింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 105 సీట్లు వస్తాయి
- ప్రొఫెసర్ జయశంకర్ సార్ లాంటి వారి వల్లనే తెలంగాణ ఉద్యమం
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



హైదరాబాద్, జూన్ 2 (జనంసాక్షి): ఎన్నికల్లో గెలుపోటములు సహజమని.. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మనకు మనమే కాదని.. ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పుకో వాలని అన్నారు. కొన్ని క్షణాలు చాలా గొప్పగా ఉంటాయన.. కొన్ని క్షణాలు బాధగా ఉంటాయని చెప్పారు. అవి ఊహించుకుంటే ఇప్పుడు కూడా దుఃఖం వచ్చేలా ఉందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది అని.. ఈ సమయంలో ఆయ న్ను స్మరించుకోకుండా ఉండలేమని అన్నారు.25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఈ గులాబీ జెండాది అని కేసీఆర్ అన్నారు. 'బీఆర్ఎస్ మహావృక్షం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక కొంత నైరాశ్యంలో ఉన్నాం. ఆ తర్వాత నేను బస్సు యాత్ర మొదలు పెట్టగానే మళ్లీ అదే గర్జన కనిపించింది. మోకాళ్ల ఎత్తు కూడా లేనోళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఖతం అయితది అంటు న్నారు. వందకు వంద శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. రైతు బంధు ఊరికనే ఇవ్వలేదు. స్థిరీకరణ కోసం ఇచ్చాం. చేప పిల్లలు, గొర్రెలు ఇస్తుంటే కూడా అవమానించారు. బీఆర్ఎస్ మిగతా 2లో..

## ఎమ్మెల్సీలో బిఆర్ఎస్‌కు స్థానిక విజయం



మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 2 (జనంసాక్షి): మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భారాస విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై భారాస అభ్యర్థి నవీన్ కుమార్‌రెడ్డి 109 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు సమాచారం. మార్చి 28న పోలింగ్ నిర్వహించగా.. ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఉదయం 8 గంటల నుంచి మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కౌంటింగ్ నిర్వహించారు. ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మొత్తం 1,439 మంది ఓటర్లు ఉండగా.. 1,437 మంది ఓటుహక్కు వినియో గించుకున్నారు. కౌంటింగ్ కోసం మొత్తం ఐదు టేబుళ్లు ఏర్పాటు చేశారు. 1437 మిగతా 2లో..

## 'ఆరా'కు అగ్నిపరీక్ష

- ఏపీ ఎగ్జిట్ పోల్స్‌లో భిన్నమైన ఫలితం
- ప్రధాన సంస్థలన్నీ ఒకవైపు.. ఆరా మరోవైపు..
- సామాజిక మాధ్యమాల్లో పెద్దఎత్తున ట్రోలింగ్

హైదరాబాద్, జూన్ 2 (జనంసాక్షి) : ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ విషయం లో ప్రధాన సంస్థగా పేరొందిన ఆరాకు అగ్ని పరీక్ష ఎదురుకా నుంది. ముఖ్య సంస్థలన్నీ ఒకేరమైకన ఫలితాన్ని విడుదల చేయగా.. ఒక్క ఆరా మాత్రమే వైసీపీ సర్కార్ మళ్లీ వస్తుందని ప్రకటించడం సర్వత్రా నివ్వెరపరిచింది. రాజకీయ వర్గాలు, విశ్లేషకులు, విమర్శకులు సైతం ముక్కున వేలేసుకున్నారు. ఆరా మస్తాన్ ప్రెస్‌మీట్ పెట్టి పలు విశ్లేషణలు వెల్లడించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 94 నుంచి 104 సీట్లను సాధించి రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఆయన వెల్లడించిన ఫలితాలపై రాజకీయ విశ్లేషకులు మిగతా 2లో..

ఏపీ అసెంబ్లీ ఎన్నికలు - ఎగ్జిట్ పోల్స్

| | తెదేపా + | వైకాపా | ఇతరులు |
|---|---|---|---|
| రైజ్ | 113 - 122 | 48 -60 | 0 - 1 |
| జనగళం | 104 - 118 | 44 - 57 | 0 |
| చాణక్య స్ట్రాటజీస్ | 114 - 125 | 39 - 49 | 0 - 1 |
| పయనీర్ | 144 | 31 | 0 |
| పీపుల్స్ పల్స్ | 111 - 135 | 45 - 60 | 0 |
| కేకే సర్వేస్ | 161 | 14 | 0 |
| ఆరా | 71-81 | 94-104 | 0 |




## జూన్ 4నే కౌంటింగ్

- భారత్‌లో ఏప్రిల్ 26 నుంచి జూన్ 1 వరకు సార్వత్రిక ఎన్నికలు
- ముగిసిన పోలింగ్... జూన్ 4న ఓట్ల లెక్కింపు
- అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీల కాలపరిమితి నేటితో ముగింపు
- అందుకే ఇవాళే ఆ రెండు రాష్ట్రాల ఫలితాలు వెల్లడి




న్యూఢిల్లీ, జూన్ 2 (జనంసాక్షి): భారత్‌లో ఐదేళ్లకోసారి వచ్చే సార్వత్రిక ఎన్నికలు ఈసారి మొత్తం 7 దశల్లో జరిగాయి. ఏప్రిల్ 26న తొలి దశ పోలింగ్ జరగ్గా, జూన్ 1న చివరిదైన ఏడో దశ పోలింగ్ జరగడంతో, ఓటింగ్ సమరం ముగిసింది. ఇక జూన్ 4న దేశవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అయితే, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు మాత్రం ఆదివారం అసెంబ్లీ ఎన్నికలకు కౌంటింగ్ జరిగింది.

ఆదివారంతో ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి ముగుసింది. అందుకే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఓట్లను ముందస్తుగా లెక్కించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో బీజేపీ అధికారం నిలబెట్టుకోగా, సిక్కింలో ఎస్కేఎమ్ పార్టీ (సిక్కిం క్రాంతికారీ మోర్చా) మరోసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకుంది.

అరుణాచల్ ప్రదేశ్‌లో ఫలితాలను చూస్తే... బీజేపీకి 46, ఎన్పీపీకి 5, ఎన్సీపీకి 3, పీపీఏకి 2, కాంగ్రెస్ కు 1, ఇండిపెండెంట్ అభ్యర్థులకు 3 స్థానాలు వచ్చాయి. అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 60 సీట్లు ఉన్నాయి. 10 సీట్లు మిగతా 2లో..



## అధికారంలోకి రాగానే..

### 100 రోజుల యాక్షన్ ప్లాన్

**అధికారులతో ప్రధాని మోడీ సమీక్ష**

న్యూఢిల్లీ,జూన్ 2 (జనంసాక్షి) : కేంద్రంలో మూడోసారి అధికారం భాజపా దేనంటూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువ డడంతో కమలం పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తోంది. ముందే చెప్పిన విధంగా వంద రోజుల భవిష్యత్ ప్రణాళికపై ప్రధాని మోడీ దృష్టి సారించారు. అధికారం చేపట్టగానే చేసే ప్రాధాన్యతాంశాలపై ఉన్నతస్థాయిలో చర్చిస్తు న్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కన్యా కుమారిలో దాదాపు 45గంటల పాటు ధ్యానం ముగించుకున్న ప్రధాని మోదీ.. వివిధ అంశాలపై సమీక్షలతో ఆదివారం షెడ్యూల్ బిజీ బిజీగా కొనసాగుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు మిగతా 2లో..



## కేసీఆర్‌కు కటకటాలు తప్పవు

- ప్రభాకర్‌రావును కలిసేందుకే హరీశ్ రావు అమెరికా..
- మంత్రి కోమటిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

2

Vs

## రుజువు చేయండి

- అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాస్తా
- మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలకు హరీష్ రావు సవాల్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలపై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఘాటుగా స్పందించారు.



2



## కమ్మిన కారుమేఘం

- మూడురోజుల ముందే ముద్దాడిన రుతుపవనం
- మరో మూడ్రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో విస్తరణ
- ఆంధ్రప్రదేశ్‌ను తాకిన నైరుతి
- ఉరుములతో పలు ప్రాంతాల్లో తొలకరి

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

12



2

## అరుణాచల్‌లో కమల వికాసం

- అధికారం నిలబెట్టుకున్న బీజేపీ
- మెజారిటీ మార్క్ 31 స్థానాల్లో గెలుపు
- కొనసాగుతున్న కౌంటింగ్
- సిక్కింలో ఎస్‌కేఎం జయకేతనం



12

## తీహార్ జైల్లో కేజ్రీవాల్ లొంగుబాటు

- జైలు అధికారుల ముందు లొంగిపోయిన ఆప్ అధినేత
- ముగిసిన మధ్యంతర బెయిల్ గడువు

ఈడీ అభ్యర్థన మేరకు కోర్టు జూన్ 5 వరకూ కేజ్రీవాల్‌కు జుడీషియల్ కస్టడీ పొడిగింపు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
3 జూన్ 2024

# అభివృద్ధి కోసం 3 జోన్లుగా రాష్ట్రం




**హైదరాబాద్, జూన్ 2 (జనంసాక్షి):** పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. జాతీయ జెండా ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య ఉన్న అడ్డుగోడలు బద్దలు కొట్టామని వివరించారు. ఇందిరా పార్కులో ధర్నాలకు అనుమతినిచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామన్నారు. తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి పదేళ్లు అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరులకు నివాళులు అర్పించారు. ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిన ఆ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. బానిసత్వాన్ని తెలంగాణ భరించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ యువత కోరుకున్నట్టుగా టీఎస్ స్థానంలో టీజీ ఏర్పాటు చేశామని వివరించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి రాష్ట్రం 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్ గుర్తుచేశారు. రాష్ట సంపద పెంచడం, ఆర్థిక పునరుజ్జీవనం సాధించడం కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజిస్తున్నామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి ఔటర్ రింగ్ రోడ్ వరకు అర్బన్ తెలంగాణగా ఉంటుందని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు సబర్బన్ తెలంగాణ అని.. రీజనల్ రింగ్ రోడ్ నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గల ప్రాంతాన్ని గ్రామీణ తెలంగాణగా పరిగణిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను సీఎం రేవంత్ విడుదల చేశారు. తెలంగాణ డ్రీమ్- 2050 మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా ఉండాలని అనుకున్నాం. ఇప్పుడు రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటిస్తున్నాం. జాతి చరిత్రకు అద్దంపట్టేదే రాష్ట్ర చిహ్నం. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది అందులోనే. సూచనలకు అనుగుణంగా నూతన చిహ్నాన్ని రూపొందిస్తున్నాం. ప్రజల ఆకాంక్షల మేరకు టీఎస్‌ను.. టీజీగా మార్చాం. సగటు గ్రామీణ మహిళా రూపమే తెలంగాణ తల్లి రూపంగా ఉండాలని రేవంత్ అన్నారు. తెలంగాణను 3 జోన్లుగా విభజన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని తెలిపారు. త్వరితగతిన రీజినల్ రింగు రోడ్డు పూర్తిచేస్తామన్నారు. తాలు, తరుగు లేకుండా ధాన్యం కొంటున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొంటున్నాం. రైతుల ఖాతాల్లో రూ.7,500 కోట్లు జమ చేశాం. మూసీ సుందరీకరణ కార్యక్రమాన్ని చేపడతాం. దీనికోసం రూ.వెయ్యి కోట్లు కేటాయించాం. ప్రజల అవసరాలకు తగినట్లు మెట్రో విస్తరణ జరుగుతుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ నీరు ఇచ్చే ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. డ్రగ్స్, గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం అని వివరించారు. ఈ అంశంలో ఎంతటి వారున్నా వదిలిపెట్టం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10లక్షలకు పెంపును అమలు చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. 30వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. 11,062 పోస్టులతో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చాం. ఈ ఏడాది 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.22,500కోట్లు కేటాయించాం. మండల కేంద్రాల్లో అంతర్జాతీయ మోడల్ స్కూళ్ల నిర్మాణం మా బాధ్యత. స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, రాజకీయ పార్టీల నేతలు. సిఎస్ శాంతి కుమారి, డిజిపి రవిగుప్తా తదితరులు పాల్గొన్నారు.



### అమరులకు సిఎం రేవంత్, మంత్రుల నివాళి

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా తొలుత సీఎం రేవంత్‌రెడ్డి గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద అమరులకు ఘనంగా నివాళి అర్పించారు. పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతోపాటు మంత్రులు, ఇతరులు కూడా పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, తుమ్మల, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అమర వీరుల స్తూపానికి నివాళి అర్పించారు. అమరుల స్థూపాన్ని సర్వాంగ సుందరంగా పూలతో అలంకరించారు. మరోవైపు వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాల్లో సిఎం పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాలను వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేసారు.

# కేసీఆర్‌కు కటకటాలు తప్పవు

**హైదరాబాద్, జూన్2 (జనంసాక్షి) :** మాజీ సీఎం కేసీఆర్‌కు కటకటాలు తప్పవని, లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు తర్వాత భారాసలో ఎవరూ ఉండరని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అధినేత కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. మంత్రి పదవి రాలేదనే కారణంతోనే అప్పట్లో తెలంగాణ ఉద్యమం చేపట్టారని, అమాయకులను రెచ్చగొట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్‌తో భోజనం చేయాలంటే రూ.లక్ష వసూలు చేసేవారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలంతా సోనియాగాంధీకి రుణపడి ఉండాలని చెప్పిన కేసీఆర్.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఆమె కాళ్లు మొక్కారని గుర్తు చేశారు. ' అధికారంలోకి వచ్చాక కేసీఆర్.. చేపలు, గొర్రెల పంపిణీ పేరిట రూ.వేల కోట్లు తిన్నారు. ప్రపంచంలో వింత అని చెప్పిన మేడిగడ్డ మూడేళ్లలో కూలిపోయింది. మేడిగడ్డకు మరమ్మతులు చేసినా గ్యారంటీలేదని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. భారాస చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. వందల ఎకరాలు ఉన్నవారికి కూడా రైతుబంధు వేశారు. 70 వేల మంది టీచర్లు రిటైర్ అయినా డీఎస్సీ నిర్వహించలేదు' అని కోమటిరెడ్డి విమర్శించారు. కానీ తాము అలా కాకుండా పంద్రాగస్టుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయబోతున్నామని పునరుద్ఘాటించారు. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిబయటపెట్టారు. ఈ కేసు విషయంలో అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో మాజీ మంత్రి హరీష్‌రావు దొంగచాటుగా గత సీఎండీ ప్రభాకర్ రావును అమెరికా వెళ్లి కలిసి వచ్చారని ఆరోపించారు. మే 26న ఎమిరేట్స్ విమానంలో హరీష్‌రావును కేసీఆర్ అమెరికా పంపారని విమర్శించారు. గత సీఎండీ ప్రభాకర్‌కి ఎప్పుడు ఫోన్ చేసినా హాస్పిటల్లో ఉన్నానని చెప్పేవాడన్నారు. అసెంబ్లీకి వచ్చే మొహం కేసీఆర్‌కి లేదన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలవలేదని ప్రమాణం చేయడానికి హరీష్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరికి చెప్పకుండా అమెరికా వెళ్లాల్సిన అవసరం హరీష్‌రావుకి ఏమొచ్చిందని నిలదీశారు. ఎన్ని రోజులైనా కేసీఆర్‌ని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభాకర్ రావును వెంటనే వచ్చి పోలీసులకు లొంగిపోవాలని కేసీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కూడా తన తప్పు ఒప్పుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన ప్రభాకర్ రావును కలవడానికే హరీష్ అమెరికా వెళ్లారని ఆరోపణలు చేశారు. మంత్రి కోమటిరెడ్డి నివాసంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.... ప్రభాకర్ రావు ఇండియాకు రాకుండా ఆపేందుకే హరీష్ అమెరికా వెళ్లారన్నారు. ట్యాపింగ్ చేస్తూ భార్యాభర్తల ఫోన్లు కూడా విన్నారని... ప్రభాకర్ రావు అప్రూవర్‌గా మారితే ఇబ్బంది అవుతుందని కేసీఆర్ భయపడు తున్నారన్నారు.

# రుజువు చేయండి

హైదరాబాద్, జూన్ 2(జనంసాక్షి) : ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితునిగా భావిస్తున్న మాజీ ఐఏఎస్ ప్రభాకర్ రావును అమెరికాలో హరీశ్ రావు రహస్యంగా కలిశారంటూ మంత్రి కోమటిరెడ్డి చేసిన ఆరోపణలను హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మతిభ్రమించిందని.. ఆయన డాక్టరుకు చూపించుకోవడం మంచిదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు అబద్దాలతో ప్రభుత్వాలు నడుపుతున్నారని చెప్పడానికి ఆ ఆరోపణ ఒక ఉదాహరణ అని హరీశ్ రావు చెప్పుకొచ్చారు. తాను తన కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు వెళ్లింది వాస్తవమని హరీశ్ రావు తెలిపారు. అయితే తాను అమెరికా వెళ్లినట్టుగా.. ప్రభాకర్ రావును కలిసినట్టుగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారన్నారు. ఒకవేళ తాను అమెరికా వెళ్లి.. ప్రభాకర్ రావుని కలిసినట్లు రుజువు చేస్తే అమరవీరుల స్తూపం ముందు ముక్కు నేలకు రాయడానికి తాను సిద్ధమని.. రుజువు చేయకపోతే వెంకట్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పి అమరవీరుల స్తూపం ముందు ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీలో బిఆర్ఎస్ స్థానిక విజయం

ఓట్లలో 21 చెల్లనివిగా గుర్తించారు. మిగిలిన 1416 ఓట్లలో నవీన్‌కుమార్‌రెడ్డికి 762, మన్నె జీవన్‌రెడ్డికి 653, స్వతంత్ర అభ్యర్థికి ఒక్క ఓటు వచ్చాయి. భారాస అభ్యర్థి విజయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి శాసనసభ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.

# జూన్ 4నే కౌంటింగ్

బీజేపీకి ఏకగ్రీవం కావడంతో మిగిలిన 50 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు.

ఇక సిక్కింలో చూస్తే... మొత్తం అసెంబ్లీ స్థానాల సంఖ్య 32. తుది ఫలితాల అనంతరం అధికార ఎస్కేఎమ్ పార్టీకి 31 స్థానాలతో తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది. ఎంతో ఘన చరిత్ర ఉన్న సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎస్డీఎఫ్) కు 1 స్థానం లభించింది.

ఎస్డీఎఫ్ 2019 వరకు సిక్కింను పాతికేళ్ల పాటు పాలించింది. ఆ పార్టీ అధినేత పవన్ కుమార్ చామ్లింగ్ దేశంలోనే సుదీర్ఘకాలం పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అలాంటి రికార్డు ఉన్న చామ్లింగ్ తాజా ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి రెండు చోట్లా ఓడిపోయారు. 1985 నుంచి ఓటమన్నది లేకుండా వరుసగా 8 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన చామ్లింగ్ ఇదే తొలి ఓటమి.

# పనికి మాలిన చర్చలతో మనసు పాడుచేసుకోవద్దు

**ఎగ్జిట్‌పోల్ ఫలితాలకు వ్యతిరేక చర్చలపై పికె సలహా**



**న్యూఢల్లీ,జూన2(జనంసాక్షి) :** కొందరు చేపట్టే అనవసర రాజకీయ చర్చలు వింటూ సమయం వృథా చేసుకోవద్దని ప్రశాంత్ కిశోర్ ప్రజలకు సలహా ఇచ్చారు. పలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు తన అంచనాలకు అనుకూలంగా వెలువడిన తర్వాత ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తొలిసారి స్పందించారు. ఈసారి ఎప్పుడైనా ఎన్నికలు.. రాజకీయాలపై చర్చలు జరుగుతుంటే బూటకపు జర్నలిస్టులు, నోరేసుకుపడే రాజకీయ నాయకులు, స్వయం ప్రకటిత సోషల్ మీడియా మేధావుల పనికిమాలిన చర్చలు, విశ్లేషణలపై మీ సమయం వృథా చేసుకోవద్దని ప్రజలకు పీకే సలహా ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 300కు పైగా సీట్లు సాధిస్తుందని ప్రశాంత్ కిశోర్ మొదటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల కూడా ఆయన చేసిన ఎక్స్ పోస్టులో తన అంచనాల్లో ఎలాంటి మార్పు ఉండదనే ఉద్దేశం కనిపించింది. కానీ, కొన్నాళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో.. ప్రశాంత్ కిశోర్ గతంలో చేసిన అంచనాలు తలకిందులైన విషయాన్ని ప్రస్తావించారు. ఆ క్రమంలోనే జర్నలిస్టుకు, కిశోర్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయన ప్రత్యర్థులను సవాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. నిరాశలో కూరుకుపోయిన వారికి ఒక సలహా ఇచ్చారు. 'జూన్ 4న మీ గొంతు తడారిపోకుండా నీళ్లు దగ్గర పెట్టుకోండి' అని ఎద్దేవా చేశారు. 2021లో వెస్ట్ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ మెజార్టీ సాధిస్తుందని ఆయన వేసిన అంచనా నిజమైందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా వైకాపా ప్రభుత్వానికి ఎన్నికల ఫలితాలు షాక్ ఇస్తాయని ఆయన జోస్యం చెప్పిన విషయం తెలిసిందే. ఇక్కడ ఎన్‌డీఏ కూటమి భారీగా సీట్లను సాధిస్తుందని పేర్కొన్నారు. ఇక దేశ వ్యాప్తంగా తూర్పు, దక్షిణ భారతంలోనూ భాజపా సీట్లు, ఓట్లశాతం పరంగా గణనీయమైన పురోగతి కనబరుస్తుందని తెలిపారు. భాజపాను అడ్డుకునేందుకు ప్రతిపక్షానికి అవకాశాలు ఉండేవని.. కానీ, బద్ధకం, తప్పుడు వ్యూహాలతో వాటిని కాలదన్నుకుందని విశ్లేషించారు.

## అరుణాచల్‌లో కమల వికాసం

**న్యూఢిల్లీ, జూన్ 2 (జనంసాక్షి):** అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం వికసించింది. మెజారిటీ మార్కుకు అవసరమైన స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారు. ఏకగ్రీవంగా పది స్థానాలను గెలుచుకున్న బీజేపీ.. 33 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచినట్లు ఈసీ ప్రకటించింది. మార్చి 18న జరిగిన అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ రెండు రాష్ట్రాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది.

అయితే, అరుణాచల్ ప్రదేశ్ లో బీజేపీ, సిక్కింలో సిక్కిం క్రాంతికారీ మోర్చా (ఎస్ కేఎం) మెజారిటీ మార్కును ఇప్పటికే దాటేశాయని ఈసీ వెల్లడించింది. సిక్కింలో మరోసారి ఎస్ కేఎం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే 18 స్థానాల్లో ఎస్ కేఎం అభ్యర్థులు గెలుపొందగా.. మరో 13 స్థానాల్లో ముందంజలో ఉన్నట్లు ఫలితాల్లో కనిపిస్తోంది.

# 'ఆరా'కు అగ్నిపరీక్ష

పలు అనుమానాలను, సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీవల్ల మూడు ఎంపీ స్థానాలను వైసీపీ కోల్పోతుందని మస్తాన్ అంచనా వేశారు. వైఎస్ షర్మిల లాంటి బలమైన నాయకురాలు పోటీలో ఉన్న కడపలోనే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రానప్పుడు మిగతా స్థానాల్లో కాంగ్రెస్ ఎలా ప్రభావం చూపనుందని ప్రశ్నిస్తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో ప్రభావం చూపినవారు అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ప్రభావం చూపలేకపోయారనేది విషయాన్ని మస్తాన్ మరిచిపోయినట్లున్నారని ప్రశ్నిస్తున్నారు. అయితే మరికొందరు మస్తాన్ మరో లగడపాటి కానున్నారంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుండటం చర్చకు దారితీసింది.

**ఇదీ ఆరా ప్రకటించిన ఫలితం..!**

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ గెలిచి మరోసారి అధికారంలోకి రాబోతోందని ఆరా మస్తాన్ పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 94 నుంచి 104 సీట్లు వస్తాయని.. ఎన్డీయేకు 71 నుంచి 81 సీట్లు వస్తాయని మస్తాన్ చెప్పారు. ఎన్డీయేకు 47.55 శాతం.. వైసీపీకి 49.40 శాతం, ఇతరులకు 3.04 శాతం ఓట్లు రావొచ్చని మస్తాన్ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయేకి 10 నుంచి 12 సీట్లు.. వైసీపీకి 13 నుంచి 15 సీట్లు వస్తాయని ఆరా మస్తాన్ అంచనా వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయేకు 47.68 శాతం.. వైసీపీకి 48.29 శాతం, ఇతరులకు 4.03శాతం ఓట్లు వస్తాయని చెప్పారు.

**మోదీ వందరోజుల భవిష్యత్ ప్రణాళిక**

చేశాక అమలు చేయాల్సిన 'తొలి 100 రోజుల' ప్రణాళికపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. రెమాల్ తుపాను కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో వరదల ప్రభావంపై ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ తొలుత రివ్యూ నిర్వహించనున్నారు. అనంతరం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల వల్ల అనేక రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్న మరణాలు, బాధిత కుటుంబాలకు సాయంపై సమీక్ష చేయనున్నారు. వీటితోపాటు జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలపైనా ఉన్నతాధికారులతో చర్చించనున్నారు. మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత.. మొదటి 100 రోజుల కార్యాచరణపైనా ఉన్నతాధికారులతో ప్రధాని మోదీ మేధోమథనం జరపనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఎన్నికలకు ముందే కేంద్ర మంత్రులకు సూచించారు. వంద రోజుల్లో అమలు చేయాల్సిన కార్యక్రమాల ప్రాధాన్యతా క్రమాన్ని రూపొందించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఘనుడు కెసిఆర్

**ఆధునిక భారతంలో మరో పోరాటం ఇది**

**ఎక్స్ వేదికగా కెటిఆర్ శుభాకాంక్షలు**



**హైదరాబాద్,జూన2(జనంసాక్షి) :** దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని.. దశాబ్దం గడిచిన సందర్భమిదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా పేర్కొన్నారు. ఆధునిక భారతం కళ్లారా చూసిన మరో స్వాతంత్య్ర పోరాటం తెలంగాణ ఉద్యమం అని అభివర్ణించారు. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. అన్ని వర్గాలు కొట్లాడి, పోట్లాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మనది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా ఈ దశాబ్ద ప్రయాణం అనితర సాధ్యంగా సాగింది. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలను మన తెలంగాణ పదేళ్లలో చేసి చూపింది. నాడు కరవు, రాళ్ల రప్పలు, కల్లోలిత తెలంగాణ.. నేడు పచ్చని, సుభిక్షమైన కోటి రతనాల వీణ. ప్రతి ఒక్కరికి తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. 60 ఏండ్ల విధ్వంస గాయాలను.. పదేండ్ల వికాసంతో మాన్పేసుకున్నామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం మరో స్వాతంత్ర్య పోరాటమని తెలిపారు. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలు దశాబ్దంలో అయ్యాయని వెల్లడించారు. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా దశాబ్దం గడిచిందని పేర్కొన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ కొనసాగాలని ఎక్స్ వేదికగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ ట్వీట్ చేశారు. దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని దశాబ్దం గడిచిన సందర్భమిది. ఆధునిక భారతం కళ్లరా చూసిన మరో స్వాతంత్య్ర పోరాటం మన తెలంగాణ ఉద్యమం. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిది. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనది. సబ్బండ వర్గాలు కొట్లాడి, పొట్లాడి మా రాష్ట్రం మాకంటూ సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మన తెలంగాణది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది అని అన్నారు.

# గ్యాంబ్లింగ్‌లా ఎగ్జిట్ పోల్స్

**ఒక్కో సంస్థ లెక్క ఒక్కోలా ఉంటోంది.. ఫలితాలపై కెసిఆర్ అసహనం**

**హైదరాబాద్,జూన2(జనంసాక్షి) :** ఎగ్జిట్ పోల్స్ ఓ గ్యాంబ్లింగ్‌లా తయారయ్యాయని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఒక్కో సంస్థ ఒక్కోలా లెక్కలు చెబుతున్నాయన్నారు. రాజకీయ ఫలితాలు వస్తుంటాయి.. పోతుంటాయి. గెలుపోటములు ఎలా ఉన్నా.. ప్రజాక్షేత్రంలో పనిచేస్తూనే ఉండాలి. ఎగ్జిట్ పోల్స్‌లో భారాసకు 11 స్థానాలు వస్తాయని ఒకరు.. ఒక సీటు వస్తుందని మరొకరు చెప్పారు. 11 సీట్లు వచ్చినంత మాత్రాన పొంగిపోయేది లేదు.. 3 వచ్చినా కుంగిపోయేది లేదు. రాజకీయ జయాపజయాలు మనకి లెక్కకాదు అని అన్నారు. భారాస మహావృక్షం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక కొంత నైరాశ్యంలో ఉన్నాం. కానీ ఆ తర్వాత బస్సు యాత్ర మొదలుపెట్టగానే మళ్లీ అదే గర్జన కనిపించింది. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిచేది భారాసనే. చేప పిల్లలు, గొర్రె పిల్లలను పంపిణీ చేస్తే అపహాస్యం చేశారు. భారాస హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్ఠం చేశాం. కేవలం 1.08 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయాం. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. రాజకీయం నిరంతర ప్రవాహం.. అధికారంలో ఉంటేనే రాజకీయం కాదు. ప్రజల కోసం పనిచేయడమే మన కర్తవ్యం. సీఎం సొంత జిల్లా మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాం అని కేసీఆర్ అన్నారు. ఉద్యమ నేపథ్యాన్ని వివరిస్తూ.. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది అని.. ఈ సమయంలో ఆయన్ను స్మరించుకోకుండా ఉండలేమని కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. అప్పట్లో చాలా మంది ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. గతంలో తెలంగాణ అనే పదాన్నే పలకవద్దని అప్పటి స్పీకర్ అసెంబ్లీలో అన్నారని చెప్పారు. ఇక్కడి భాష స్వచ్ఛమైన తెలుగు కాదని కొందరు హేళన చేశారన్నారు. ముల్కీ నిబంధనల అంశం చాలా ఏళ్లు న్యాయపోరాటంగా మారింది. ఆ నిబంధనలు సమంజసమే అని సుప్రీంకోర్టు చెప్పింది. ఆ తీర్పుతో ఆంధ్రాలో జై ఆంధ్రా ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమంలో 70 మందికిపైగా కాల్పుల్లో చనిపోయారు. సుప్రీం తీర్పును కాలరాస్తూ కేంద్రం రాజ్యాంగ సవరణ చేసింది. ఎప్పటికైనా ఓ నాయకుడు రాకపోతాడా అని జయశంకర్ భావించారు. ఉమ్మడి ఏపీలో ముగ్గురు తెలంగాణ వాళ్లే సీఎంలు అయ్యారు. తెలంగాణ వ్యక్తి సీఎం కాగానే ఏదో ఒక గొడవ పెట్టి దించేసేవారు. వ్యూహం లేకపోవడం వల్లే 1969 ఉద్యమం విఫలమైంది. 2001లో కాదు.. 1999లోనే ఉద్యమం ప్రారంభమైంది. ఉద్యమ రూపాలు గుర్తు చేసుకుంటే ఒళ్లు పులకరిస్తుంది. ఉద్యమం ప్రారంభించగానే పదవులు, డబ్బు కోసం మొదలుపెట్టారనే ప్రచారం చేసేవారు. ఆ సమయంలో ఎవరైనా డబ్బు అడిగితే నాకు ఫోన్ చేయాలని చెప్పా. ఉద్యమ కార్యాచరణ కోసం ఆఫీసుకు స్థలం ఇచ్చారని కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం కూలగొట్టారు.

# తెలంగాణకు మేమే రక్ష

హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేశాం. ఎన్ని చేసినా కొంత విష గాలి వస్తుంది. ఆ గాలికి జనం కొంత అటు వైపు మొగ్గుచూపారు. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. ప్రజలు ఏ పాత్ర ఇస్తే ఆ పాత్రలో పని చేయాలి. కరెంట్ విషయంలో ప్రభుత్వం తీరు బాధాకరం. రైతులకు విత్తనాలు గత పదేళ్లలో సక్రమంగా ఇచ్చాం. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో లైన్లో నిల్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ కు 105 అసెంబ్లీ సీట్లు వస్తాయ్. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గెలిచాం. నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి విజయం ఖరారైంది. లోక్ సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చినా ఇబ్బంది లేదు. నూతన ఉద్యమ పంథా అవివాహకరించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజల పరిరక్షణెళి ధ్యేయంగా పనిచేద్దాం.' అని కేసీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. '1999లో అంతకు ముందు కాలంలో తెలంగాణ అనుభవించిన బాధ ఊహించుకుంటే ఇప్పుడు దుఃఖం వచ్చే పరిస్థితి ఉంది. యావత్ తెలంగాణ కరువులు, వలసలు, కరెంట్ కోతలు, ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆకలి చావులకు నెలవుగా ఉండేది. సరైన వ్యూహం లేకపోవడం వల్లే 1969 ఉద్యమం విఫలమైంది. 2001లో కాదు. 1999లోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఉద్యమ రూపాలు గుర్తు చేసుకుంటే ఇప్పటికీ ఒళ్లు పులకరిస్తుంది.' అని కెసిఆర్ పేర్కొన్నారు. మన భాష మాట్లాడుతుంటే నవ్వుతారో ఏమో అనుకునే స్థాయి ఆనాడు ఉండేదని కేసీఆర్ అన్నారు. గతంలో తెలంగాణ అనే పదాన్ని పలకవద్దని అప్పటి స్పీకర్ అసెంబ్లీలో అన్నారని.. ఇక్కడి భాష స్వచ్ఛమైన తెలుగు కాదని కొందర హేళన చేశారని గుర్తు చేశారు. 'వలసలు పోతుంటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు కనీసం ఆపలేదు. స్ట్రీట్ ఫైట్ కాదు స్టేట్్‌÷ట్ అయితే చేస్తా అని వచ్చా. మళ్లీ ఉద్యమం నేను మొదలుపెట్టాను. అనేక పోరాటాల తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం. పాతాళంలో ఉన్న తెలంగాణను పైకి తీసుకొచ్చాం. పాటతోనే మొత్తం తెలంగాణ చరిత్ర తెలిసేది. చరణంలోనే మొత్తం తెలవాలి. అందుకే తెలంగాణ పాటతో పుట్టింది.' అని అన్నారు.తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్‌ను ఆజన్మ తెలంగాణవాదిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీర్తించారు. జయశంకర్ సార్ తెలంగాణ గురించి చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. ఆ రోజుల్లో తెలంగాణ గురించి మాట్లాడుడే కష్టంగా ఉండెనని, నాటి శాసనసభ స్పీకర్ యనమల రామకృష్ణుడు తెలంగాణ అనే పదం ఉపయోగించవద్దని చెప్పారని, వెనుకబడిన ప్రాంతం అనాలని శాసనసభముఖంగా వ్యాఖ్యానించారని కేసీఆర్ గుర్తుచేశారు.

# క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం





### బ్యాడ్మింటన్ ముగింపు వేడుకల్లో ఉప్పల

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని, క్రీడాకారులకు తమవంతు అండగా ఎల్లప్పుడూ ఉంటుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆర్3 బ్యాడ్మింటన్ స్టేడియం నాగోల్‌లో యూనిక్స్ సన్‌రైస్ రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో 693 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మెన్స్ సింగిల్స్ విజేతలు ప్రణవ్, సమల మెన్స్ డబుల్ విజేతలు ప్రణవ్ వల్లతురు, ప్రణవ్ సమల, ఉమెన్స్ సింగిల్స్ యశ్వి మాలిక్ ఉమెన్స్ డబుల్స్ దారా రుచిష్య రెడ్డి, ద్యోతన మొదలగు విజేతలకు బహుమతులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేశారు. 13 సంవత్సరం నుండి 75 సంవత్సరాల వరకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరావు, ట్రెజరర్ బాబు, సాయి రెడ్డి, ఆనంద్, సామ ప్రభాకర్ రెడ్డి, పీవీఎల్ కుమార్ బ్యాట్మెంటన్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎగ్జిట్ పోల్స్ కాదు..ఎగ్జాక్ట్ పోల్స్

**తిరుమలలో మంత్రి రోజా వెల్లడి**

**తిరుమల:** ఏపీలో ఎన్డీయే కూటమిదే అధికారమని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. అయితే తామే గెలవబోతున్నామంటూ వైసీపీ నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ ఎగ్జాట్ పోల్స్ కానే కాదని అంటున్నారు. మంత్రి ఆర్కే రోజా కూడా ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నా అధికారం జగన్‌దేనని అన్నారు. ఆదివారం మంత్రి రోజా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మంత్రి రోజా వివరించారు. జనం మరోసారి వైసీపీకి పట్టం కట్టారని విశ్వాసం వ్యక్తం చేశారు. విజయంపై కొందరు నాటకాలు ఆడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వ్యవస్థలను మ్యానేజ్ చేసి ఎగ్జిట్ పోల్ ఫలితాలు రాబట్టారని ఆరోపించారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఎలా ఆపలేరో.. అదేవిధంగా వైసీపీ గెలుపును ఆపలేరని రోజా స్పష్టం చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ఎగ్జిట్ పోల్స్ సంబంధం లేదని మంత్రి రోజా తేల్చి చెప్పారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్



**నస్పూర్, జూన్ 2 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం పరిపాలన కొనసాగించిన అమరవీరుల త్యాగాలను మర్చిపోవద్దని,వారి ఆశయాలను కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ అన్నారు.ఆదివారం నస్పూర్ పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నస్పూర్ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని షిర్కే సెంటర్లో గల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా సంక్షేమ పథకాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిర్యాల రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి లింగం రవి,జిల్లా సమితి సభ్యులు కొట్టే కిషన్ రావు,మోత్కూరి కొమురయ్య, దొడ్డిపట్ల రవీందర్,కోడి వెంకటేష్, మండల నాయకులు అల్లా లచ్చిరెడ్డి,కొట్టే శంకరయ్య,మద్రి సందీప్, గూడెల్లి రాజన్న,గునిగంటి నర్సింగరావు, కంచం పోశం, ముత్తే లచ్చన్న,ఆకుల లక్ష్మణ్, చంద్రమోహన్, వేముల సంతోష్, శాఖపురం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల 'అన్నపూర్ణ' మిల్లు.. అడ్డగోలుగా కటింగ్..



- ఆది నుంచి వివాదస్పదమే..
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు..
- జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో/ కాటారం (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి.. క్షేత్రస్థాయిలో రైస్ మిల్లర్లు తేమ పేరుతో అడ్డగోలుగా కటింగ్ చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.. ఈ విషయం రైతులు అధికారులకు ఫిర్యాదు చేసినా కఠిన చర్యలు తీసుకోకుండా మందలించి వదిలేస్తున్నారు.. దీంతో రైస్ మిల్లు యజమానులు పట్టించుకోకుండా యధావిధిగా తమ పని కానిచ్చేస్తున్నారు.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం అంకుషాపూర్ కు చెందిన ఓ రైస్ మిల్లు యాజమాన్యం తేమ పేరుతో అడ్డగోలుగా తరుగు తీస్తుంది.. ఈ ప్రాంతంలోని నాలుగు మండలాలకు ఏకైక దిక్కుగా ఉన్న ఆ రైస్ మిల్లు యాజమాన్యం అడ్డగోలుగా తరుగు తీస్తున్న చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..



జిల్లాలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మల్హర్ మండలాల్లో రైతులు వరి పంటలు ఎక్కువగా పండిస్తారు. అయితే ఈ ఏడాది రబీలో వేసిన పంట దిగుబడులను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆయా గ్రామాల్లో ఐకేపీ సభ్యులు కొన్ని చోట్ల, పీఏసిఎస్ ద్వారా కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం సేకరిస్తుంది. సేకరించిన ధాన్యాన్ని ప్రభుత్వం అనుమతి ఇచ్చిన రైస్ మిల్లుకు లారీల్లో తరలించాలి. ఈ ప్రక్రియలో భాగంగా కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మల్హర్ మండలాలకు చెందిన ధాన్యాన్ని కాటారం మండలం అంకుషాపూర్ లో ఉన్న అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు తరలించేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలో ఏకైక దిక్కుగా ఉన్న సదరు మిల్లు యాజమాన్యం అడ్డదారులు తొక్కుతుంది. ఈ ప్రాంతంలో ఒకే రైస్ మిల్లు ఉండడంతో ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని, తనను అడ్డుకునేవారు లేరని, ఏం జరిగినా చివరికి తన మిల్లుకే ప్రభుత్వం ధాన్యాన్ని తీసుకునే పని అప్పగిస్తుందని ధృడసంకల్పంతో ముందుకుసాగుతున్నాడు. రబీ సీజన్ లో ఆది నుంచి ఈ అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తేమ పేరుతో ఒక్కో లారీ లోడు వడ్లకు 5క్వింటాళ్లు తరుగు తీస్తున్నాడని ఈ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. సీజన్ నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అనేక వడ్ల లారీ లోడు లకు 5క్వింటాళ్ల చొప్పున తేమ పేరుతో కటింగ్ చేయడం జరిగిందని, ఈ విషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు కూడా చేసినట్లు రైతులు వాపోతున్నారు. ఇటీవలె గంగారం సెంటర్ నుండి ఒక రైతుకు సంబంధించిన వడ్ల లారీలో 573 కిలోలు కటింగ్ చేసి పంపారు. ఆ రైతు 5 క్వింటాళ్ల 73 కిలోలు నష్టపోవడంతో ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రతి వడ్ల కల్లాం నుంచి ఎన్ని బస్తాలు అయితే మిల్లు కు చేరుతాయో అన్ని కిలోలు అదనంగా తరుగు చేయాల్సిందేనని యాజమాన్యం మొండికేస్తుందని బాధితులు చెబుతున్నారు.

ఆది నుంచి ఈ రైస్ మిల్లు వివాదస్పదంగానే ఉంది. అడ్డదారుల్లో అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడనే విమర్శలున్నాయి. రైతుల ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ గత రెండురోజుల క్రితం వచ్చి తనిఖీ చేసినా, ఎలాంటి కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నిరుత్సాహానికి గురయ్యారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, రైతులను నష్టపరుస్తూ అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లుపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



**కరీంనగర్, జూన్ 2 (జనంసాక్షి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసారని పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రజల ఆశయాలకు ఆకాంక్షల కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ఆనాడు విశాలాంధ్రలో ప్రజారాజ్యం కోసం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో సీపీఐ కీలక పాత్ర పోషించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో పాలకులు తెలంగాణ ప్రాంతం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం అభివృద్ధి, ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కల్పించడంలో వివక్షత చూపించిందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారానే తెలంగాణ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని సీపీఐ జాతీయ సమితి నిర్ణయం చేసి అటు ఆంధ్రప్రదేశ్ లో ఇటు తెలంగాణలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సీపీఐ పార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని,రాష్ట్ర ప్రజలకు కూడు, గుడ్డ, నీడ ఉపాధి అవకాశాలు, విద్య,వైద్యం కల్పించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని ఏ లక్ష్యం కోసం ప్రజలు మార్పు కోరుకున్నారో ఆ దిశగా కాంగ్రెస్ పతిపాలన ఉండాలని లేని పక్షంలో ప్రజల పక్షాన నిలబడి పోరటం చేయడానికి సీపీఐ ముందుంటుందని వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,కిన్నెర మల్లవ్వ,బీర్ల పద్మ, బ్రాహ్మణపెల్లి యుగేందర్,బూడిద సదాశివ,సీపీఐ నాయకులు న్యాలపట్ల రాజు,కొట్టే అంజలి,సాయవేని రాయమల్లు, రామ్మూర్తి, చిన్న సదాశివ, సాయవేని శ్రీనివాస్, కుమార్,గడవేని రాజయ్య,సంపత్ తదితరులు పాల్గొన్నారు

# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్ బ్యూరో, జూన్ 02 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ వేళ ఎవరైనా విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన క్రింద కేసులను నమోదు చేయబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. నాల్గవ తేదీన ఎనమాముల మార్కెట్ లో నిర్వహించబడే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుగాను ప్రత్యేక భద్రత ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని. ఇందుకోసము ముగ్గురు డీసీపీలు, పది మంది ఏసీపీలు, 29మంది ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు, సబ్ - ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు 52 మంది, ఏ. ఎస్. ఐలు / హెడ్ కానిస్టేబుళ్ళు 77 మంది,పోలీస్ కానిస్టేబుళ్ళు 172,మహిళా కానిస్టేబుళ్లు 48, హెూంగార్డులు 44, 32మంది క్యూ ఆర్. టీమ్స్, మూడు టిజీ ఎస్. పి ప్లాటూన్స్ , వీరితో పాటు బాంబ్ డిస్పోజబుల్ టీమ్స్, కమ్యూనికేషన్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తారు. ఓ ఓట్ల లెక్కింపు రోజున 144 అమలు చేయబడటంతో పాటు ఎలాంటి వూరేగింపులు, సభలు, సమావేశాలను నిర్వహించేందుకు అనుమతి లేదని పోలీస్ కమిషనరేట్ ఒక ప్రకటన తెలిపారు.

# వాసవీ శ్రీ నిలయంలో ఆవిర్భావ వేడుకలు




**హైదరాబాద్, జూన్ 2 (జనంసాక్షి) :** వాసవి శ్రీ నిలయంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకలలో కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, జడ్జి మురళీధర్‌రావు, శక్తినగర్ ప్రెసిడెంట్ వెంకట్ రమణ, ఆర్‌టిసి కాలనీ, ఇంజినీర్ కాలనీ అధ్యక్షులు, కొత్తగా ఎనికైన వాసవి ప్రసిడెంట్ భరత్, డైరెక్టర్స్, నిర్వాకులు ఎల్లయ్య శంకరయ్య, నరసింహ ప్రసాద్ గంధము శ్రీనివాసు నాగెళ్ళ శ్రీను అలివేలు మంగ మొదలైన వారు పాల్గొన్నారు. కొత్త తెలంగాణ రాష్ట్ర గీతాన్ని విలపించి అమర వీరులకు జోహార్లు అర్పించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చెందాలని, పార్టీలకు సంబంధము లేకుండా , ప్రాంతాలు, బడులు, గుడులు. రోడ్లు కలిసి మెలిసి పనిచేసి కలలు కన్న తెలంగాణ పచ్చగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ తల్లికి పూల మాలలు వేసి వేడుకలు విజయవంతం చేశారు.

# రాజధానికి ఉద్యమ నేతలు

- తరలివెళ్లేందుకు సౌకర్యాలు కల్పించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల బ్యూరో, జూన్ 2 (జనం సాక్షి) :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జగిత్యాల జిల్లా నుండి ఉద్యమ కారులు, అమరవీరుల కుటుంబీకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సమయ స్ఫూర్తితో స్పందించి జిల్లాలోని ఉద్యమకారులను, అమర వీరుల కుటుంబీకులను గుర్తించి హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. వారికి తగిన ఏర్పాట్లు, వసతులు కల్పించారు. జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజక వర్గాలకు వేర్వేరుగా బస్సులను, కార్లను, ఏర్పాటు చేసి ప్రభుత్వ ఖర్చులతోనే రవాణా సౌకర్యం కల్పించారు. అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర, పరిపాలనాధికారి పుప్పాల హన్మంతరావు, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు లు ఎప్పటి కప్పుడు ఏర్పాట్లను, రవాణా విషయాలను సందాన కర్తల ద్వారా తెలుసుంకుంటూ ఎలాంటి లోటు - పాట్లు జరుగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రతి బస్సులో సందాన కర్తలను, సహాయకులను, ఆరోగ్య శాఖ సిబ్బందిని నియమించి సేవలు అందించారు. ఉద్యమ కారులకు, అమరవీరుల కుటుంబాలకు అల్పాహారం, భోజన సౌకర్యాలు, త్రాగు నీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లాలోని ప్రముఖ ఉద్యమ కారులు సి.హెచ్.వి.ప్రభాకర్ రావు, చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ, కంతి మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాలతో పాటు పట్టణాల, గ్రామాల నుండి సుమారు రెండు వందల మందికి పైగా ఉద్యమకారులను, అమర వీరుల కుటుంబీకులను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలించారు. కొందరు ఉద్యమకారులు వారంతట వారే ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని హైదారాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలి వెళ్లారు. ధర్మపురి లోని తహశీల్దార్ కార్యాలయం నుండి, జగిత్యాల లోని ఆర్డీవో కార్యాలయం నుండి, మెట్ పల్లి ఆర్డీవో కార్యాలయాల నుండి ఆదివారం ఉదయత్ పూర్వం 3-00 గంటలకు వాహనాల్లో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబీకులు హైదారాబాద్ తరలి వెళ్లారు.




**ఆనందం వ్యక్తం చేసిన ఉద్యమ నేతలు:**

ఆరు దశాబ్దాల పాటు జరిగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అనంతరం ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల పాలన తర్వాత నూతన ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానం రావడం ఆనందంగా ఉందని ఉద్యమ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమ కారులను గుర్తించి వేడుకలకు ఆహ్వానం పలికిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కు, అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర కు, ఇతర అధికారులకు, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ కారులకు ఇచ్చిన ఇదే గుర్తింపును ఎప్పటికీ కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉద్యమ ఆకాంక్షలను, అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల నియోజక వర్గాల తో పాటు వివిధ మండలాల నుండి, పట్టణాల నుండి సుమారు 200 మందికి పైగా ఉద్యమ కారులు, అమరవీరుల కుటుంబీకులు హైదారాబాద్ తరలి వెళ్లినట్లు వారు వివరించారు.

# స్నేహ సంపద ఎంతో విలువైనది

- ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వరంగల్ ప్రతినిధి, జూన్ 2(జనంసాక్షి) :** 18 సంవత్సరాల క్రితం చదువుకొని వివిధ వృత్తుల్లో స్థిరపడి మళ్లీ చదువుకున్న పాఠశాలలో పట్టుకుని ఆత్మీయ పలకరింపులు స్నేహ సంపద గొప్ప జీవితకాలంలో మరుపు రాదని స్నేహితులందరికీ తమ ఆనందానికీ అవధులు లేవంటూ సంతోషంగా గడిపారు. ఆదివారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట హై స్కూల్ కి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006-2007 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సింగం తిమ్మంపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు స్వామి, గురువులు అశోక్, రవీందర్, సారంగపాణి , శ్రీ రామ్, సతీష్, భాస్కర్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో 42మంది పూర్వ విద్యార్థులు మోడెం సాగర్, కత్తి రఘు, సతీష్, తిరుపతి, అశోక్, నరేష్, బిక్షపతి, నాగేంద్రబాబు, వినోద్, విష్ణు, ప్రసాద్, మనోజ్, మహేందర్,అజయ్, ప్రశాంత్, నవీన్,రాజయ్య,ప్రియాంక, మానస, అరుణ, రాధిక,సుమలత, కిర్తన, శ్రీదేవి, కౌసల్య, అనూష,శ్రీలత, స్వప్నంజలి తదితరులు పాల్గొన్నారు.

# లోకసభ ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**వరంగల్ ప్రతినిధి: జూన్ 2 (జనంసాక్షి) :** వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ కౌంటింగ్ కోరకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ ఓ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈనెల 4 వ తేదీన వరంగల్ యెనుమాముల మార్కెట్ యార్డ్ లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, స్టేషన్ ఘన్పూర్ అసంబ్లీ సెగ్మెంట్ 295 పోలింగ్ కేంద్రాలకు గాను 17 టేబుల్లు,18 రౌండ్లు, పాలకుర్తి కు సంబంధించి 296 పోలింగ్ కేంద్రాలకు గాను 17 టేబుల్స్, 18 రౌండ్లు, పరకాల కు సంబంధించి 239 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 టేబుల్లు, 18 రౌండ్లు, వరంగల్ పశ్చిమ కు సంబంధించి 244 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్లు, 18 రౌండ్లు, వరంగల్ తూర్పు సంబంధించి 230 పోలింగ్ కేంద్రాలకు గాను 14 టేబుల్స్, 17 రౌండ్లు, వర్ధన్నపేట కు సంబంధించి 279 పోలింగ్ కేంద్రాలకు గాను 16 టేబుల్లు, 18 రౌండ్లు, భూపాలపల్లి కు సంబంధించి 317 పోలింగ్ కేంద్రాలకు గాను 18 టేబుల్లు, 18 రౌండ్ల ద్వారా కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇవిఎం కౌంటింగ్ సంబంధించి ప్రతి టేబులుకు ఒక కౌంటింగ్ సూపర్వైజరు, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, మైక్రో అబ్జర్వర్తో కలిసి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రౌండ్ ప్రకారం రిజల్టు నమోదు చేస్తారని, పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని, హెూమ్ ఓటింగ్, విధులలో వున్న సిబ్బంది సంబంధించిన ఓట్లను 14 టేబుల్స్ ద్వారా కౌంటింగ్ జరుగుతుందని, ఒక టేబుల్కు ఒక సూపర్వైజరు, ఇద్దరు అసిస్టెంట్లు, తహశీలుదారు స్థాయి ఎ.ఆర్.ఓ.ఉంటారని, 14 టేబుల్స్ సంబంధించి ఎ.ఆర్.ఓ. లు ఉంటారని తెలిపారు. దీనితో పాటు సర్వీసు ఓటర్లకు సంబంధించి ఇటిపిబిఎస్ పద్ధతిలో స్కానింగ్ ద్వారా కౌంటింగ్ నమోదు చేయబడుతుందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి రెండు సార్లు శిక్షణ ఇచ్చామని అన్నారు. ఎన్నికల సంఘం చే నియమించబడిన ఇద్దరు అబ్జర్వర్లు బండారి స్వాగత్ రణవీర్ చంద్, రాజేష్ కుమార్ కౌంటింగ్ ప్రక్రియలను పరిశీలిస్తారని తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి డ్యూటీ పాస్ ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్క టేబుల్కు ఒక కౌంటింగ్ ఏజెంట్ ఉంటారని, వారికి కూడా పాస్లు ఇవ్వడం జరుగుతుందని, ప్రవేశ పాస్ లు ఉన్న వారికి మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం బ్యాలెట్ కౌంటింగ్ ఉదయం 8.00 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు.

కౌంటింగ్ కోసం మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి స్ట్రాంగ్ రూమ్ వద్ద సిఐపిఎఫ్ భద్రతా సిబ్బందితో పాటు స్టేట్ సాయుధ సిబ్బంది, ఎఆర్ ఫోర్స్, సివిల్ ఫోర్స్ ఉంటుందని, అలాగే స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ కూడా ఉంటుందని, పాస్లు లేకుండా ఎవరూ అనుమతించబడరని, పోలీసు బారికేడింగ్ నుండి వాహనాలను అనుమతించరని, రిటర్నింగ్ అధికారి, అబ్జర్వర్స్, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. మీడియా కొరకు మీడియా సెంటర్ ఏర్పాటు చేశామని, మీడియా సిబ్బంది ఎస్కార్ అధికారితో వెళ్లి కవర్ చేయాలని, అభ్యర్థులకు అన్ని సెగ్మెంట్లకు అనుమతి ఉంటుందని, పోలింగ్ ఏజెంట్లకు మాత్రము వారి కౌంటింగ్ హాలుకు మాత్రమే అనుమతి ఉంటుందని, అలాగే కౌంటింగ్ కేంద్రం పరిథిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలియచేస్తూ కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.

# భారత రాజకీయాల్లో రాజవంశీయులు



బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన భారతదేశం, ఆనాటికి వివిధ ప్రాంతాల్లో వివిధ రాజవంశీయుల పాలన కొనసాగుతోంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో దేశంలో ఉన్న అన్ని స్వతంత్ర రాజ్యాలు భారతదేశంలో ఏకమైనాయి. అందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఉక్కు మనిషి అని, ఐక్య భారత నిర్మాతగా పిలుస్తారు. అయితే, అనేక స్వతంత్ర రాజ్యాలు భారతదేశంలో ఏకమైన తరువాత, వీరిలో కొందరు ప్రత్యక్షంగా ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో అడుగు పెట్టి, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను సుసంపన్నం చేశారు.. వారి వారి రాష్ట్రాల్లో ఎన్నికల్లో పోటీ చేసి, పార్లమెంట్ సభ్యులుగా, ప్రధాని మంత్రిగా, మంత్రులుగా వివిధ రకాల సేవలు అందించారు.. వీరిలో కొందరిని ఈ 18వ లోక్ సభ ఎన్నికలు సందర్భంగా మననం చేసుకోవడం సమంజసంగా ఉంటుంది అని భావిస్తూ....

స్వతంత్రంగానే, సంతోషంగానే తన 'జైపూర్' రాజ్యాన్ని భారత్ లో విలీనం చేసిన 'రాణి గాయత్రి దేవి' 1962లో 'స్వతంత్ర పార్టీ' తరపున పోటీ చేసి 1,90,909 ఓట్లు మెజార్టీతో విజయం సాధించి, గిన్నీస్ బుక్ రికార్డు బద్దలు కొడుతూ, రాజరిక పోకడలను ఛేదించి పార్లమెంట్ లో అడుగుపెట్టినారు. 1971 వరకూ పార్లమెంట్ సభ్యురాలుగా కొనసాగినారు. 1967లో 'హిందూ జన సంఘ్ పార్టీ' తో సంకీర్ణ రాజకీయాలు నడిపిన ధీరవనిత గాయత్రి దేవి.. ముఖ్యంగా మహిళల హక్కులు, సంక్షేమం కోసం, తన ప్రాంతం రాజస్థాన్ అభివృద్ధికి కృషి చేశారు. ఇందిరా గాంధీతో వైరం కొనసాగింది. ఎమర్జెన్సీ కాలంలో జైలు శిక్షను అనుభవించారు. జైలు నుంచి విడుదల అయిన తరువాత కూడా రాజకీయాలు విడువలేదు. 80 సంవత్సరాల వయస్సులో కూడా 1999లో తృణముల్ కాంగ్రెస్ తరుపున లోక్ సభకు పోటీ చేశారు. మహిళలకు స్ఫూర్తిగా రాణి గాయత్రి దేవి రాజకీయాల్లో ఒక ప్రత్యేక ముద్ర వేసారు.

ఇక మరో రాజవంశీయుడు, మరాఠా రాజ కుటుంబానికి చెందిన గ్వాలియర్ సంస్థానానికి చెందిన 'మాధవరావు శివాజీరావు సింధియా'. 'జన సంఘ్ పార్టీ'తో ప్రారంభమైన ఈయన రాజకీయ ప్రస్థానం, 1975లో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పెద్ద మలుపు తిరిగింది. 1980లో 'గుణ' నియోజకవర్గం నుంచి పోటీ చేసారు. గాంధీ కుటుంబంతో మంచి సంబంధాలు కలిగి ఉండటంతో రాజీవ్ గాంధీ తదుపరి సోనియా గాంధీతో మంచి రాజకీయ సంబంధాలు కొనసాగించడం జరిగింది. ముఖ్యంగా రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి సమయంలో మాధవరావు సింధియా రైల్వే మంత్రిగా పని చేశారు. " శతాబ్ది ఎక్స్ప్రెస్ రైలు ప్రవేశపెట్టారు. 1984లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత అటల బీహారీ వాజ్ పాయ్ ను సుమారు 2 లక్షల ఓట్లు మెజార్టీతో ఓడించి, తన ప్రభావాన్ని బలంగా చూపాడు. మంచి పరిపాలన దక్షత కలిగిన వాడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది, భారతీయ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం పొందిన రాజవంశీయుడుగా పేరుగాంచాడు.

పాటియాలా రాజవంశానికి చెందిన "కెప్టెన్ అమరేంద్ర సింగ్" 1980లో కాంగ్రెస్ పార్టీలో చేరి, పార్లమెంట్ సభ్యుడుగా సేవలందించారు. బ్లూ స్టార్ ఆపరేషన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని వీడి, శిరోమణి అకాలీదళ్ లో చేరారు. చిన్న విభేదాలతో శిరోమణి అకాలీదళ్ పార్టీని వీడి, 1997లో తిరిగి కాంగ్రెస్ లో చేరారు. 2014లో అమృతసర్ నుంచి పార్లమెంట్ సభ్యుడుగా ఎన్నికైనారు. అరుణ్ జైట్లీ వంటి నాయకుడును చిత్తుగా ఓడించి, తన సత్తా చాటాడు.. పంజాబ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా, ముఖ్యమంత్రిగా అనేక సేవలు అందించారు. మరో రాజవంశీయుడు 'విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (విపి సింగ్)' భారత రాజకీయాల్లో ఒక ప్రముఖ పాత్ర పోషించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొన్ని విభేదాలు తలెత్తడంతో జనతా దళ్ పార్టీలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 1989లో కేంద్రంలో వివిధ పార్టీల సహకారంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసి, 8వ భారత ప్రధానమంత్రిగా కొద్ది రోజులు సేవలు అందించారు. ముఖ్యంగా అవినీతి పై శంఖారావం పూరించారు. వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధికి కృషి చేశారు. రథయాత్ర సందర్భంగా ఏర్పడిన అలజడుల్లో ఎల్కె అద్వాని వంటి నాయకుడుని అరెస్టు చేయించాడు. 'మండల్ కమీషన్' ఏర్పాటు సందర్భంగా అనేక అలజడులు రావడంతో ప్రధానమంత్రి పదవిని వదులుకున్నారు.. ఏది ఏమైనా విపి సింగ్ భారత్ రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. ఈయన తరువాత కులాలు ఆధారంగా అధికారం చేపట్టడానికి ములాయం సింగ్ యాదవ్, లలూ ప్రసాద్ యాదవ్, మాయావతి వంటి వారు ఉత్తర భారతదేశంలో వివిధ రాజకీయ పార్టీలను స్థాపించి, కొన్ని సంవత్సరాల పాటు, ఆ మాటకొస్తే నేటికీ తమ తమ ప్రాంతాల్లో ఆధిపత్యం వహిస్తున్నారు.

పై ప్రముఖ రాజవంశీయులే కాకుండా, ఇతర ప్రాంతాల రాజవంశీయులైన జ్యోతిరాదిత్య సింధియా, పాటియాలా రాజవంశానికి చెందిన ప్రణీత్ కౌర్, మెహిందర్ కౌర్, యద్ వీరేంద్ర సింగ్, ఆల్వార్ కు చెందిన జితేంద్ర సింగ్, మధ్యప్రదేశ్ కు చెందిన దిగ్విజయ్ సింగ్, హిమాచల్ ప్రదేశ్ లోని రాంపూర్ రాజవంశీయులు వీరభద్రాసింగ్, అమేథీ రాజవంశీయులు డాక్టర్.సంజయ్ సింగ్, జమ్మూ కాశ్మీర్ రాజవంశీయులు డాక్టర్.కరణ్ సింగ్, ధోలపూర్ రాజవంశీయులు దుష్యంత్ సింగ్, కోటకు చెందిన విజిరాజ్ సింగ్, జాల్వార్ కు చెందిన ప్రముఖ రాజవంశీయరాలు వసుంధర రాజే, రాజస్థాన్ జైపూర్ కి చెందిన దియా కుమారి, విజయనగర రాజ కుటుంబానికి చెందిన ఆనంద గజపతి, అశోక గజపతి, మరికొందరు జిందాల్, చౌతాలా, హుడా, జోగి, సోరెన్, బహుగుణ, థాకరే, సంగ్మా వంటి ఇతర వంశీయులు కూడా దేశంలో, వివిధ రాష్ట్రాల రాజకీయాల్లో నేటికీ ప్రముఖ పాత్ర పోషిస్తూ దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారు. వీరిలో కొందరు నిజాయితీగా ప్రజలకు దేశానికి సేవలు అందిస్తున్నారు. మరికొందరు అవినీతితో అపఖ్యాతి పాలవుతున్నారు.. ఏది ఏమైనా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ రాజవంశీయులు, వివిధ ప్రాంతాల్లో బలమైన సామాజిక వర్గానికి చెందిన వర్గాల వారు నేటికీ భారత రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు అని అనుటలో సందేహం లేదు... భారత రాజకీయ వ్యవస్థను, ప్రజాస్వామ్య వ్యవస్థకు తమవంతు భాగస్వామ్యం అందిస్తున్నారు.



**ఐ.ప్రసాదరావు**
**6305682733**

# 'ఎగ్జిట్' పోల్ 'ఎగ్జాక్ట్' పోల్ కాదు!

*ఎగ్జిట్ పోల్ ఎప్పుడు కూడ ఎగ్జాక్ట్ పోల్ కాదు. ఇందులో అబద్ధం ఎక్కువ, నిజం తక్కువ ఉంటుంది. కొద్ది సమయాల్లోనే ఎగ్జిట్ పోల్స్ కు అటు ఇటుగా కొంత ఫలితాలు వచ్చాయి, కానీ, చాలా సందర్భంలలో అబద్ధం అని తేలినాయి. అవి కేంద్రం ఎన్నికలు కావచ్చు, రాష్ట్రాల ఎన్నికలు కావచ్చు, ఫలితాలు ఎగ్జిట్ పోల్స్ కు అనుకూలంగా రాలేదు. దేశంలో ఒక పార్టీ అనుకూల మీడియా, ఎగ్జిట్ పోల్ చేసే సంస్థలు, వ్యక్తులు అదే పనిగా బీజేపీ అనుకూల స్టోరీ లు చేయడం జరుగుతుంది.ప్రభుత్వ అనుకూల, (గోది) ఒడిలో మీడియా చాలా కాలంగా ఇదే పని చేసుకుంటూ వస్తున్నది. ఎగ్జిట్ పోల్స్ అలాగే వచ్చాయి.*








**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

నేల మీద నిజం ను,గత 40 ఏండ్లలో ఎన్నడూ లేని విధంగా పెరిగిన నిరుద్యోగుల లో అసంతృప్తి, వారి సంఖ్యను, వారిలోని ఆక్రోశాన్ని ఎన్నడు కూడ గోది మీడియా చూపలేదు, చెప్పలేదు,సమస్య మీద స్టోరీ లు చేయలేదు, అధిక ధరల మూలంగా కోట్ల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోయిన విషయం లోనూ అలాగే వ్యవహారం చేసారు. మహిళల మీద బీజేపీ ప్రజా ప్రతినిధుల వరుస దాష్టికాల మీద ఒక్క మాట మాట్లాడలేదు. దేశానికి పట్టెడు అన్నం పెడుతున్న రైతుల రుణ మాఫీ, ఎమ్మెస్పి మీద ఒక్క మాట లేదు, ఇలా చాలా విషయాల మీద మీడియా మౌనం వహించింది. పీఎం మోడీ తన పది ఏండ్ల పాలనలో ఒక్కసారి కూడ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టలేదు. కానీ ఇటీవల 70 దాకా ఇంటర్వ్యూలు ఇచ్చారు. అందులో ఒక్కరు, అంటే ఒక్కరు కూడ ప్రజల సమస్యల మీద ప్రశ్నించలేదు. ఇదీ పరిస్థితి. నిజానికి నేల మీద ఓటర్ల మనోభావాలు ఈ సారి చాలా భిన్నంగా కనిపించాయి. పది ఏండ్ల పీఎం నరేంద్ర మోడీ పాలన మీద తీవ్ర అసంతృప్తి స్పష్టంగా కనిపించింది.

**కూటమికి 295 అంటున్నారు ఖర్గే!**

వాస్తవ పరిస్థితికి చాలా భిన్నంగా ఎగ్జిట్ పోల్ ఉన్నది. ఇది ఎలా? సాధ్యం? మరో రాత్రి గడిస్తే, 24 గంటలు దాటితే ఈ నెల 4 న ఎగ్జాక్ట్ పోల్స్ ఫలితాలు వస్తాయి. బీజేపీ నేతల 400 పార్ నిజం అవుతుందా? లేక ఇండియా కూటమి తమకు 295 సీట్ల కన్నా ఎక్కువే వస్తాయి అనే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే చెప్పిన మాటలు నిజం అవుతాయా తేలి పోతాయి. దూద్ కా 'దూద్ 'పానీకా పానీ కోసం వేచి చూద్దాం!నిజంగా ఎన్నికల పోరు గమనించినపుడు ఈ ఎన్నికలు బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ వర్సెస్ పీడిత తాడిత ప్రజలు లాగే నేల మీద పరిస్థితి కనిపించింది. అందుకు భిన్నంగా ఫలితాలు వస్తాయి అంటే సుతరమా నమ్మ బుద్ది కావడం లేదు! ఖర్గే మాటే, యోగేంద్ర యాదవ్ లాంటి నేలమీది మనుషుల మాటలు నిజం కావాలని, అవుతాయి అని ఆశిద్దాం!

**బీజేపీకి 220 దాటవు?**

ఆదివారం దేశంలోని సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్ లు దైనిక్ భాస్కర్, టైమ్స్ అఫ్ ఇండియా, టైమ్స్ నౌ లో ఎడిటర్ లుగా పనిచేసిన అశోక్ వంక్డే, ప్రేమ్ కుమార్, రాకేష్ పాఠక్, కేపీ మాలిక్, శైలేష్ లాంటి వారు ఒక సర్వే రిపోర్ట్ ను వెల్లడించారు. వారి లెక్క ప్రకారం బీజేపీ కి 200 లోపు, 230 లోపు, 204 లోపు, 240 లోపు కన్నా ఎక్కువ సీట్లు రావని చెబుతున్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి 290 నుంచి 300 దాటే అవకాశం ఉందని స్పష్టంగా పేర్కొన్నారు. బీజేపీ కి 350,380 అంటూ లెక్కలు చెప్పిన ఎగ్జిట్ పోల్స్ అన్ని సర్కార్ ఎగ్జిట్ పోల్స్ అని ఈ సీనియర్ జర్నలిస్ట్ లు తెలిపారు. ఇది ఇలా ఉంటే,నేను ఒక జర్నలిస్ట్ గా, ఒక సామాజిక కార్యకర్తగా చూసింది, రాసింది,నిజమే నని తెలుతుంది, అనే నమ్మకం ఉన్నది. ఈ దేశం లౌకిక వాదం నే, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పరిరక్షణను కోరుకునే వైపే మొగ్గు చూపిందని భావిస్తున్నాను. మనది కుల, మతాలకు అతీతమైన దేశమని ఫలితాలు రుజువు చేయను న్నాయి, అని ఆశించడంలో, ఆశపడడం లో తప్పు లేదు అనుకుంటున్నాను! తొందర వద్దు, వెయిట్ అండ్ సీ!

# గాన గాంధర్వం!

ఏ గోదారొడ్డునో నడుస్తుంటే..
ఓ పాట ప్రవాహవేగాన్ని దాటి కొట్టుకొచ్చి
అలల్ని మించి మెలికలు తిరుగుతోంటే
ఆనందానుభూతిలో మునిగితేలుతాం!
అక్షరాల ఆంతర్యాన్ని శోధించి..
పాటను పాపాయిలా గుండె గొంతుకలో
ఆటలాడిస్తూ ఆలపించి ఆబాలగోపాలాన్ని
రంజింప చేయగల పాటకాడతడు!
సాహిత్యం మూలాగ్రాల్ని జీర్ణించుకొని
హృదయ లోతుల్లోంచి గానామృతాన్ని
చిలికి పంచుతూ శ్రోతల్ని మంత్రముగ్ధుల్ని
చేసి ఓలలాడించే గంధర్వుడు!
ఎర్రటి ఎడారుల్లో నీటి చెలమలా
చిక్కటి చలిలో భగభగల నెగడులా
మోడుబారిన శిశిరంలో వర్ణాల వసంతంలా
కారాల ఆవకాయలో గారాల నేతిధారలా
మండు వేసంగిలో చల్లటి చిరుజల్లులా
ప్రతి పాటని పరవశించి పాడుతూ
సుస్వరాల గాత్రధారియై సినీవినీలాకాశంలో
సరిగమల పండితునిగా ఆరాధ్యుడై
పాటని పతాకస్థాయిలో నిలిపిన
శృతిలయల రథసారథి అతడు..!
తాళాల్లో మైమర్చి గమకాల శిఖరంపై
నిల్చొని రాగాల మేఘాల్లో విహరిస్తూ
గానామృతంలో ముంచి స్వరాభిషేకంతో
పాటని హృదయ పల్లకీలో ఆరాధిస్తూ
పూజిస్తూ రమిస్తూ..
జతుల రసానుభూతిలో మునిగితేలుతూ
పండిత పామరుల్ని పరిపూర్ణంగా మెప్పించి
అమరత్వం పొందిన
గాయకశ్రేష్ఠుడు!!

**(నేడు బాలు జయంతి)**



**భీమవరపు పురుషోత్తమ్**
**రాజమండ్రి**
**9949800253**

# వ్యవసాయానికి 'వ్యయ'సాయం అవసరం

*భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తుంది. వ్యవసాయానికి "వ్యయ" సాయం అవసరం. ఇప్పటికీ వ్యవసాయం చెయ్యడమంటే కత్తిమీద సాము లాంటిదే. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. ప్రతీ రంగంలో మార్పులు వస్తున్నాయి. దీనికి వ్యవసాయ రంగం మినహాయింపు కాదు. సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్ఠం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. నాణ్యమైన పంటలను అత్యంత సమర్ధవంతంగా పండించాలంటే వాటికి సరైన సమయంలో సరైన మొత్తంలో నీరు ఉండాలి. చాలా తక్కువ నీరు పంటలు వాడిపోవడానికి దారి తీస్తాయి. మొక్కలకు పోషకాలు సరిగా అందవు. దేశం మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60 శాతం భూభాగం ఉపయోగించబడుతుంది.*



నీతి ఆయోగ్ డేటా ప్రకారం గత సంవత్సరంలో దేశంలోని 14.1కోట్ల హెక్టార్ల స్థూల విత్తన విస్తీర్ణంలో 52 శాతం అంటే దాదాపు 7.3 కోట్ల హెక్టార్లు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉంది. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40 శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భ జలాల మీద ఆధారపడి ఉంది. ఋతుపవనాలలో యేమాత్రం తేడా వచ్చి సరైన సమయంలో వర్షం పడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. అప్పుడు ఇక్కడ కూడా భూగర్భజలాలే శరణ్యం. ఇక కాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. ఈ జలాన్ని బోరుబావి నుండి మోటార్ల ద్వారా బయటకు తీసుకురావడానికి విద్యుత్ అవసరం. అన్ని ప్రాంతాలకు అన్ని రోజులలో నాణ్యమైన విద్యుత్ అందించాలంటే ప్రభుత్వాలకు కష్టంతో కూడుకున్న పని. ప్రతీ రంగంలో మార్పులు వస్తున్నాయి. దీనికి వ్యవసాయరంగం మినహాయింపు కాదు. సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్ఠం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. దీనికి సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ చాలా ఉపయోగపడుతుంది. ఇందులో సూర్యున్నుండి వచ్చే సౌరశక్తి ప్రధానం. ఒక గంటలో భూమిని తాకిన సూర్యుడి నుండి వచ్చే శక్తి ప్రపంచం మొత్తం ఒక సంవత్సరంలో వినియోగించే శక్తి కంటే ఎక్కువ!

**సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ అంటే:** పంటల పెరుగుదల మరియు అభివృద్ధికి నీరు అవసరం. పంటలకు నీటిని సరఫరా చేసే విధానాన్ని నీటిపారుదల అంటారు. నీటిపారుదల వ్యవస్థకు సౌరశక్తిని వినియోగించడాన్నే సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ అంటారు. ఇందులో సౌర ఫలకాలు, పంపు, కంట్రోలర్లు, సెన్సార్లు, నీటి పంపిణీ నెట్వర్క్తో సహా అనేక కీలక భాగాలను కలిగి ఉంటుంది. నీటి పారుదలకు కీలకమైన మోటార్లు సౌరవిద్యుత్ ద్వారా పనిచేస్తాయి. సౌర ఫలకాలు సూర్యరశ్మిని విద్యుత్తుగా మార్చుతాయి. కంట్రోలర్లు మరియు సెన్సార్లు నేల తేమ స్థాయిలు, వాతావరణ పరిస్థితులు వంటి అంశాలను పర్యవేక్షిస్తాయి, నీటి ప్రవాహాన్ని నియంత్రించడం ద్వారా సమర్ధవంతమైన నీటి వినియోగాన్ని నిర్ధారిస్తాయి. పంటలకు అత్యధిక నీటిపారుదల నీరు అవసరమయ్యే ఎండా కాలంలో సౌరశక్తి సమృద్ధిగా ఉంటుంది. పగటిపూట సూర్యుడు బలంగా ఉన్నప్పుడు పొలాలకు ఎత్తైన ట్యాంకుల్లోకి నీటిని పంపింగ్ చేయడం ద్వారా ఈ ఉచిత శక్తిని సమర్ధవంతంగా వినియోగించుకునే రైతులు భారీ లాభాలను పొందవచ్చు.

**ఇది అందించే లాభాలు:** దీనికి సాంప్రదాయ విద్యుత్ అవసరం లేని కారణాన విద్యుత్ కోతలతో పని ఉండదు. విద్యుత్ బిల్లులను కట్టనవసరం లేదు. పెట్రోల్ లేదా డీజిల్ వంటి ఇంధనం అవసరం ఉండదు కావున పర్యావరణ అనుకూల మైనది. విద్యుత్ అందుబాటులేని కొండ ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల్లో నీటిపారుదల సాధ్యం చేస్తుంది. వరి పొలాలు, హార్టికల్చర్ పొలాలు, తోటలుకు అనుకూలం. సౌర నీటి పంపింగ్ వ్యవస్థలు మారుమూల ప్రాంతాలలో కూడా నీటిపారుదలని సాధ్యం చేస్తాయి. మన్నిక ఎక్కువ. సౌర ఫలకాల నాణ్యత సాధారణంగా 25 నుండి 30 సంవత్సరాల జీవితకాలం ఉంటుంది. నిర్వహణ ఖర్చులు తక్కువ. చదునైన భూభాగాల నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు అనువైనది. లోతైన నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు అనుకూలం. స్ప్రింక్లర్ సిస్టమ్‌లు నీటి పంపులకు శక్తినివ్వడానికి సౌర శక్తిని ఉపయోగించుకొని బిందువుల రూపంలో నీటిని పొలంలో పంపిణీ చేస్త పెద్ద వ్యవసాయ ప్రాంతాలకు అనుకూలం. బిందు సేద్యం ద్వారా నీటిని నేరుగా మొక్కలకు సరఫరా చేస్తాయి. బాష్పీభవనాన్ని తగ్గించడం ద్వారా నీటిని ఆదా చేస్తాయి. కొండ ప్రాంతాలు, పరిమిత నీటి లభ్యత ఉన్న ప్రాంతాల పంటలకు ఉపయోగకరం. శుష్క, పాక్షికశుష్క ప్రాంతాలలో ముఖ్యమైన వనరు అయిన నీటిని సంరక్షించడంలో సహాయ పడుతుంది. నీటి వృధాను తగ్గిస్తుంది. భూగర్భ జలాలను కాపాడవచ్చు.రైతులు దూరం నుండి నీటిపారుదల వ్యవస్థలను పర్యవేక్షించడానికి మరియు నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి. సమర్థవంతమైన మరియు స్థిరమైన నీటి నిర్వహణను అనుమతిస్తుంది.

**సవాళ్లు:** సౌరఫలకాలు, పరికరాలతో సహా సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థల పరికరాల ఖర్చు ఎక్కువగా ఉంటుంది. మేఘావృతమైన రోజులు లేదా రాత్రి సమయంలో ఈ పంపుల పనితీరు తగ్గుతుంది. సౌర ఫలకాలను సంస్థాపన కోసం అధిక స్థలం అవసరం కారణంగా సాగుభూమి కొంత వృధా అవుతుంది. కొంత మంది రైతులకు సోలార్ ఇరిగేషన్ యొక్క ప్రయోజనాలు లేదా సాంకేతికతను ఎలా పొందాలో తెలియకపోవచ్చు. నిర్వహించడానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యం అందరికీ ఉండకపోవచ్చు.

**పరిష్కారాలు:** సవాళ్లను అధిగమించడానికి, రైతులకు ఆర్థిక సహాయం అందించాలి. రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. అమ్మకాల తర్వాత సేవలను అందించడానికి ప్రభుత్వం, ప్రైవేట్ రంగం సహకరించాలి. సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థలు భారతదేశంలో స్థిరమైన వ్యవసాయానికి మంచి పరిష్కారాన్ని అందిస్తాయి.



**డీజే మోహన్‌రావు**
**అధ్యాపకులు, శ్రీకాకుళం**
**8247045230**

# సెల్ ఫోన్

లోతు తెలియని బావి
పడిన మృత్యువాత పడనిబావి
ఈదుతు ఈదుతూ...
జ్ఞాపకాల పఠిమ అంధకారం
ఆలోచన లోచనాలు పరాధీనం
కుడితిలో పడ్డ ఎలుక
జీవమున్న శవం
జారిపోకు మాయా జాబిల్లి
వెన్నెల బిలం లోకి
రా వెలుగు సమూహం లోకి

**రేడియమ్**
**9291527757**

# మంచితనమే మన బలం

మంచి మనిషికి గుర్తింపు
మంచి మనకున్న శక్తి
మంచి మార్కెట్లో దొరకదు
మనిషి మనసే మంచికి పుట్టినిల్లు
మంచి మార్గంలో జీవిస్తూ
విజయాలను సంతోషంతో అపజయాలను
ధీరత్వంతో స్వీకరిస్తే ఆత్మవిశ్వాసాన్ని
పొందుతాం.
మంచి మనల్ని బలోపేతం చేస్తుంది
మంచిని పెంచి మంచిని పంచితే
మానవీయత వికసిస్తుంది
మనమూ మంచిగా జీవిస్తూ
విజయాలను సంతోషంతో
అపజయాలను ధీరత్వంతో
స్వీకరించగ అద్భుతమైన
ఆత్మవిశ్వాసాన్ని పొందుతాం
మంచితనం మనల్ని బలోపేతం చేస్తుంది.
మన మంచి మనకు రక్షణ
కవచం మంచి మన ఉనికి
మంచి మన ఉన్నతి
మంచి తనం ఒక వృక్షం లాంటిది
ఎవరెంత నరికిన అదీ మళ్ళీ మళ్ళీ
చిగురిస్తూనే ఉంటుంది
మనసు కోరేది మంచి తనం
గుండె కోరేది గొప్పతనం
చెచ్చేంత వరకు బతికితే అది జీవితం
చచ్చినా కూడా బతికేది
అది నీమంచితనం సముద్రంలో నీళ్ళు
ఎన్ని ఉన్నా బిందెడు మంచి
నీళ్ళకే విలువ నీ దగ్గర ఎంత
డబ్బు ఉన్న నీలో మంచి తనానికే
విలువ ఎక్కువ ధనం అధికారం
నీతో రాదు మంచితనం మాత్రం
ఎప్పటికి ఉంటుంది బతకాలంటే
మంచి తనం మొండి తనం అవసరం
మంచి తనం మనుషులు మీధ
మొండితనం పరిస్థితుల మీద చూపించాలి
ఎవరి నుంచి ఏది ఆశించకు
అది నీ ఆనందాన్ని చంపేస్తుంది
సంపాదించింది ఏది మనతో రాదు
మంచితనం పుణ్యం ప్రేమ త్యాగం తప్ప
మంచిని పెంచుదాం
మంచిని పంచుకుందాం
మానవీయతతో మానవ మనుగడ
సాదిద్దాం

**నేదునూరి కనకయ్య**
**రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**కరీంనగర్. 9440245771**

# జయహో తెలంగాణ...

జయ జయ హో తెలంగాణ
వీరుల కన్న తెలంగాణ ఉద్యమాల తెలంగాణ
విద్యార్థుల బలిదానాలతో
సాధించుకున్న తెలంగాణ
పారే సెలయేరుల నా తెలంగాణ
పాడి పంటల తెలంగాణ
అన్నపూర్ణ నా తెలంగాణ
కవుల కన్న నా తెలంగాణ
తెలుగు భాష ఖ్యాతిని చాటి చెప్పిన నా తెలంగాణ
ఎందరో అమర వీరులను కన్న నా తెలంగాణ
గంగ జమునా తెహజీబ్ లా
అందరినీ కలుపుకుని కడుపులో దాచుకున్న తల్లి నా తెలంగాణ
విముక్తి పొందిన రోజు ఇది తెలంగాణకు పండగ రోజు
స్వచ్ఛమైన తెలంగాణ స్వతంత్రం సాధించిన రోజు
జయహో తెలంగాణ
జయ జయ హో తెలంగాణ
తెలంగాణ విముక్తి రోజు తెలుగు జాతి
ఎల్లలు దాటగా మన ఖ్యాతిని గర్వించగా
మన ఖ్యాతి చాటి చెప్పగా
ఓ నా తెలంగాణ తెలుగు వీరా
జయహో తెలంగాణ
జయ జయ జయహో తెలంగాణ

**- షేక్ జానీమియా**
**8555830092**

# ఇది నా తెలంగాణ

శాతవాహనుల కాలపు
శౌర్య పరాక్రమభూమి !!

కాకతీయ రాజుల
కళల కణాచి ఈనెల
విష్ణుకుండిన పలికిన
విశ్వగితి ఈ పుడమి !!

పువ్వులను పూజించే
పచ్చని సంస్కృతి
అలయి బాలయి అనే

అందమైన సంస్కృతి
బతుకు చిత్రం మార్చే
బంధు సంస్కృతి !!

కమ్మని పాటల ఊట
జానపదుల పూ దొట
భాగవతపు పోతున్నది
భక్తి నేర్పిన జాడ!!

బతుకమ్మలను కొలిచేటి

బంగారు కాంతుల జనా
పీర్ల పండుగతో
చేరదీశే సంస్కృతి !!

సమ్మక్క సారలమ్మ
సమైక్య సంస్కృతి
వీరులను కీర్తించే
దీరా సంస్కృతి !!

ద్విపదను అందించిన
ఆదికవి పాల్కురికి

అచ్చ తెలుగు పలుకుల
అందమైన ఈ నేల !!

ముప్పై మూడు జిల్లా ల
ముచ్చటైన తెలంగాణ
విభిన్న మతాల
వేద భూమి ఈనేల
కోటి కాంతుల జానా
నా తెలంగాణ
కోటి రతనాల వీణ !!



**దేవులపల్లి రమేశ్,**
**9963701294**

# దశాబ్ది కాలంలో అద్భుత ప్రగతి

- కెసిఆర్ నాయకత్వం తెలంగాణకు అవశ్యకం
- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు జూన్2 (జనం సాక్షి)**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణలో గత దశాబ్ది కాలంలో పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రతీకగా తీర్చిదిద్దామని, రాబోయే రోజుల్లో రాష్ట్రానికి తిరిగి కెసిఆర్ నాయకత్వం ఆవశ్యకత ఎంతో ఉందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయం, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణల కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను ఏకతాటిపై నిలిపి.. స్వరాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్.. సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపారని తెలిపారు. ఇందుకు అనుగుణంగా పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబనను అందించడం జరిగిందని తెలిపారు. విద్యా వైద్యరంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి. పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడంతోపాటు ప్రతి విద్యార్థికి ఉచితంగా కేజీ నుండి పేజీ వరకు విద్యను అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. అవినీతిని అరాచకాలను ప్రశ్నించే గొంతులను అనగదొక్కుతూ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రజల నుండి వ్యతిరేకత ప్రారంభమైందని.. ఇందుకు ఉదాహరణ మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితమే అన్నారు. తెలంగాణ ప్రజలు తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో పటాన్చెరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఘన విజయం

**షాద్ నగర్‌లో నవీన్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు**

**షాద్ నగర్ జూన్ 02 (జనం సాక్షి)**

ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో షాద్ నగర్ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ నాగర్ కుంట నవీన్ కూమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి పై 111 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి కి షాద్ నగర్ బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ క్రేన్ సహాయంతో గజ మాలతో సన్మానించారు. ఈ సందర్బంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ గెలుపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం శుభ సూచికమని షాద్ నగర్ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు తన గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు.



## తు తూ మంత్రంగా దశాబ్ది ఉత్సవాలా..?

**సిఎంపై నామాజీ మండిపాటు**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా నారాయణపేటలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దశాబ్ది వేడుకలను తుతూ మంత్రంగా నిర్వహించడం పట్ల సిఎం రేవంత్ రెడ్డిపై బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ మండిపడ్డారు. దశాబ్ది వేడుకల ఆంతరం ఆయన నారాయణపేట బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఏనాడూ పాల్గొనలేదు అన్నారు. ఎలాంటి వ్యక్తికి అమరుల ప్రాణాల విలువ ఏమి తెలుస్తుందని విమర్శించారు. సిఎం సొంత జిల్లా అయినప్పటికీ ఘనంగా ఉత్సవాలు జరపాల్సి ఉండగా ఉత్సవాల జాడలేదని ఒక్క ఆఫిసుకు లైట్ల అలంకరణ లేదని అన్నారు. ఇది అధికారుల పొరపాటా లేక సిఎం నిర్లక్ష్యమా తేల్చాలని డిమాండ్ చేశారు. ఉత్సవాలే ఇలా జరుపుతూ రానున్న రోజుల్లో అమరుల త్యాగాలను పూర్తిగా విస్మరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రఘువీర్ యాదవ్, నందు నామాజీ, సిద్ది వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా..ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారేనా!

**షాద్ నగర్ జూన్ 02 (జనం సాక్షి)**

ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వచ్చే ముందు విద్యకు పెద్దపీట వేస్తామని కార్పొరేట్ స్థాయిలో పేద విద్యార్థులకు విద్యను అందిస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఎన్నో ఉన్నాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఎన్నో త్యాగాల ఎంతోమంది అమరవీరుల బలిదానాల వల్ల ఏర్పడింది ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కూడా విద్యకు పెద్దపీట వేయలేకపోయింది. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యారు. కొన్ని గ్రామీణ గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలు మూతపడిన పరిస్థితి ఉంది 10 సంవత్సరాల తర్వాత మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో విద్యకు పెద్దపీట వేస్తామని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా చూస్తే 27 మండలలో 248 ఉన్నత పాఠశాలలు 181 ప్రాథమికోన్నత పాఠశాలలు 881 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలో 1,55,000 మంది విద్యార్థులు తమ చదువును కొనసాగిస్తున్నారు. కానీ జూన్ 12వ తేదీ నుండి బడిగంట మోగనుంది ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో అటెండర్లు స్కావెంజర్స్ లేక బడులకు పట్టిన బూజులు ఉపాధ్యాయులే దులుపుతున్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు మూత్రశాలలు లేక ఇటు ఉపాధ్యాయులు అటు విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాల




లో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే విద్యార్థి సంఘాల నాయకులు ఉపాధ్యాయ సంఘాలనాయకులు మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను అటెండర్లను నియమించాలని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు మూత్రశాలలను ఏర్పాటు చేయాలని మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని ఉపాధ్యాయుల కొరత ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యాలంటర్లను నియమించాలని ప్రతి మండలంలో సీనియర్ జిహెచ్ఎంలకు ఇన్చార్జి ఇచ్చి పర్యవేక్షణ పటిష్టత చేయాలని ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని డిప్యూటేషన్ల పేరుతో గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు ఉపాధ్యాయులను ఇవ్వరాదని కోరుతున్నారు. అయితే జిల్లాలో 27 మండలాలకు గాను ఇద్దరు రెగ్యులర్ ఎంఈఓలు ఫరూక్ నగర్ మండల ఎంఈఓ శంకర్ రాథోడ్ హయత్ నగర్ మండల ఎంఈఓ హిర్యా నాయక్ విధులు నిర్వహిస్తుండగా పదిమంది ఇన్చార్జి ఎంఈఓలుగా కొనసాగుతున్నారు. వీరికి ఒక్కొక్కరికి నాలుగు మండలాలు మూడు మండలాల ఇన్చార్జిలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కో ఇన్చార్జి ఏంఈఓకు నాలుగు మండలాల పర్యవేక్షణ బాధ్యతలు ఇవ్వడం వల్ల ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ అనేది పూర్తిగా లేకుండా పోతుంది దీన్ని వల్ల కొందరు ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

**ప్రభుత్వ పాఠశాలలో పోలిక సదుపాయాలు కల్పించాలి**

**బిజిలి సత్యం, ఉపాధ్యాయుడు..**



త్వరలో ప్రారంభం కానున్న ప్రభుత్వ బడులలో విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు మూత్రశాలలు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం..

**ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లను స్కావెంజర్లను నియమించాలి**

**రవి ,యూటీఎఫ్ కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి..**



ప్రభుత్వ పాఠశాలలో అటెండర్లు స్కావేంజర్లు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అటెండర్లను స్కావెంజర్లను నియమించాలి ప్రభుత్వ నిర్ణయం మేరకు మూతబడ్డ పాఠశాలలను తెరిపించాలి పాఠశాలలు లేని ఆవాస ప్రాంతాలలో కొత్త పాఠశాలలను ప్రారంభించాలి..

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



**సిపిఐ నాయకులు ఏసురత్నం, ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ జూన్ 2 (జనం సాక్షి)**

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని సిపిఐ రాష్ట్ర నాయకులు యేసు రత్నం, సిపిఐ కుత్బుల్లాపూర్ కార్యదర్శి ఉమామహేష్‌లు అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలోని సిపిఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులను, తెలంగాణ యువజన నాయకులను వారు సత్కరించారు. అనంతరం యేసు రత్నం, ఉమామహేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచిన ఉద్యమ నాయకులను, అమరవీరులను, గత ప్రభుత్వం పట్టించుకో లేదని వారు విమర్శించారు. అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వారు తెలిపారు. ఉద్యమాలు నిర్మించడంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యమ సమయంలో జర్నలిస్టుల సంగం ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర నిర్వహించిన జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటులో తమ పోరాటాన్ని గుర్తించి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సిపిఐ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శేషారెడ్డి, డప్పు రామస్వామి, సరస్వతి నరేందర్ రాజు, సాయిబాబా, దేవేందర్ గుప్తా, ఎర్ర యాకయ్య,వెంకటేష్, తెలంగాణ యువజనం సభ్యులు గణేష్, ప్రవీణ్, నరేందర్ రెడ్డి, యాకయ్య, దత్తాత్రేయ, రాములు, మహేష్, సిపిఐ నాయకులు స్వామి ,హరినాథ్ రావు,వెంకటకృష్ణ ,భాస్కర్, సహదేవరెడ్డి, సాయిలు, సిపిఐ మాజీ కౌన్సిలర్ నరసయ్య, చంద్రయ్య, చారి, నరసింహ, బాబు, ప్రభాకర్, నరసింహారెడ్డి, భీమేష్, భాగ్యలక్ష్మి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి
- బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఆవిర్భవ ఉత్సవాలు



**కాప్రా, జూన్ 2 (జనం సాక్షి)**

తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా ఆదివారం చర్లపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ బీసీ మోర్చా అధ్యక్షులు పి గణేష్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దయానందల ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్ స్టాప్ లో దశమ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే వీధి సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబండ వర్గాల అలుపెరుగని పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 10 కిలోల కేకులో కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డినాదం, చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కాసుల సురేందర్ గౌడ్, ఉప్పల అసెంబ్లీ అధికార ప్రతినిధి ఎం లక్ష్మణ్ గౌడ్, సీనియర్ ఉప్పల అసెంబ్లీ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, డివిజన్ యువమోర్చా అధ్యక్షులు వి రాంబాబు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చంద్రకళ, స్టేట్ ఐటీ సెల్ కన్వీనర్ పవన్ కుమార్, సీనియర్ నాయకులు సహదేవ్ గౌడ్, హరి నాయక్, రమేష్ చౌదరి, లక్ష్మీనారాయణ గౌడ్, ఎం జనార్దన్, శ్రీకాంత్, గంగపుత్ర వివేక్, వెంకటేష్ యాదవ్, రత్నపురం వెంకటేష్, మల్లేష్ వంశ రాజు, కే విద్యాసాగర్, రాజేష్ వంశ రాజు, ఏనుగు సీతారాం రెడ్డి, మహిళా నాయకురాలు కాసుల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బీమా బైపాస్ సర్జరీ'తో అనారోగ్య సమస్యలు స్వల్పం

**డాక్టర్ ప్రతీక్ భట్నాగర్**



**హైదరాబాద్, జూన్ 2 (జనం సాక్షి)**

'బీమా బైపాస్ సర్జరీ'తో అనారోగ్య సమస్యలు స్వల్పంగా ఉంటాయని డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ తెలిపారు. డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని హొటల్ తాజ్ కృష్ణలో లైవ్ ఇన్ బాక్స్ బీమా బైపాస్ సర్జరీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సదస్సును ముఖ్య అతిగా విచ్చేసిన లతమ ఫౌండేషన్ చైర్ పర్సన్ మాధవీలత కొంపెల్ల ప్రారంభించారు. రెండు రోజుల ఈ కాన్ఫరెన్స్ సోమవారం కూడా జరగనుంది. ఈ సందర్భంగా ప్రతీక్ మాట్లాడుతూ బీమా అనగా బిలటేరియల్ ఇంటర్నల్ మమ్మరీ అర్టరీ అన్నారు. కాలు వాపు లేదా ఇన్ఫెక్షన్ ఉండదన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా బీమా బైపాస్ సర్జరీ చేయడం వల్ల బ్రెయిన్ 'స్ట్రోక్', కిడ్నీ దెబ్బతినడం, రక్తస్రావం జరిగే ప్రమాదం చాలా తక్కువ అన్నారు. ఈ సర్జరీ తర్వాత నాలుగు రోజులలో రోగులు మెట్లు ఎక్కడానికి సిద్ధంగా ఉంటారన్నారు. బీమా బైపాస్ సర్జరీ 90 శాతం రోగులలో ఇరవై ఏళ్ల తర్వాత కూడా పని చేస్తుందని తెలిపారు. సంప్రదాయ బైపాస్ సర్జరీ సాధారణంగా పదేళ్లు పని చేస్తుందన్నారు. బీమా బైపాస్ సర్జరీలో ఛాతీలో చిన్న కోతతో సరిపోతుందన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం ఉండదన్నారు. ఇది కాస్మెటిక్గా కూడా ఉత్తమమైన బైపాస్ సర్జరీ అన్నారు. కాళ్లు లేదా చేతులపై ఎటువంటి కోతలు ఉండవన్నారు. బీమా బైపాస్ సర్జరీని విస్తృతంగా ఉపయోగించడం వల్ల కుటుంబాలపైనా ప్రభుత్వంపైనా ఆర్థిక భారం కూడా తొలగిపోతుందన్నారు. ఎందుకంటే, దీని దీర్ఘకాలిక ప్రయోజనాలు అటువంటివన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లతమ ఫౌండేషన్ చైర్ పర్సన్ మాధవీలత కొంపెల్ల మాట్లాడుతూ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ సేవలు ఎనలేనివన్నారు. అంతర్జాతీయ సదస్సు నిర్వహణపై ప్రశంసలు కురిపించారు. భారతదేశంలోని ప్రముఖ సర్జన్ల భాగస్వామ్యంతో ఈ సాంకేతికతను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఇది రోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. శస్త్రచికిత్స నిపుణులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాలన్నారు. అర్హులైన పేద రోగులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.

## సోనియా గాంధీ చోరవతోనే తెలంగాణ రాష్ట్రం

- అమరుల త్యాగఫలితమే తెలంగాణ
- శేరీ సతీష్ రెడ్డి, గాలి బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి జూన్ 02(జనం సాక్షి):**

ఏఐసిసి జాతీయ నాయకురాలు సోనియా గాంధీ చోరవతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని, ఆమె రుణం తీర్చుకోలేనిదని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి రాజీవ్ గాంధీ సర్కిల్ , రమ్య గ్రౌండ్ , టెంపుల్ బస్ స్టాప్, బాలాజీ నగర్ గాంధీ విగ్రహం, బాలాజీ నగర్ విజయదుర్గ హొటల్ దగ్గర సతీష్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మరియు గాలి బాలాజీ మాట్లాడుతూ..అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని సతీష్ రెడ్డి అన్నారు. సోనియా సోనియా గాంధీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసి, యువకుల బలిదానాలను ఆపడానికి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ యావత్ ఆమెకు రుణపడి ఉండాలన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని ఎల్లవేళలా గుర్తించుకుంటారని అన్నారు. అమరుల ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కెపిహెచ్బి డివిజన్లో రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద మరియు రమ్య గ్రౌండ్ వద్ద టెంపుల్ బస్ స్టాప్ రోడ్ నెంబర్ వన్ గాంధీ స్టాచు బాలాజీ నగర్ డివిజన్ విజయ దుర్గ హొటల్ నందు జాతీయ జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారికి రాష్ట్ర అభివృద్ధి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ పది సంవత్సరాలు ముగించుకొని 11 సంవత్సరంలో అడుగు పెడుతున్న తెలంగాణ రాష్ట్రానికి యంగ్ డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ప్రదాతగా నిలవాలని కోరుకుంటూ. ఈ కార్యక్రమము కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో, టిపిసిసి గాలి బాలాజీ గారు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రాజపుత్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సంధ్యమ్మ ,బండి సుధా, ప్రకాష్, యూత్ కాంగ్రెస్ సునీల్ యాదవ్, దళిత రత్న మేకల మైకల్, పొడుగు అప్పారావు, ఫణీంద్ర, నితీష్ గౌడ్, నల్లికాంత్ ,లుంగీ రాజు, రాజేష్ గౌడ్, బచ్చు మళ్ళీ, పి ఆర్ నాయుడు, వనజ ,అరవింద, సుందరి, , బాబ్జి కుమార్, రేణుక పద్మజ ,రాజు ముదిరాజ్, పొన్నం సాయి గౌడ్, గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడు, టైగర్ రాజేష్, వెంకటేశ్వరరావు, జహంగీర్ పాష, జితిన్, రాజు , తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మద్దతుతోనే తెలంగాణ సిద్ధించింది

**తెలంగాణ అవతర దినోత్సవ వేడుకల్లోబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 02 (జనం సాక్షి) :**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు కొనసాగిన పోరాటంలో ఎంతోమంది ఆత్మ బలిదానం చేసుకున్నారని, దశాబ్దాల పాటు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ రాష్ట్ర ఏర్పాటు విషయంలో నాన్చుడు ధోరణి అవలంబించిందని, దాదాపు 1200 మంది బలిదానం అయితే తప్ప రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ ముందడుగు వేయలేదని రాష్ట్రంలో జరిగిన బలిదానాల పాపం కాంగ్రెస్ దేనని బిజెపి మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి, ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందనే కాంగ్రెస్ వాదుల తీరుపై ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుండా అడ్డుకొని 1200 మంది ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణమైందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1200 మంది ప్రాణాలు పోయేదాక చూసిన సోనియా దేవత ఎట్లా అవుతుందో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు బాస సత్యనారాయణ రావు, మేకల ప్రభాకర్ యాదవ్ , తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ దందు కొమురయ్య మలుగూరు సమ్మిరెడ్డి కన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,

**వనపర్తి బ్యూరో జూన్02 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి మీడియా మిత్రులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందన తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంలో పోలీసుల పాత్ర ఎంతో ఉందని, సమాజంలో ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని మరియు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్రంలోనే వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ (ఏఆర్) శ్రీ వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు, డిఎస్పి కృష్ణ కిషోర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ ముని, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్ ఇన్స్పెక్టర్లు లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది ఇతర సిబ్బంది హాజరయ్యారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రైతులు

- తెలంగాణ నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 2 (జనం సాక్షి):**

తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోంది, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పీరియడ్ గ్రౌండ్ మైదానంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవ వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి కలెక్టర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి శుభాభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర





వీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించి నేటికి పది వసంతాలు పూర్తి చేసుకొని పదకొండవ వసంతంలోకి అడుగు పెట్టి నిరంతర ప్రగతిశీల రాష్ట్రంగా యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని చెప్పారు. తెలంగాణ ఏ ఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం అందరి ఆశల మేరకు కృషి చేసి స్వేచ్ఛ, సామాజిక న్యాయం పాటించి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అందరినీ కోరారు. రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా సమస్త ప్రజానీకానికి పంపిణీ జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పురోగమిస్తున్నదన్నారు. సకలజనుల సంక్షేమానికి పాటుపడుతున్నది. ప్రణాళికాబద్ధమైన విధానాలు, ఆర్థిక క్రమ శిక్షణ, ప్రజల సహకారంతో అన్ని రంగాలలో మనము కలసి పయనిద్దామని చెప్పారు. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోందని, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ చేసిందని, జిల్లాలో 7.38 లక్షల ఎకరాలకు రూ.369.21 కోట్ల నిధులను విడుదల చేసింది. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మే 6వ తేదీలోగా నేరుగా జిల్లాలోని 3 లక్షల 08 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నిధులు జమ చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం విన్నూతంగా రైతు నేస్తం కార్యక్రమం చేపట్టింది. అనంతరం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తో కలిసి తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన అమరుడైన జంగం శంకర్ కుటుంబ సభ్యులను కలెక్టర్, ఎస్పీ ఎమ్మెల్యే, అధికారులు పూలమాల శాలువాతో సన్మానించారు. తెలంగాణ సారథి కళాకారుల బృందం అమరవీరులను స్మరిస్తూ వీరుల్లారా వీర వనితల్లారా అనే గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా గుడిపల్లి నిరంజన్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

### కలెక్టర్ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూలమాలలు వేసి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11 వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు, జిల్లా సర్వతోముఖాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఇటీవల జరిగిన శాస నసభ, లోక్ సభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించుటలో, అధిక సంఖ్యలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొనుటలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని స్థాయిల ఉద్యోగులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, ఆర్డీవో మధుమోహన్, డిఎస్పి లింగయ్య, జెడ్పీ సీఈవో జ్యోతి, డిఆర్డిఏ రాజేశ్వరి, బీసీ సంక్షేమ అధికారి కృష్ణమాచారి, డిపిఆర్ఓ ఎం.ఏ. రషీద్, కలెక్టరేట్ ఏవో నర్సింగరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిఐలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్. ఐ. లు, ఉద్యోగులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా కోర్టులో ఘనంగా దశాబ్ది వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రధాన న్యాయమూర్తి శ్రీ మహమ్మద్ అబ్దుల్ రఫీ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. మహనీయులను స్మరించుకుంటు పూల మాలలూ వేసి నివాళులర్పించగా కోర్టు సిబ్బంది చప్పట్లతో ఆవిర్భావ దినోత్సవ వేడుకను జరిపించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజును సూచిస్తుందని, లక్షలాది మంది పోరాటం, నిరసనలు, ప్రదర్శనలు, ఉద్యమాల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రం అధికారికంగా ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్, మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ జక్కియ్య సుల్తానా పీపీ ఆకుల బాలప్ప, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ సభ్యులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ఆవిర్భావంలో సుష్మ స్వరాజ్ పాత్ర కీలకం

### బిజెపి సీనియర్ నేత నామా జీ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం లో అప్పటి పార్లమెంట్ ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ పాత్ర కీలకమని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ ,కే. రతంగ్ పాండు రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో వారు పాల్గొన్నారు. జిల్లా కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాస్త్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ఎందరో యువకులు ప్రాణ త్యాగం చేశారన్నారు.యువకుల ఆత్మబలిదానాలకు చలించిన సుష్మా స్వరాజ్ ఇక ఆత్మబలిదానాలు వద్దని బేషరతుగా బిజెపి తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇస్తుందని ప్రతిపక్ష నాయకురాలు హెూదాలో ప్రకటించి తెలంగాణ ప్రజల గుండెల్లో చిన్నమ్మగా నిలిచిపోయారని అన్నారు. సుష్మా స్వరాజ్‌కు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రఘువీర్ యాదవ్, సిద్ధి వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, మదన్, కౌన్సిలర్లు సత్యరఘుపాల్, రమేష్, రాఘవేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డిపల్లి రాము,పాండు, సత్యనారాయణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ

### జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, మే 2(జనం సాక్షి)**

ఎందరో మహనీయుల త్యాగఫలం, అమరుల బలిదానాలతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా యస్పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి పది వసంతాలు పూర్తి చేసుకొని, నవ శకానికి నాంది పలుకతూ పదకొండవ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలు ఏర్పడి, కొత్త కలెక్టరేట్స్, కొత్త జిల్లా పోలీసు కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం వలన, యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగయ్యాయి అన్నారు. పోలీస్ శాఖ మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించడానికి నూతన వాహనాలను అందించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా భాద్యత అని ప్రతి ఒక్క పోలీసు అధికారి, యువత భావించాలన్నారు. ఎంతోమంది అమరుల బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్దికి కట్టుబడి ఉండి, అభివృద్దిలో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి, డిఎస్పి వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్. డిఎస్పి నరేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేష్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ నవీన్, లాలూ నాయక్, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, డిపిఓ సూపరెంట్ వెంకటేశం, అశోక్, మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఘన విజయం

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించారు. గట్టి పోలీసు బందోబస్తు మధ్య ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు పొలింగ్ ప్రారంభమైంది. పోలైన ఓట్ల బ్యాలెట్ పేపర్ లెక్కిపు చేశారు. వ్యాలిఢ్ , ఇన్ వ్యాలిఢ్ ఓట్లను లెక్కించి వ్యాలిడ్ ఓట్ల నుండి కోటా నిర్ణయించారు. మొత్తం1437 ఓట్లు పోల్ కాగా 1416 వ్యాలిఢ్ ఓట్లు కాగా , 21 ఇన్ వ్యాలిఢ్ ఓట్లు ఉన్నాయి. 709 ఓట్లు కోటా గా నిర్ణయించి వ్యాలిఢ్ ఓట్లు అభ్యర్థుల వారీగా మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కించగా బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డికి 762 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి కి 653 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్ గౌడ్‌కు ఒక ఓటు చొప్పున ఓట్లు పోల్ అయ్యాయి. కోటా ఓట్లు వచ్చి ఎమ్మెల్సీగా గెలుపొందిన బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డికి రిటర్నింగ్ అధికారి జి.రవి నాయక్ ఎన్నిక పత్రం అందచేశారు.



## రాండమైజేషన్ నిర్వహించి కౌంటింగ్ సిబ్బందిని కేటాయించిన సాధారణ పరిశీలకులు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఈ నెల 4న జరుగనున్న మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్‌కు కౌంటింగ్ సిబ్బందిని సూక్ష్మ పరిశీలకులు ర్యాండ మైజేషన్ నిర్వహించి పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో అసెంబ్లీ సెగ్మెంట్‌లకు కేటాయించారు. ఆదివారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ ఆధ్వర్యంలో సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా సమక్షంలో ఎన్.ఐ.సి సాఫ్ట్ వేర్ రెండవ ర్యాండ మైజేషన్ నిర్వహించి 20 శాతం రిజర్వ్ కలిపి మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు కౌంటింగ్ కొరకు కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ లను సూక్ష్మ పరిశీలకులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్, ఏఆర్ఓ ఎస్.మోహన్ రావు, డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్ అధికారి మూర్తి తదితరులున్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టులు అందజేత

**మక్తల్ జూన్ 02 (జనం సాక్షి)**



డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ స్టైల్ చీఫ్ సలాంబిన్ ఉమర్ గ్రాండ్ మాస్టర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రేడియం పాఠశాల కరాటే బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించారు. విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ చీఫ్ ఎగ్జామ్ విన్నర్ సి అంబ్రేష్, వైస్ ప్రెసిడెంట్ కే అంజన్ ప్రసాద్, టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం, కరాటే మాస్టర్లు సాదియా నాస్మిన్, కీర్తి, ధనుష్, హరిప్రియ, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో అధికారులు విఫలం

- రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోని వైనం
- అమ్మమ్యాలు అందడంతో చూసి చూడనట్టు నిర్లక్ష్య ధోరణి

**కౌడిపల్లి (నర్సాపూర్) జూన్ 02 (జనం సాక్షి)**

అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఇసుక మాఫియాదారులు అనుమతులు లేకుండానే రోజుకు పదుల సంఖ్యలో ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు దీనిని అరికట్టడంలో పూర్తిగా విఫలం అవుతున్నారని ఆరోపణలు జోరుగా వినపడుతున్నాయి. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని మంతూరు కాళేశ్వరం చుట్టుపక్కల నుండి



ఇసుకను లోడింగ్, అన్లోడింగ్, డంపు చేస్తూ తమదైన శైలిలో ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారు. చూస్తాంలే అంటూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్



**చిన్నశంకరంపేట జూన్ 2 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థూపం వద్ద మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి ఘన నివాళులర్పించారు. అలాగే మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాల యాలు అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, శ్రీమాన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యాదవ రావు, రాజకుమార్, మోహన్ నాయక్, ఎంపీటీసీ శివకుమార్, నాయకులు మెడి గణేష్,పడాల సిద్ధిరాములు, ముత్తిగల్ల రామచందర్, బాబు, వెంకట్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ గెలుపు గ్రామాలలో విజయోత్సవ వేడుకలు

**శ్రీరంగాపూర్ జూన్ 2 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల లో కంబాలాపూర్ గ్రామంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ గెలుపు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామాలలో పటాసులు కాలుస్తూ విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎద్దుల రాజ వర్ధన్ రెడ్డి, గౌడ నాయక్, పి సుదర్శన్ రెడ్డి, ఎస్ బక్కయ్య, భాస్కర్, డి రవీందర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
03 జూన్ 2024
తెలంగాణ

# లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి రిటర్నింగ్ అధికారి గౌతమ్




**ఖమ్మం రూరల్, జూన్ 2 (జనంసాక్షి):** ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి రిటర్నింగ్ అధికారి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం లోకసభ నియోజకవర్గానికి సంబంధించి, అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్నట్లు తెలిపారు. ఖమ్మం లోకసభ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నట్లు, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు 7 కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ల కొరకు ఒక హాల్, మొత్తం 8 కౌంటింగ్ హాళ్లు సిద్ధం చేశామన్నారు. ప్రతి హాల్లో 14 టేబుళు ఏర్పాటుచేయగా, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 18 టేబుళు ఏర్పాటుచేశామన్నారు. ప్రతి టేబుల్ కి ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని ఆయన తెలిపారు. ఖమ్మం లోకసభ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు ఉండగా, 12 లక్షల 41 వేల 135 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. 10 వేల 687 పోస్టల్ బ్యాలెట్లు ఉండగా, ఆదివారం వరకు 430 ఇటిపిబిఎస్ ద్వారా ఓట్లు పోలయినట్లు ఆయన అన్నారు. కనిష్టంగా అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లో 184 పోలింగ్ కేంద్రాలుండగా, కౌంటింగ్ ప్రక్రియ 13 రౌండ్లలో, గరిష్టంగా సత్తుపల్లి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు 290, 294 పోలింగ్ కేంద్రాలు వున్నందున 21 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవనున్నట్లు ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు వివిప్యాట్ ల కౌంటింగ్ ర్యా%శీ%డంగా చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల మధ్య కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా కార్యాచరణ చేసినట్లు ఆయన అన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. 600 మంది కౌంటింగ్ సిబ్బంది, 600 మంది సీలింగ్, సహాయక సిబ్బంది, 250 మంది పోలీసులు, మొత్తంగా 1500 మంది కౌంటింగ్ ప్రక్రియలో విధులు నిర్వర్తిస్తున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు 565 మంది కౌంటింగ్ ఏజెంట్లను ప్రతిపాదించినట్లు, వీరందరికి పాసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, లిక్విడ్ పదార్థాలు కౌంటింగ్ హాల్లోకి అనుమతి లేదన్నారు. ఫలితాల వెల్లడి, సమాచారం వేగంగా చేరుటకు ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎల్ఇడి లు ఏర్పాటుచేసి, ఫలితాలు ప్రదర్శించనున్నట్లు, అదేవిధంగా నగరంలోని క్రొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, వైరా బస్ స్టేషన్, సత్తుపల్లి బస్ స్టేషన్ వద్ద ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేసి, ఫలితాలు ఎప్పటికప్పుడు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల సంఘం ఎన్కోర్ సాఫ్ట్ వేర్ ద్వారా ఫలితాలు ఎప్పటికప్పుడు వెబ్సైట్ లో చూడవచని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అంబులెన్స్, ప్రత్యేక వైద్య శిబిరం, ఫైర్ సేవలు అందుబాటులో ఉంచామన్నారు. కౌంటింగ్ రోజున సిబ్బంది ఉదయం 5 గంటలకు, ఏజెంట్లు ఉదయం 6 గంటల వరకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, స్ట్రాంగ్ రూమ్ లను ఉదయం 5 గంటలకు పరిశీలకులు, అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో తెరవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశామన్నారు. ఏసీపీ, ప్రత్యేక బలగాలు కేటాయించామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ తర్వాత వైరా, రూరల్, నగరంలో సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి, గొడవలు జరిగే ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో భద్రతా దళాలను మోహరిస్తామన్నారు. స్టాఫ్, ఏజెంట్లు, మీడియా కు ప్రవేశాలు, పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. మీడియా ప్రవేశానికి ప్రత్యేక గేట్ ఏర్పాటు చేశామన్నారు. మీడియా వారికి ఎన్నికల సంఘం చే జారిచేయబడిన అథారిటీ లెటర్స్ ఉన్నవారికి ప్రవేశం వుంటుందన్నారు. ప్రవేశం వద్ద ఫ్రిస్కింగ్ చేపడతామని, తనిఖీల అనంతరం అనుమతి ఉంటుందని, ఫోన్లు క్లోక్ రూం లో ఉంచాలన్నారు. పోస్ట్ కౌంటింగ్ గొడవలు జరిగితే, సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.



## ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను పరిశీలించిన పరిశీలకులు, అధికారులు

**ఖమ్మం రూరల్, జూన్ 2 (జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఖమ్మం లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్ లతో కలిసి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాళ్లు, టేబుళ్ల ఏర్పాట్లు, సిబ్బంది, ఏజెంట్ల ప్రవేశం తదితర ఏర్పాట్ల గురించి రిటర్నింగ్ అధికారి, పరిశీలకులకు వివరించారు. ఇవిఎం స్ట్రాంగ్ రూం ల నుండి కౌంటింగ్ హాల్ కి ఇవిఎం ల రవాణా కు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. సజావు కౌంటింగ్ కి అన్ని చర్యలు చేపట్టినట్లు రిటర్నింగ్ అధికారి అన్నారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం బ్యూరో, జూన్ 2 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టర్ వి పి. గౌతమ్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. అంతకుముందు కలెక్టర్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం,జూన్ 2 (జనంసాక్షి) :** కొత్తగూడెం కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యచందన వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

**తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్**

రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానం లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.



## పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభం నుండి చివరి వరకు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలి

**ఎన్నికల కౌంటింగ్ లో ఫారం17-సి ప్రిపరేషన్ జాగ్రత్తగా చేయాలి**

**రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్**



నల్లగొండ బ్యూరో, జూన్2,(జనం సాక్షి) ఈనెల 4 న జరగబోయే పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్ లో పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే కౌంటింగ్ సూపర్వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ మొదటి రౌండ్ నుండి చివరి రౌండు వరకు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,17-సి ఫార్మాట్ ప్రిపరేషన్ చాలా జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ లలో చెల్లినవి,చెల్లనివి వేరుచేసి లెక్కించిన తర్వాత డిక్లరేషన్ ఏ విధంగా తయారు చేయాలి,కంట్రోల్ యూనిట్స్ టేబుల్ లకు కేటాయించిన విధంగా వచ్చిన తర్వాత చేయాల్సిన పనులు,చేపట్టాల్సిన బాధ్యతల గురించి ట్రైనర్ తోట సోమయ్య వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమాల నోడల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, ట్రైనర్ తోట సోమయ్య లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది.. తెచ్చింది కాంగ్రెస్సే..!

**అమరవీరుల త్యాగఫలితం ప్రత్యేక రాష్ట్రం**

**అవతరణ వేడుకల్లో రామసహాయం రఘురాం రెడ్డి, రాయల నాగేశ్వరరావు**



**ఖమ్మం / కూసుమంచి,జూన్ 2 (జనంసాక్షి):** తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో రాయల నాగేశ్వరరావు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండా ను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో రఘురాం రెడ్డి, కూసు మంచిలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని వర్గాల వారి కలలు కలలుగానే మిగిలి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, జూన్ 4వ తేదీన కేంద్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో అవి సాకారం అవుతాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న ఈ తెలంగాణలో వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, రఫీదా బేగం, నాయకులు ముస్తఫా, కొప్పెర ఉపేందర్, మందడపు తిరుమలరావు, కృష్ణమూర్తి, మియాభాయ్, కొంగర జ్యోతిర్మయి, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మట్టె గురవయ్య, మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకట్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జూకూరి గోపాలరావు, బారి వీరభద్రం, ఇంటూరి పుల్లయ్య, చంద్రమోహన్, వెంకటరత్నం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, పెంద్ర అంజయ్య, అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, బోడా శ్రావణ్, తమ్మినేని నవీన్, ఏనుగు మహేష్, ఉత్తేజ్, స్వరూప, శ్రీ కళా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, తిరుపతమ్మ, వేములసీత, చంద్రు నాయక్, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, తాళ్లూరి రాము, జిలానీ, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, తోట ప్రసాద్, రమాదేవి, ఎయిర్ టెల్ నరసింహారావు, ఎ.వి.నాగేశ్వరరావు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**అమరుల త్యాగం ఎన్నటికీ మరువం..**

## అమరులకు ఘన నివాళులు

**అభివృద్దే.. లక్ష్యం - జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహెూద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ స్థూపం వద్ద జిల్లా ఉన్నతాధికారులు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ జాతీయ పతాకా విష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన మహెూద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలిపారు. ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సాహపూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జడ్పిహెచ్ ఎస్ సిరిపురం, బాలభవన్, శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు చేసిన గీతాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందించారు. ఈ వేడుకలలో ఎస్పీ రాహుల్ హెగ్డే, ట్రైనీ ఐపీఎస్ రాజీవ్ మీనా, అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, బిఎస్.లత, జడ్పీ సీఈఓ అప్పారావు, డిఆర్డీఓ పిడి మధుసూదన్ రాజు,డిఎఫ్ఓ సతీష్ కుమార్, ఆర్డిఓ వేణు మాధవ్, జిల్లా అధికారులు , ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మణుగూరు, జూన్ 02 (జనంసాక్షి):** గత తొమ్మిది సంవత్సరాల్లో బిఆర్ఎస్ పాలనలో అక్రమాలు స్కాములు చేసి ప్రజా వ్యతిరేక పాలనతో ప్రజలు అష్టకష్టాలు పడ్డారని ఎంఎల్ఏ. పాయం. వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మణుగూరు ప్రజా భవన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నీళ్లు నిధులు నియామకాల తో ఏర్పడ్డ తెలంగాణలో ప్రజల ఆశలు, కోరికలు, నెరవేరలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడింది. తెలంగాణలో ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మర్రిగూడ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో భారీ అక్రమాలు

**ఒక క్వింటాల్ హమాలీ 45కు బదులు 50 రూపాయలు తీసుకున్న వైనం**

**మొత్తం బస్తాలు 34512, హమాలిచ్చింది 42 రూపాయలు మాత్రమే**

**క్వింటాల్ కిఅధికారుల జేబులోకి క్వింటాల్ కి 7 రూపాయలు**

**బస్తా తూకం 41 కిలోలకు గాను 41.3 తూకం వసతుల పేరుతో చేయని పనులకు బిల్లులుఒక దాత అక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా దాన్ని కూడా వదలని అధికారులు నీళ్ల బిల్లు 9870 రాసుకున్నారు.**



**మర్రిగూడ, జూన్ 2, జనం సాక్షి:** మర్రిగూడ మండల కేంద్రంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో భారీ అక్రమాలు వెలుగు చూసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒక ఒక క్వింటాల్ కి హమాలి ప్రభుత్వం నిర్ణయించిన లెక్కల ప్రకారం 45 రూపాయలు చెల్లించాలి, కానీ ఇక్కడ రైతుల నుండి క్వింటాల్ కు 50 రూపాయలు తీసుకొని హమాలీలకు 42 రూపాయలు మాత్రమే చెల్లించారు, ఒక క్వింటాల్ కు 7 రూపాయలు అంటే దాదాపు లక్ష రూపాయలు అధికారులు కమిషన్ గా పెట్టుకున్నారు, మొత్తం రైతులు 262 , రైతుల నుంచి సేకరించిన మొత్తం బస్తాలు 34512 సేకరించిన ధాన్యం మొత్తం ధాన్యం13804.80 క్వింటాల్, ఒక బస్తా ధాన్యం 41 కిలో మాత్రమే తూకం వేయాలి, కానీ ఇక్కడ అదనంగా ఒక్కో బస్తాకు 300 గ్రాములు అదనంగా తూకం వేశారు, అంటే పది క్వింటాళ్ల ధాన్యం ఎక్కడికెళ్లినట్టు, ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం 2100 క్వింటాల్ లెక్కన 21000 అధికారుల జేబులోకి వెళ్లిన, అడుగడుగునా అక్రమాలు జరిగినట్లు తేటతెల్లమవుతుంది, లారీ క్లీనింగ్ కు ఒక లారీ కు 500 రూపాయలు తీసుకున్నట్లు లెక్కల్లో రాశారు, ఎక్కడ కూడా లారీ క్లీనింగ్ చేసిన దాఖలాలు లేవు, ఒకదాత ఇక్కడ ఐకెపి సెంటర్లు ఉచితంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు, అయినా అధికారులు నీళ్లకు 10000 రూపాయలు అయినట్లు లెక్కల్లో రాసుకోవడం ఏంటని రైతులు ముక్కున వేలేసుకుంటున్నారు, అడుగడుగునా ఎన్నో అక్రమాలు జరిగాయని రైతుల ఆరోపిస్తున్నారు, తూకాల్లో కూడా అవక తోకలు జరిగినట్లు ఆరోపిస్తున్నారు,5 నుండి 10 లక్షల రూపాయల అక్రమంగా దారి మళ్లినట్లు ఆరోపణలు వస్తున్నాయి, దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# విపణి

## 49% తగ్గిన సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు

023-24లో 7.3 బి.డాలర్లకు

దిల్లీ: గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 8.74 శాతం తగ్గి 7.37 బి.డాలర్లు (దాదాపు రూ.61,000 కోట్లు)కు పరిమితమైనట్లు వాణిజ్య శాఖ గణాంకాలు పేర్కొన్నాయి.

అమెరికా, ఐరోపా వంటి కీలక మార్కెట్లలో డిమాండ్ నెమ్మదించడం ప్రభావం చూపింది. అయితే 2024-25పై భారత ఎగుమతిదార్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మంచి ఆర్డర్లు లభిస్తుండటంతో సముద్ర ఎగుమతులు వృద్ధి సాధించొచ్చని అంటున్నారు. 2022-23లో ఈ ఎగుమతులు 8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

గిరాకీ తగ్గడం, అభివృద్ధి చెందిన దేశాల్లో అధిక ద్రవ్యోల్బణం, ఈక్వెడార్ నుంచి అమెరికాకు ఎగుమతులు పెరగడం వంటి అంశాలు గత ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తగ్గడానికి కారణమయ్యాయని ఎగుమతిదార్లు చెబుతున్నారు. ఈక్వెడార్ నుంచి వచ్చే ఉత్పత్తులపై దిగుమతి నిరోధక సుంకాన్ని అమెరికా విధిస్తోందని, దీంతో మళ్లీ మన ఎగుమతులు పెరిగే అవకాశం ఉందని మెగా మోద ఎండీ యోగేశ్ గుప్తా అన్నారు.

నీ వచ్చే రెండేళ్లలో ప్రాసెసింగ్ సామర్థ్యాలను పెంచుకోవడం, అధిక విలువైన ఉత్పత్తులకు మారడం ద్వారా సముద్ర ఆహార ఎగుమతులను రూ.లక్ష కోట్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

2022-23లో భారత్ రూ.63,969.14 కోట్లు (8.09 బి.డాలర్లు) విలువైన 17,35,286 టన్నుల సముద్ర ఆహారాన్ని ఎగుమతి చేసి రికార్డు సృష్టించింది. పరిమాణం, విలువ పరంగా ప్రధానమైన ఎగుమతి వస్తువుగా ఫ్రోజెన్ రొయ్యలు నిలిచాయి.

భారత్ నుంచి ఎక్కువగా ఎగుమతులు వెళ్తున్న దేశాల్లో అమెరికా, చైనా ఉన్నాయి.

2022-23లో రూ.43,135.58 కోట్ల విలువైన ఫ్రోజెన్ రొయ్యలు ఎగుమతి అయ్యాయి. మొత్తం ఎగుమతుల పరిమాణంలో 40.98%, విలువలో 67.72 శాతానికి ఇవి సమానం. దేశంలో దాదాపు లక్ష రొయ్యల చెరువులు ఉండగా, ఇందులో అధిక శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి.

## సంస్థల్లో లింగ సమానత్వం!

**నియామక వ్యూహాల్లో మార్పులుమ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా నివేదిక**

దిల్లీ: దేశంలో చాలా సంస్థలు లింగ సమానత్వాన్ని, వైవిధ్యాన్ని ప్రోత్సహించడం కోసం ప్రగతిశీల విధానాలు, నైపుణ్యాభివృద్ధి, ఫ్లెక్సిబిలిటీ వంటి చురుకైన చర్యలు తీసుకుంటున్నాయని మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా నివేదిక వెల్లడించింది.

అన్ని రంగాల్లో ప్రతి స్థాయిలోనూ మహిళలను నియమించడం ద్వారా వారి నియామక వ్యూహాలను మార్చుకుంటున్నాయని తెలిపింది. మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా నిర్వహించిన కొత్త పరిశోధన ప్రకారం, దేశంలోని 54 శాతం మంది యజమానులు తమ కంపెనీలో వైవిధ్యం, సమానత్వం, ఇన్‌క్లూజన్, బిలాంగింగ్ (డీఈఐబీ) కార్యక్రమాలపై దృష్టి పెట్టడం ద్వారా వివిధ స్థాయుల్లో మహిళల భాగస్వామ్యం పెంచడంలో సరైన మార్గంలోనే వెళుతున్నారు. ఇది ప్రపంచ సగటు 46 శాతం కంటే ఎక్కువగా ఉంది. 3,150 భారతీయ యాజమాన్య సంస్థలను సర్వే చేసి ఈ నివేదికను రూపొందించారు.

రంగాల వారీగా చూస్తే ఐటీ రంగం లింగ సమానత్వం, వైవిధ్యం విషయంలో ముందు వరుసలో ఉంది.

దీని తర్వాత ఆరోగ్య సంరక్షణ, లైఫ్‌సైన్సెస్, ఆర్థిక సేవలు, స్థిరాస్తి రంగాలు ఉన్నాయి. వినియోగదారు వస్తువులు, సేవలు, యుటిలిటీస్, ఇంధన రంగాల్లో మరింతగా మహిళల నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో లింగ సమానత్వం ఉత్తమంగా ఉందని మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా, పశ్చిమాసియా ఎండీ సందీప్ గులాటి తెలిపారు. ఉద్యోగాల్లో మహిళల భాగస్వామ్యం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. అన్ని రంగాల్లో అన్ని హోదాల్లో మహిళలను నియమించేందుకు సంస్థలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. అయితే ఉన్నత స్థాయి మేనేజ్‌మెంట్ హోదాల్లో మహిళలు తక్కువగా ఉన్నారని, ఇక్కడ వారిని నియమించుకునేందుకు ఎక్కువవ అవకాశాలున్నాయని వెల్లడించారు.



# ఆసియా కుబేరుడిగా మళ్లీ అదానీ..



దిల్లీ: అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ తిరిగి ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచారు. ఇప్పటి వరకు ఆ స్థానంలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీని ఆయన వెనక్కి నెట్టారు. ఇటీవల అదానీ కంపెనీల షేర్లు గణనీయంగా పుంజుకోవటం అందుకు దోహదం చేసింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సూచీ ప్రకారం.. 111 బిలియన్ డాలర్లతో అదానీ ప్రపంచ సంపన్నుల జాబితాలో 11వ స్థానంలో ఉన్నారు. అంబానీ 109 బిలియన్ డాలర్లతో 12 స్థానంలో కొనసాగుతున్నారు. అదానీ షేర్లపై అమెరికా బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ ఇటీవల సానుకూల రేటింగ్ ఇచ్చింది. దీంతో శుక్రవారం ఆయా కంపెనీల షేర్లు గరిష్ఠంగా 14 శాతం వరకు దూసుకెళ్లాయి. కొత్తగా రూ.84,064 కోట్ల సంపద వచ్చి చేరింది. అదానీ గ్రూప్‌లోని 10 నమోదిత సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.17.51 లక్షల కోట్లు దాటింది. వచ్చే దశాబ్దకాలంలో 90 బిలియన్ డాలర్లతో వ్యాపార విస్తరణను చేపట్టనున్నట్లు ఈ గ్రూప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గౌతమ్ అదానీ (2022లోనూ ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచారు. 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ నివేదికతో ఆయన సంపద భారీగా ఆవిరైన విషయం తెలిసిందే. అనేక దిద్దుబాటు చర్యల ఫలితంగా కంపెనీల షేర్లు మళ్లీ పుంజుకున్నాయి. 2024లో ఇప్పటి వరకు అదానీ సంపద 26.8 బిలియన్ డాలర్లు ఎగబాకింది. అదే సమయంలో అంబానీ సంపద 12.7 బిలియన్ డాలర్లు పెరిగింది. 2014లో ఐదు బిలియన్ డాలర్ల సంపద ఉన్న అదానీ గత పదేళ్లలో 111 బిలియన్ డాలర్లకు ఎగబాకారు. 2022 సెప్టెంబరులో స్వల్ప కాలం పాటు ప్రపంచంలోనే రెండో అత్యంత ధనవంతుడిగానూ నిలిచారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.05 | ₹ 5.07 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹66,500 (22 క్యారెట్లు) | ₹72,550 (24 క్యారెట్లు) |
| --- | --- |

చెన్నై

| ₹67,100 (22 క్యారెట్లు) | ₹73,200 (24 క్యారెట్లు) |
| --- | --- |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 98,000

## ప్రిన్సెస్ డయానా.. వేలానికి వ్యక్తిగత లేఖలు!



అందంతో పాటు తన సేవాగుణంతో అంతులేని ప్రజాభిమానం సంపాదించుకున్న బ్రిటన్ ప్రిన్సెస్ దయానా కు సంబంధించిన కొన్ని వస్తువులు వేలం వేయనున్నారు.

తన వ్యక్తిగత సేవకుడికి రాసిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఇందులో ఉన్నాయి. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక విషయాలను అందులో పంచుకున్నట్లు తెలుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. తన జీవితంలో మధుర క్షణాలు, అనేక సంఘటనలకు సంబంధించిన అనుభవాలను తన మాజీ హౌస్ కీపర్ మౌడ్ పెండ్రీతో ప్రిన్సెస్ దయానా పంచుకున్నారు. జీవితంలోని మైలురాళ్లనూ ప్రస్తావించారు. ప్రిన్స్ చార్లెస్‌తో 1981లో దయానాకు వివాహం జరిగిన తర్వాత.. తన హనీమూన్ విషయాలను పేర్కొన్నారు. తన మొదటి సంతానమైన విలియం జన్మించినప్పుడు కలిగిన సంతోషాలను అందులో పంచుకున్నారు. "విలియం రాకతో నా జీవితంలో ఎంతో ఆనందాన్ని నింపాడు. తల్లిగా నాకెంతో గర్వంగా ఉంది. నేనెంతో అదృష్టవంతురాలిని" అని ఒక లేఖలో రాసుంది. నూతన సంవత్సరం, క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆమె ఇతరులకు రాసిన లేఖలు కూడా వేలానికి సిద్ధంగా ఉన్నాయి. అమెరికాలోని బెవర్లీ హిల్స్‌లో ఉన్న జులియన్ ఆక్షన్ అనే ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో జూన్ 27న వేలం నిర్వహించనున్నారు. వీటికి భారీ స్పందన రానుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ప్రిన్సెస్ దయానా.. 1996లో చార్లెస్‌తో విడాకులు తీసుకున్నారు. ఆ మరుసటి ఏడాదిలో జరిగిన కారు ప్రమాదంలో ఆమె మృతి చెందారు. 36 ఏళ్ల వయసులోనే ఆమె ప్రాణాలు కోల్పోవడం విషాదకరం.

## పుణె కారు ప్రమాదం..

**దర్యాప్తునకు 100మంది పోలీసులు**



పుణె: మహారాష్ట్రలోని పుణె లో ఓ టీనేజర్ ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ఇద్దరు మృతి చెందిన కేసు లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. విస్తృత స్థాయి దర్యాప్తులో భాగంగా తాజాగా 100 మంది సిబ్బందితో కూడిన డజనుకు పైగా బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ బృందాలు కేసును వివిధ కోణాల నుంచి దర్యాప్తు చేయనున్నాయని పేర్కొన్నారు. "దర్యాప్తును వేగంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి అనేక బృందాలను నియమించాము. ఉన్నతాధికారులతో సహా సుమారు 100 మంది పోలీసులు ఈ కేసును వివిధ కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నారు. కేసు దర్యాప్తునకు 8 -10 మంది సిబ్బందితో మూడు బృందాలు, కేసును డాక్యుమెంటేషన్ చేసేందుకు రెండు బృందాలు, సీసీటీవీ ఫుటేజీ పర్యవేక్షణకు ఒక బృందం, సాంకేతిక విశ్లేషణ కోసం మూడు బృందాలు, క్షేత్రస్థాయి కార్యకలాపాల కోసం అనేక బృందాలను ఏర్పాటు చేశాం" అని అదనపు పోలీసు కమిషనర్ (క్రైమ్) శైలేష్ బాల్కవాడే తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే సరైన లైసెన్స్ లేకుండా కారు నడపడానికి అనుమతించినందుకు బాలుడి తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి కుటుంబ డ్రైవర్‌ను కేసులో ఇరికించడానికి ప్రయత్నించిన నిందితుడి తాతను, బాలుడి రక్త నమూనాలకు బదులుగా తన రక్త నమూనాలను ఇచ్చిన అతడి తల్లిని, దీనికి సహకరించిన ఇద్దరు వైద్యులను, ఓ ఉద్యోగిని, రెండు బార్‌ల యజమానులను పోలీసులు అరెస్టు చేశారు.

## 2024-25లో పంచదార ఉత్పత్తి 30 మి.టన్నులే!



దిల్లీ: ఈ ఏడాది అక్టోబరు నుంచి ప్రారంభమయ్యే 2024-25 సీజన్‌లో, దేశీయంగా పంచదార ఉత్పత్తి 30 మిలియన్ టన్నులకే పరిమితం కావొచ్చని సంబంధిత వర్గాలు అంచనా వేస్తున్నాయి.

చెరకు పంట విస్తీర్ణం, పంచదార ఉత్పత్తిని మదింపు చేశాక.. మన దేశం నుంచి చక్కెర ఎగుమతులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ప్రస్తుత 2023-24 సీజన్‌లో చక్కెర ఉత్పత్తి ఇప్పటి వరకు 31.5 మి.టన్నులుగా నమోదైంది. సెప్టెంబరుతో ముగిసే ఈ సీజన్‌లో ఉత్పత్తి 31.8 మి.టన్నులుగా నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. తమిళనాడు, కర్ణాటకల్లోని పంచదార మిల్లులు ఇప్పటికే చెరకు క్రషింగ్ నిలిపి వేసినందున చక్కెర ఉత్పత్తి పెద్దగా పెరగదని సమాచారం. దీనికి ముందు 2022-23 సీజన్‌లో మన దేశంలో 32.8 మి.టన్నుల పంచదార ఉత్పత్తి అయ్యింది. పరిశ్రమ 1 మిలియన్ టన్నుల పంచదారను ఎగుమతి చేసేందుకు ఒత్తిడి తెస్తున్నా, తక్కువ పంచదార ఉత్పత్తి, ఇథనాల్ ఉత్పత్తికి స్టాక్ అవసరం ఉండటంతో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించనుంది. దేశీయ వినియోగం కోసం పంచదార లభ్యత, ఇథనాల్ ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయం వెలువడొచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఒకవేళ అదనంగా స్టాక్ ఉంటే ఎగుమతులకు అనుమతిస్తారు. ప్రస్తుతం పంచదార ఎగుమతులపై ఎలాంటి పరిమితులు లేవు. జులై తర్వాత పంచదార ఉత్పత్తి పరిస్థితిని సమీక్షించి, వచ్చే ఏడాదికి చెరకు పండించే విస్తీర్ణం అంచనా వేసి ప్రభుత్వం ఎగుమతులపై ఒక నిర్ణయం ప్రకటిస్తుంది. బంగ్లాదేశ్, శ్రీలంక, పశ్చిమాసియా దేశాలకు మన దేశం నుంచి పంచదార ఎగుమతి అవుతుంటుంది



## దక్షిణాఫ్రికాలో మండేలా పార్టీకి చుక్కెదురు!

జోహానెస్‌బర్గ్:

దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా నాయకత్వాన జాతివివక్షను అంతం చేసి 1994లో అధికారంలోకి వచ్చిన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎ.ఎన్.సి.) పార్టీ తాజా ఎన్నికల్లో మెజారిటీ కోల్పోయింది. దీంతో పార్లమెంటుపై ఎ.ఎన్.సి. ఆధిపత్యానికి తెర పడింది. పోలైన ఓట్లలో 99 శాతాన్ని లెక్కించాక ఎ.ఎన్.సి.కి కేవలం 40 శాతం ఓట్లు లభించాయని తేలింది. ఫలితాలు శనివారమే తేటతెల్లమైనా వాటిని ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఎలాచూసినా ఎ.ఎన్.సి.కి వచ్చే ఓట్లు 50 శాతాన్ని మించవు. ఇతర పార్టీలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేయడం తప్పితే ఎ.ఎన్.సి.కి మార్గాంతరం లేదు.

# జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం

## జాబిల్లి ఆవలివైపు ల్యాండ్ అయిన చాంగే-6..!



చైనాకు చెందిన లూనార్‌ల్యాండర్ చాంగే-6 విజయవంతంగా జాబిల్లి ఆవలివైపు ల్యాండ్ అయింది. ఈ విషయాన్ని చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకటించింది. బీజింగ్ కాలమానం ప్రకారం నేటి ఉదయం అయిట్కిన్ బేసిన్ పేరిట ఉన్న ప్రదేశంలో సురక్షితంగా ఉపరితలాన్ని తాకినట్లు పేర్కొంది. ఆ దేశ అంతరిక్ష ప్రయోగాల్లో ఇదొక కీలక ముందడుగు. ఇప్పటి వరకు ప్రయోగించిన వాటిల్లో ఇదే అత్యాధునికమైంది. అక్కడి నమూనాలను సేకరించిన తర్వాత ఇది తిరిగి భూమికి బయల్దేరనుంది. గతంలో 2019లో కూడా చైనా చాంగే-4ను చంద్రుడి ఆవలివైపునకు ప్రయోగించింది. తాజాగా పంపిన ఈ మిషన్‌లో ఆర్బిటర్, ల్యాండర్, అసెండర్, రీఎంట్రీ మాడ్యూల్ అనే నాలుగు రకాల పరికరాలున్నాయి. మే 3వ తేదీ చాంగే-6 నింగికెగిరి.. దాదాపు 53 రోజులపాటు ప్రయాణించి జాబిల్లిని చేరింది. అక్కడ రోబోల సాయంతో తవ్వకాలు జరిపి రెండు కిలోల మట్టిని ఇది భూమిపైకి తీసుకురానుంది. ఇందుకోసం సుమారు 14 గంటల సమయం పట్టనుంది. ఆ తర్వాత అసెండర్ మాడ్యూల్.. చందమామ ఉపరితలం నుంచి పైకి దూసుకెళుతుంది. చంద్రుడి కక్ష్యలోని ఆర్బిటర్‌తో అనుసంధానమవుతుంది. అనంతరం ఈ శాంపిళ్లు ఆర్బిటర్‌లోని రీఎంట్రీ మాడ్యూల్‌లోకి చేరుతాయి. ఆర్బిటర్ భూమి దిశగా పయనాన్ని ఆరంభిస్తుంది. పుడమికి చేరువయ్యాక రీఎంట్రీ మాడ్యూల్.. ఆర్బిటర్ నుంచి విడిపోతుంది. భూ వాతావరణంలోకి ప్రవేశిస్తుంది. చైనాలోని ఇన్నర్ మంగోలియా అటానమస్ ప్రాంతంలో రీ ఎంట్రీ మాడ్యూల్ దిగుతుంది. చాంగే-6తో కమ్యూనికేషన్లు సాగించడానికి ప్రత్యేక ఉపగ్రహాన్ని చంద్రుడి కక్ష్యలోకి చైనా ఇప్పటికే పంపింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో 2030న అక్కడికి వ్యోమగాములను పంపేందుకు యత్నాలను వేగవంతం చేయనుంది. చంద్రుడికి సంబంధించి మనకు ఎప్పుడూ కనిపించే ఇవతలి భాగం నుంచి చైనా ఇప్పటికే నమూనాలను సేకరించి, భూమికి తీసుకొచ్చింది. అవతలి భాగం నుంచి వీటిని తీసుకురావడం చాలా సంక్లిష్ట ప్రక్రియ. ఉపరితలం ఎగుడుదిగుడుగా ఉంటుంది. తాజా యాత్ర ద్వారా అక్కడి వాతావరణంతోపాటు శిలలు, ధూళిలోని పదార్థాల గురించి కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు. చంద్రుడి రెండు ప్రాంతాలు పూర్తిగా భిన్నమని రిమోట్ సెన్సింగ్ పరిశీలనల్లో వెల్లడైంది. ఇవతలి భాగం ఒకింత చదునుగా ఉంటుంది. అవతలి ప్రాంతం అంతరిక్ష శిలలు ఢీ కొట్టడం వల్ల ఏర్పడిన బిలాలతో నిండిపోయి ఉంటుంది. చంద్రుడి ఉపరితల మందం కూడా రెండు భాగాల్లో భిన్న రీతుల్లో ఉన్నట్లు వెల్లడైంది.

## మారుతీ డ్రీమ్ సిరీస్ మోడళ్లు వస్తున్నాయ్

MARUTI SUZUKI

దిల్లీ:

చిన్న కార్ల విభాగాన్ని బలోపేతం చేసేందుకు ఆల్టో కే10, ఎస్‌ప్రెసో, సెలెరియోల్లో పరిమిత శ్రేణి (లిమిటెడ్ ఎడిషన్స్) రకం మోడళ్లను విడుదల చేసేందుకు మారుతీ సుజుకీ సిద్ధమైంది. ఈ నెల 4న వీటిని విపణిలోకి తీసుకురాబోతోంది. డ్రీమ్ సిరీస్ ఎడిషన్ పేరుతో 3 మోడళ్లను రూ.4.99 లక్షల (ఎక్స్‌షోరూమ్) ధరకు అందించనున్నట్లు వెల్లడించింది. జూన్‌లోనే ఈ కొత్త పరిమిత ఎడిషన్ల విక్రయం ఉంటుంది. శనివారం నుంచే బుకింగ్‌లు ప్రారంభమయ్యాయని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం ఆల్టో కే10 రూ.3.99 లక్షలు, ఎస్ ప్రెసో రూ.4.26 లక్షలు, సెలెరియో రూ.5.36 లక్షల ప్రారంభ ధరతో విపణిలో లభ్యమవు తున్నాయి. ఏజీఎస్ వాహనాలపై రూ.5,000 ధర తగ్గింపు: ఆటో గేర్ షిఫ్ట్ (ఏజీఎస్) వాహనాలపై రూ.5,000 ధర తగ్గిస్తున్నట్లు మారుతీ పేర్కొంది. శనివారం నుంచే అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. తగ్గింపు ప్రకటించిన ఏజీఎస్ వేరియంట్ వాహనాల్లో ఆల్టో కే10, ఎస్ ప్రెసో, సెలెరియో, వ్యాగన్‌ఆర్, స్విఫ్ట్, డిజైర్, బాలెనో, ఫ్రాంక్స్, ఇగ్నిస్ ఉన్నాయి.

# రూ.72 తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర



హైదరాబాద్: వాణిజ్య అవసరాలకు వినియోగించే 19 కిలోల గ్యాస్ సిలిండరు ధరను ఈ నెల 1 నుంచి రూ.72 మేర తగ్గించినట్లు చమురు మార్కెటింగ్ సంస్థలు తెలిపాయి. దీంతో హైదరాబాద్ మార్కెట్లో ప్రస్తుతం రూ.1975.50 ఉన్న ఈ సిలిండర్ ధర రూ.1903.50కి చేరింది. గృహావసరాలకు వాడే 14.2 కిలోల వంట గ్యాస్ ధరను రూ.803 వద్దే ఉంచారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడంతో దేశయ చమురు సంస్థలు విమాన ఇంధన (ఏటీఎఫ్) ధరను 6.5 శాతం తగ్గించాయి. దీంతో దిల్లీలో కిలో లీటరు (1,000 లీటర్లు) ధర రూ.6,673.87 తగ్గి, రూ.94,969.01కి చేరింది. ముంబయిలో కిలో లీటరు ధర రూ.95,173.70 నుంచి రూ.88,834.27గా మారింది.

# జిల్లా సమగ్ర అభివృద్దే ప్రధాన లక్ష్యం

## సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక కృషి..

ప్రజల జీవన ప్రమాణాలు
మరింత మెరుగుపరుస్తాం..
ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో
మెరుగైన వైద్య సేవలు, సాధారణ ప్రసవాలు..
పెరిగేలా ప్రత్యేక ప్రణాళిక..
ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు..
మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం..
పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు..
అంగన్వాడీలను మరింత బలోపేతం చేస్తాం..
రైతులు అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సాహం..
ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు అందిస్తున్నాం..
అందుబాటులో సరిపడా విత్తనాలు. .
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం..
కలెక్టరెట్లో ఘనంగా వేడుకలు.
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..







**కరీంనగర్ బ్యూరో, జూన్ 02 (జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అందరి సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. తెలంగాణ సాధించిన ఘనతను నలదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు నివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని తెలిపారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాగునీటి, విద్యుత్ సరఫరా, టాయిలెట్స్ నిర్మాణం, తదితర పనులు చేపట్టామని పేర్కొన్నారు. పాఠశాలల పునః ప్రారంభంలోపే పనులన్నింటినీ పూర్తిచేసి సర్వంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. జూన్ 3 నుంచి ప్రారంభం కానున్న బడిబాట కార్యక్రమం ద్వారా బడీడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించేందుకు, నూటికి నూరు శాతం హాజరు పెంచడానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ఏడవ స్థానంలో నిలిచిందని, 96.65 ఉత్తీర్ణత శాతం ఫలితాలు సాధించామని గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో 1.65 శాతం ఉత్తీర్ణత పెరిగిందని వివరించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఐదవ స్థానం, సెకండ్ ఇయర్ ఫలితాల్లో నాలుగో స్థానం సాధించామని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నామని వివరించారు. వివిధ రకాల పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ సెంటర్ల ద్వారా ప్రత్యేక నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కింద వైద్య సదుపాయాన్ని రూ .10 లక్షల వరకు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. మే 31 నాటికి జిల్లాలో 5909 మంది చికిత్స పొందగా 9,258 వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఖర్చులతో నెట్వర్క్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించామని వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, సాధారణ ప్రసవాలు పెరిగేలా ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. ఈ సంవత్సరానికి గానూ ప్రభుత్వాసుపత్రుల్లో 8910 ప్రసవాలు జరిగాయని జిల్లాలో శిశు, మాతృ మరణాల నిష్పత్తి గణనీయంగా తగ్గిందని వివరించారు. జిల్లాలో అంగన్వాడీలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని 777 అంగన్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లోపు 57,075 మంది చిన్నారులు, 4211 మంది గర్భిణీలు, 4812 మంది బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే 31, 507 మంది పిల్లలకు ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నామని వివరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందేలా నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు. ప్రతి పంట కాలానికి ఎకరానికి 5000 చొప్పున సర్కారు పెట్టుబడి సాయం అందిస్తున్నదని, జిల్లాలో ఈ యాసంగి సీజన్లో 2.03,096 మంది రైతులకు 182 కోట్ల 12 లక్షల ఐదువేలను పంట పెట్టుబడి సహాయంగా అందించామని వివరించారు. జిల్లాలో రైతులకు సరిపడా విత్తనాలు సరఫరా చేస్తున్నామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ బృందాలతో నిరంతరం తనిఖీలు చేయిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించేలా అత్యాధునిక పద్ధతులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాలో 2023-24సంవత్సరానికి సంబంధించి వానకాలం, యాసంగి సీజన్లో 4 లక్షల 86వేల 603 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 45 వేల మంది రైతుల నుంచి కొనుగోలు చేశామని తెలిపారు. ఇందుకు గానూ రూ. 1071 కోట్లను రైతులకు ఆన్ లైన్ ద్వారా నేరుగా చెల్లించామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రతి పట్టణం, గ్రామం పచ్చదనంతో ఉండే లక్ష్యంతో 2023-24 సంవత్సరానికి గానూ 43.18 లక్షల మొక్కలు నాటామని వివరించారు. జీవితంలో ఏ ఆధారం లేని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, బీడి కార్మికులు, బోదకాలు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో పాటు మొత్తం 1,39,061 మంది లబ్దిదారులకు ప్రతి నెలా రూ.29 కోట్ల 35 లక్షల విలువైన నగదును పింఛన్ల కింద క్రమం తప్పకుండా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 22.16 లక్షల పనిదినాల లక్ష్యానికి గానూ 28.65 లక్షల పనిదినాలను కల్పించామని ఇందుకు గానూ 59 కోట్ల79 లక్షలను ఖర్చు చేశామని వివరించారు. జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను అందరి సహకారంతో ప్రశాంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. మహిళల కోలాట నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కె.మహేశ్వర్, మేయర్ వై సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ సీఎంకు 'కోలేటి' శుభాకాంక్షలు..

**గోదావరిఖని, జూన్ 2, (జనంసాక్షి) :**
హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలో భాగంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావుకు శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా మాజీ మంత్రి కేటీఆర్ను కూడా కలిశారు.

## ఎన్టీపీసీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావదినోత్సవం..



**గోదావరిఖని, జూన్ 2, (జనంసాక్షి) :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2వ తేదీన ఎన్టీపీసీ-రామగుండం..తెలంగాణాలో జ్యోతి ఫంక్షన్ హాల్ పీటీఎస్లో జరిపారు. ముఖ్యఅతిథి, (ఆర్అండ్టీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్పాండు జెండా ఎగురవేసిన తరువాత జాతీయ గీతం.. తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో భాగ స్వామిగా ఉందన్నారు.బాబర్సలీంపాషా,సెంట్రల్ ఎన్బిసి సభ్యుడు, ఆల్ జీఎంలు, హెచ్ఓహెచ్ఆర్, యూనియన్, అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పట్టణ కాంగ్రెస్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**గోదావరిఖని, జూన్ 2, (జనంసాక్షి) :**
పారిశ్రామిక ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా తెలంగాణ పోరాట అమరవీరులకు మౌనం పాటించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పిసిసి సెక్రటరీ కాల్వ లింగస్వామి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరయ్యారు.కాల్వ లింగస్వామి చేతులమీదుగా జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల సామూహిక స్వప్నం..సుదీర్ఘ ఆకాంక్ష..సబ్బండ జాతుల సమిష్టి ధ్యేయం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అనేక రూపాల్లో కొనసాగిందన్నారు.తెలంగాణ ఆకాంక్ష సోనియాగాంధీ వల్లనే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు అవసరమైన రాజకీయ ప్రక్రియను అంకురార్పణ చేసి అంచలంచెలుగా ఒక్కొక్క చిక్కుముడిని విప్పుకుంటూ జాతీయస్థాయిలో అనేక సైద్ధంతిక..భావ సారూప్యం లేని పార్టీల మధ్య విశృత అంగీకారం కుదిర్చి..తెలంగాణ సాధించి పెట్టారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారా రాజకీయ నష్టం జరిగినా సరే చిరునవ్వుతో ఎదుర్కొని చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించిన ఒకేఒక్క దీశాలి సోనియమ్మ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ముస్తఫా, గట్ల రమేష్, కొలిపాక సుజాత మల్లయ్య, దీటి బాలరాజ్, దూళికట్ట సతీష్, యాకుబ్, అనుమ సత్యనారాయణ, కీర్తి నాగరాజు, మారెంగుల రమేష్, పీక అరుణ్, మీసాల సతీష్, రఘుపతి, ఆదేపు రవి, దశరథం, బాబుమియా, దాసరి విజయ్, మెంటం ఉదయ్, కుంటసది, బాబు, గడ్డం శీను, వరలక్ష్మి, మోహిద్ సన్నీ, శాస్త్రి, మధుకర్, అంజయ్య, రాజకుమార్, వెంకటరమణ మల్లేష్ యాదవ్ బంధం భూషణ్ గౌడ్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలీసు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జిల్లా ప్రజలకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల్ బ్యూరో, జూన్ 2, (జనంసాక్షి):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ జాతీయ జండా ను ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలలో భరోసా కల్పిస్తూ స్నేహపూర్వక పోలీసుగా చేస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తునామని అన్నారు. అధికారులు మరియు సిబ్బంది మరింత బాధ్యతతో పని చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవల ను బాధ్యతతో అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్,డీఎస్పీ రవీంద్ర కుమార్, ఆర్ ఐ లు జానీమియా , రామకృష్ణ పోలిసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎందరో వీరుల త్యాగాల ఫలితం..

## కలెక్టర్ అనురాగ్ జయంతి

### అమరవీరుల స్థూపం వద్ద నివాళులు, ఘనంగా ఉత్సవాలు..





**రాజన్న సిరిసిల్ల బ్యూరో , జూన్ 2, (జనంసాక్షి):**
ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా రాష్ట్రం సిద్ధించిందని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆది వారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ అనురాగ్ జయంతి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పది వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బాగా పనిచేసి విజయవంతముగా పూర్తి చేసిన ఉద్యోగులు, అధికారులు, పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందిస్తూ, ఇదే స్ఫూర్తినీ భవిష్యత్ లో కొనసాగిస్తూ మన రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం అందిస్తున్న ప్రింట్%డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్పర్సన్ న్యాలకొండ అరుణ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈవో ఉమా రాణి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు నగరంలో పలుచోట్ల తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, జూన్ 02 (జనం సాక్షి) :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు నగరంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించబడ్డాయి. మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే , కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన గావించినారు. అనంతరం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి లతో పాటు పలువురు నాయకులతో కలిసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1969 నాటి నుండి తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో పాల్గొని తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరంగా భావిస్తున్నానని ఎంతోమంది విద్యార్థుల ఉద్యమకారుల పోరాటంతో బలిదానాలతో తల్లి సోనియా గాంధీ ప్రత్యేక చొరవతో తెచ్చుకున్న తెలంగాణలో గత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ తో ఉన్న ఈ తెలంగాణను అప్పులపాలు చేసిన విషయం, అభివృద్ధి పేరుతో స్కాములకు అవినీతికి పాల్పడిన విషయాలను తెలంగాణ ప్రజలు గమనించి, ఆ దుర్మార్గ కేసీఆర్ ప్రభుత్వం నుండి విముక్తి కోరుకున్న తెలంగాణ ప్రజలు, స్వరాష్ట్రంలో తాము కన్న కలలను సాకారం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సరైన పరిపాలన అందిస్తుందని విశ్వసించి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించినారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన పట్ల నేడు ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలియజేస్తూ ఈ సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ మరొకసారి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మజ్జిగ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, చెర్ల పద్మ,పులి ఆంజనేయులు గౌడ్, రహమత్ హుస్సేన్, బానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, ముస్తాక్ అహ్మద్, ఎస్ ఏ మోసిన్, మాచర్ల ప్రసాద్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, గంట కళ్యాణి శ్రీనివాస్, భూమా గౌడ్, బొబ్బిలి విక్టర్, వెన్న రాజమల్లయ్య, కల్వల రామచందర్ , ముల్కల ప్రవీణ్ ,కొత్తకొండ శంకర్, కర్ర రాజశేఖర్, మామిడి అనిల్ కుమార్, కాడి శంకర్, జి డి రమేష్, దీకొండ శేఖర్, పడిశెట్టి భూమయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీకి 'ఐసీసీ అవార్డు'..జోష్ రెండింతలయ్యేనా?



టీ20 వరల్డ్ కప్ కోసం అమెరికా చేరుకున్న భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఐసీసీ అవార్డు అందుకున్నాడు. ఆదివారం ఐసీసీ అధికారులు విరాట్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డును అప్పజెప్పారు. గత ఏడాది సంచలన బ్యాటింగ్‌తో అలరించినందుకు కోహ్లీ.. 'వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ 2023' అవార్డుకు ఎంపికయ్యాడు. వరల్డ్ కప్ సందర్భంగా ఆ ట్రోఫీని అందుకున్న కోహ్లీ మస్త్ ఖుషీ అయ్యాడు. ఆ ట్రోఫీని చేతుల్లోకి తీసుకొని 'దేవుడు ప్లాన్ చేసిన బేబీ' అని అన్నాడు. అంతేకాదు ఐసీసీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో 'వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్ 2023 ట్రోఫీని సైతం విరాట్ నెత్తిన పెట్టుకొని కనిపించాడు. టీమిండియా 2023కు గానూ ఓడీఐ టీమ్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. అందుకని వరల్డ్ కప్ కోసం న్యూయార్క్ చేరుకున్న భారత ఆటగాళ్లకు ఐసీసీ ఈ టోపీలతో స్వాగతం పలికిన విషయం తెలిసిందే. ప్రపంచ క్రికెట్‌లో గొప్ప ఆటగాడైన కోహ్లీ కెరీర్‌లో చివరి టీ20 వరల్డ్ కప్ ఆడనున్నాడు. ఫిట్‌నెస్ పరంగా చూస్తే.. మరో రెండేళ్లు ఆడగల సత్తా ఉన్నా.. కుర్రాళ్లు దూసుకొస్తున్నారు. దాంతో, విరాట్ ఇక వన్డే, టెస్టు ఆటగాడిగానే కొనసాగే చాన్స్ ఉంది. దాంతో, ఈసారి టీమిండియాకు ఐసీసీ ట్రోఫీ కట్టబెట్టాలనే కసితో ఉన్నాడీ ఛేజ్ మాస్టర్. ప్రతి ఫార్మాట్‌లో దంచికొట్టే విరాట్ ఐసీసీ టోర్నీ అంటే చాలు పరుగుల వరద పారిస్తుంటాడు. ఆస్ట్రేలియా గడ్డపై 2022లో జరిగిన వరల్డ్ కప్‌లో సైతం విరాట్ విశ్వరూపం చూపించాడు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అయితే సంచలన బ్యాటింగ్‌తో అలరించాడు. ఒకదశలో ఓటమి అంచున నిలిచిన జట్టును అజేయ అర్ధశతకంతో అద్భుత విజయాన్ని అందించాడు. ఆ తర్వాత ఐపీఎల్ 16వ సీజన్‌లోనూ జోరు చూపిన విరాట్.. నిరుడు ఆసియా కప్, వన్డే ప్రపంచ కప్ టోర్నీలో రికార్డు సెంచరీలతో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం కోహ్లీ వన్డేల్లో 50 శతకాలతో అత్యధిక సెంచరీల వీరుడుగా ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. వరల్డ్ కప్ వేళ ఐసీసీ అవార్డుతో కోహ్లీ జోష్ రెండింతలవ్వడం ఖాయమని అభిమానులు అనుకుంటున్నారు.

## సెమీస్‌లో పోరాడినా..!గాయత్రి, ట్రెసా జోడీ ఓటమి

**సింగపూర్ జూన్ 02 (జనం సాక్షి)**



సింగపూర్ ఓపెన్‌లో సంచలన విజయాలు నమోదు చేసి అందరి దృష్టిని ఆకర్షించిన భారత యువ జోడీ పుల్లెల గాయత్రి, ట్రెసా జాలి సెమీఫైనల్లో పోరాడి ఓడారు. వరల్డ్ నం.2, వరల్డ్ నం.6 దక్షిణ కొరియా షట్లర్లపై అద్భుత విజయాలు సాధించిన గాయత్రి, ట్రెసా మెరుపు ప్రయాణం సెమీస్‌లోనే ముగిసింది. వరల్డ్ నం.4 జపాన్ షట్లర్ల చేతిలో 21-23, 11-21తో పరాజయం పాలయ్యారు. 47 నిమిషాల్లోనే ముగిసిన సెమీస్‌లో తొలి గేమ్ హెూరాహెూరీగా సాగింది. 16-16, 20-20, 21-21 వరకు గట్టి పోటి ఇచ్చిన గాయత్రి, ట్రెసాలు ఆఖర్లో తడబడ్డారు. రెండో గేమ్‌లో జపాన్ జోడీ అలవోకగా నెగ్గింది.

# తొలిసారి ఐసీసీ ఈవెంట్‌కు అమెరికా ఆతిథ్యం

## మెగా ఈవెంట్ హంగామా కనిపించని వైనం

ఐసీసీ టీ20 ప్రపంచకప్. ఆధునిక క్రికెట్‌లో అభిమానులకు అతిపెద్ద పండుగ. పొట్టి కప్పు పోరు ఎక్కడ జరిగినా హంగామా మామూలుగా ఉండదు. స్టార్ క్రికెటర్లకు స్వాగతం పలుకుతూ ఎయిర్‌పోర్ట్‌లో అభిమానుల కేరింతలు, క్యాబ్ డ్రైవర్ల నుంచి ఎక్కడ చూసినా కప్పు ఎవరు నెగ్గుతారనే చర్చ, ఆతిథ్య నగరాల్లో భారీ స్థాయిలో హెూర్డింగులు, టికెట్ల సోల్డ్‌అవుట్ గోల. కానీ ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికాలో ఇదేమీ కనిపించటం లేదు. అమెరికాలో టీ20 ప్రపంచకప్ జరుగుతుందని ప్రపంచానికి తెలుసు.. కానీ అమెరికాకు ఆ సంగతి తెలియదేమో అనే పరిస్థితి!. కమర్షియల్ సొబగులు దిద్దుకున్న క్రికెట్.. ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద స్పోర్ట్స్ మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. ఆదాయం అన్వేషణలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ చుట్టూ తిరుగుతున్న ఐసీసీ.. భవిష్యత్‌లో అమెరికాను అతి పెద్ద ఆదాయ వనరుగా మార్చుకునే ఆలోచనలో ఉంది. అందుకే, అమెరికాలో క్రికెట్‌కు పెద్దగా క్రేజ్ లేకపోయినా ఏకంగా టీ20 ప్రపంచకప్‌నే అక్కడ నిర్వహిస్తోంది. అమెరికాలో ప్రతి క్రీడ కమర్షియల్ రూపంలో అత్యంత విజయంతం అయ్యాయి! ఆ జాబితాలోకి క్రికెట్ ఏనాడైనా చేరుతుందనే నమ్మకంతో అమెరికాలో పునాది వేసేందుకు ఐసీసీ తీవ్రంగా శ్రమపడుతోంది. క్రికెటను కమర్షియల్‌గా మరింత ముందుకు తీసుకెళ్లేందుకే అమెరికాలో మెగా ఈవెంట్ ప్లాన్ చేసిన ఐసీసీ.. టికెట్ల ధరల అంశంలో వెనక్కి ఎలా తగ్గుతుంది?. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ క్రేజ్‌ను వంద శాతం సొమ్ముచేసుకునేందుకు ఐసీసీ రంగం సిద్ధం చేసింది.




### కొత్త చాంపియన్‌ను చూస్తామా?

ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఇప్పటివరకు ఎనిమిది ఎడిషన్లు జరిగింది. ఆరు జట్లు ఇప్పటివరకు పొట్టి ప్రపంచకప్‌ను అందుకున్నాయి. అందులో రెండు జట్లు రెండేసి సార్లు విజేతలుగా నిలిచాయి. తొలిసారి 20 జట్లు పోటీ పడుతున్నా.. టైటిల్ వేట ప్రధానంగా ఎనిమిది జట్లు నడుమే సాగనుంది. భారత్ (2007), పాకిస్థాన్ (2009), ఇంగ్లాండ్ (2010), వెస్టిండీస్ (2012), శ్రీలంక (2014), వెస్టిండీస్ (2016), ఆస్ట్రేలియా (2021), ఇంగ్లాండ్ (2022) ఇప్పటివరకు జరిగిన టీ20 ప్రపంచకప్‌లలో చాంపియన్లుగా నిలిచాయి. భారత్ సహా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లు ఈసారి సెమీఫైనల్ ఫేవరేట్లుగా నిలిచాయి. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా సహా బంగ్లాదేశ్ తొలిసారి టైటిల్ అందు కోవాలని ఆరాటపడుతు న్నాయి. రెండు అంచెల్లో గ్రూప్ దశ మ్యాచుల అనంతరం సెమీఫైనల్స్ బెర్త్ ఖరారు కాను న్నాయి. దీంతో సహజంగానే బలమైన జట్లే నాకౌట్‌కు చేరుకుంటాయి. సంచలన విజయా లతో ముందుకెళ్లే అవకాశాలు అతి స్వల్పం.

### కొత్త రూల్స్ గురూ

వైట్‌బాల్ క్రికెట్‌లో నూతన నిబంధనలు జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. నేడు ఆరంభం కానున్న టీ20 ప్రపంచకప్‌లో కొత్త రూల్స్ అమలు చేస్తారు. ఐసీసీ రూల్స్ ప్రకారం స్టాప్‌క్లాక్‌ను ఏర్పాటు చేస్తారు. ప్రతి ఇన్నింగ్స్ 90 నిమిషాల్లో ముగియాలి. ప్రతి రెండు ఓవర్ల నడుమ వ్యవధి 60 సెకండ్లు మించరాదు. ఒకవేళ మ్యాచ్‌లో ఓవర్ల మధ్య విరామం 60 సెకండ్ల కంటే ఎక్కువగా ఉంటే తొలి రెండు సార్లు అంపైర్ హెచ్చరిక జారీ చేస్తాడు. మూడోసారీ అదే ఆలస్యం జరిగితే ఫీల్డింగ్ జట్టుకు ఐదు పరుగుల జరిమానా విధిస్తాడు. 90 నిమిషాల సమయం మించిపోతే ఆఖరు ఓవర్‌కు బౌండరీ లైన్ వద్ద ఓ ఫీల్డర్ కుదింపు, మ్యాచ్ ఫీజులో కోత యథాతథంగా కొనసాగుతాయి.

### మన రికార్డు పేలవం!

కరీబియన్ గడ్డపై ఇది మూడో ఐసీసీ మెన్స్ ఈవెంట్. 2007 వన్డే వరల్డ్‌కప్, 2010 టీ20 వరల్డ్‌కప్‌కు వెస్టిండీస్ ఆతిథ్యం ఇచ్చింది. కానీ ఈ రెండు టోర్నీల్లోనూ టీమ్ ఇండియా అత్యంత దారుణ ప్రదర్శన కనబరిచింది. 2007 వన్డే వరల్డ్‌కప్‌లో కనీసం గ్రూప్ దశ దాటి సూపర్8కు చేరుకోలేదు. బంగ్లాదేశ్, శ్రీలంక చేతిలో ఓటమిపాలై.. బర్ముడాపై ఊరట విజయం సాధించి టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2010 టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ దశ దాటి సూపర్8కు చేరుకున్నా.. ఆ గండం గట్టెక్కలేదు. సూపర్8లో ఆస్ట్రేలియా, శ్రీలంక, వెస్టిండీస్ చేతిలో భారత్ పరాజయాలు చవిచూసింది. ఒక్క విజయం సాధించకుండానే ఇంటిముఖ పట్టింది. ఇప్పుడు మరోసారి కరీబియన్ గడ్డ వేదికగా భారత్ ఐసీసీ టైటిల్ వేటకు వెళ్లింది. ఈసారి కథ మారుతుందా? మళ్లీ భారీ అంచనాలు బోల్తా కొట్టిస్తాయా? ఆసక్తికరం

# అమరుల త్యాగఫలమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం



- **మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**
- **మక్తల్‌లో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**మక్తల్, జూన్ 2 (జనం సాక్షి)**

అమరవీరుల త్యాగఫలం వల్లె ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగిందని అన్నారు.ఆ ఆకాంక్షలు కూడా త్వరలోనే నెరవేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏ ఆకాంక్షల మేరకైతే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకు న్నామో ఆ ఆకాంక్షలను గత పాలకులు విస్మరించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆకాంక్షలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో నెరవేర్చడం జరుగుతుంని అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం (పదేళ్ల పండగ)సందర్భంగా మక్తల్ పట్టణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ వద్ద ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వై.భాగ్యలక్ష్మి రెడ్డి,పోలీస్ సర్కిల్ వద్ద సిఐ చంద్రశేఖర్,మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్ ,మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అధ్యక్షురాలు పసుపుల వనజదత్తు , తహసిల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సువర్ణ రాజ్ ,మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద కార్యదర్శి జాతీయ పతాకాలను ఎగురవేశారు. అదేవిధంగా అన్ని పాఠశాలల వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు రైతు పొలాలకు నీళ్లు అందించడంలో విఫలమయ్యారని అన్నారు. నియామకాల విషయంలో నిరుద్యోగ యువతను పూర్తిగా వంచించారని తమ కుటుంబంలో మాత్రం ప్రతి ఒక్కరికి పదవులు దక్కించుకున్నారని ధ్వజమెత్తారు. నిధుల విషయంలోనూ పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్లకు పడగలెత్తారని అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి వెనకకు నెట్టివేయబడిందని అన్నారు అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాపాలన కోరుకున్నారని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భువనేశ్వర్ రావు,ఎంపిడిఓ గోవింద్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ, జగ్గలి రాములు, మొగులప్ప ,మాజీ ఎంపిపి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి .నరసింహ గౌడ్,మాజీ జెడ్పీటిసి జి.లక్ష్మారెడ్డి, భాజపా నాయకులు బాల్చేడ్ మల్లికార్జున్, బి.రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బోయరవి కుమార్, బి.గణేష్ కుమార్, కట్ట సురేష్ కుమార్ గుప్తా, కోళ్ళ వెంకటేష్,గోలపల్లి నారాయణ,అమరేందర్ రెడ్డి, కావలి తాయప్ప ,వల్లంపల్లి లక్ష్మణ్, కావలి ఆంజనేయులు, శంషోద్దీన్, కట్ట వెంకటేష్, మందుల నరేందర్, బిఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి, అన్వర్ హుస్సేన్,బిజెపి నాయకులు జి.బలరాం రెడ్డి, తెదేపా నాయకులు మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో మహబూబ్ నగర్‌లో నాదే గెలుపు

- **తెలంగాణలో 10 నుండి 12 సీట్లు గెలుస్తాం**
- **మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ధీమా**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



మహబూబ్ నగర్‌లో భారీ మెజారిటితో తాను గెలువబతున్నాని మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ధీమా వ్యక్తం చేసారు. మహబూబ్ నగర్ జాలీ హిల్స్ లో ఆదివారం పార్లమెంట్ ఇంచార్జి దోకురు పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలపై కౌంటింగ్‌లో పాల్గొనే ఏజెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల వరీగా పోలింగ్ సరళి ఫలితాలపై చర్చించారు. ఈ సమావేశంలో డీకే అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో 10 నుండి 12 స్థానాలు బిజెపి గెలవబోతుందని అందులో మహబూబ్ నగర్ ఉండబోతుందన్నారు. దేశంలో బిజెపికి 400 సీట్లు గెలిచి మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కాబోతున్నారని అన్నారు. కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుండి చివరి ఓటు లెక్కింపు వరకు ఏజెంట్లు అలెర్ట్‌గా ఉండాలని, బాధ వచ్చిన సంతోషం వచ్చినా టేబుల్ నుంచి పక్కకు రావద్దని, అధికార కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసే అవకాశం ఉందని, కాబట్టి ప్రతి ఒక్క ఏజెంటు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. సోమవారం సాయంత్రంలోగా అందరు ఏజెంట్లు మహబూబ్ నగర్‌కు చేరుకోవాలన్నారు. ఏజెంట్లుతో ఇంచార్జులు ఎప్పటికప్పుడు కో ఆర్డినేట్ చేసుకోవాలని ఆమె కోరారు. ఫలితాల తర్వాత క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అన్ని స్థాయిలలో పోటీలో ఉండాలని , వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బిజెపి సైన్యాన్ని సిద్ధం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ కె వివిఎస్ రాజు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగు రావు నామాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, రతంగా పాండు రంగారెడ్డి, బి .కొండయ్య, సుదర్శన్ రెడ్డి ,అనంతరెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసరెడ్డి ,పగడాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిలి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయశ్రీ, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 'పంగల్' పంచ్ అదుర్స్..ఒలింపిక్ పతకం గెలుస్తాడా..?



భారత యువ బాక్సర్ అమిత్ పంగల్ విశ్వ వేదికపై తన పంచ్ పవర్ చూపించాడు. కీలక పోరులో చైనా బాక్సర్‌ను చిత్తుగా ఓడించి 51 కిలోల విభాగంలో ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు ఖాయం చేసుకున్నాడు. భారత యువ బాక్సర్ అమిత్ పంగల్ విశ్వ వేదికపై తన పంచ్ పవర్ చూపించాడు. కీలక పోరులో చైనా బాక్సర్‌ను చిత్తుగా ఓడించి 51 కిలోల విభాగంలో ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు ఖాయం చేసుకున్నాడు. తద్వారా భారత్ నుంచి విశ్వక్రీడలకు అర్హత సాధించిన ఐదో బాక్సర్‌గా పంగల్ రికార్డు నెలకొల్పాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయర్స్ క్వార్టర్స్‌లో అమిత్ రెచ్చిపోయాడు. చైనాకు చెందిన లూ చౌంగ్‌పై పంచ్‌ల వర్షం కురిపించి 5-0తో గెలుపొంది సెమీస్‌కు దూసుకెళ్లాడు. దాంతో, నిశాత్ దేవ్ తర్వాత ఒలింపిక్స్ బెర్తు ఖాయం చేసుకున్న రెండో పురుష బాక్సర్‌గా అమిత్ నిలిచాడు.రెండు రోజుల క్రితమే యువకెరటం నిషాంత్ దేవ్ ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు సాధించాడు. 71 కిలోల విభాగంలో విశ్వ క్రీడలకు అర్హత సాధించాడు. వరల్డ్ బాక్సింగ్ క్వాలిఫయర్స్‌లో నిషాంత్.. మొల్డోవా బాక్సర్ వెసిలే సెబొటరీకి ముచ్చెమటలు పట్టించాడు. మ్యాచ్ ఆసాంతం పంచ్‌ల వర్షం కురిపించిన నిశాంత్ 5-0తో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లాడు. తద్వారా ఒలింపిక్స్ బెర్తు ఖాయం చేసకున్నాడు

## తెలంగాణ ఉద్యమంలో టీఎన్జీవోల పాత్ర కీలకం



**టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**ఖమ్మం జూన్ 02 (జనం సాక్షి)**

రాష్ట్ర అవతరణ ఉత్సవాల వేడుకలను టీఎన్జీవో ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. టిఎన్జీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆర్ వివిఎస్ సాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎందరో త్యాగజనుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రానికి సాధించుకున్నామని గుర్తు చేశారు. స్వరాష్ట్రం కోసం ఎంతోమంది అమరులు ప్రాణత్యాగాలు చేస్తేనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిం దని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో టీఎన్జీవోల పాత్ర కీలకమైనదని, నీళ్లు, నిధులు, నియామకాలను ఆనాడు సమైక్య పాలకుల నిరంకుశ వైఖరికి నిరసిస్తూ ఉద్యోగాల్లో జరుగుతున్నటువంటి అణిచివే తను ప్రశ్నిస్తూ ఉద్యమ శంఖారావం పూరించి సకలజనుల సమ్మె రూపంలో టీఎన్జీవో సంఘం ఉద్యమ బాట ఎగరవేసిందని ఈ సందర్భంగా ఆర్విఎస్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జివెస్ ప్రసాద్, టీఎన్జీవో అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు ఎండి మజీద్, కూరపాటి శ్రీను, నగర అధ్యక్షులు నాగుల్ మీరా, కార్యదర్శి కట్ట నవీన్, ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు శాబాష్ జ్యోతి, వైరా అధ్యక్షురాలు నాగ శివ స్వప్న, పబ్లిసిటీ సెక్రటరీ వై శ్రీనివాసరావు, కల్లూరు అధ్యక్షులు సవర్జెన్ పాల్, మెడికల్ ఫోరం అధ్యక్షులు బుద్ధ రామకృష్ణ, సుధాకర్, సత్యనారాయణ, ఎండి యూసఫ్, నగేష్, జిలాని, షకీలా అహ్మద్ రెహమాన్, జ్వాలా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సారాయికి ఉపయోగించే 648 కిలోల బెల్లం స్వాధీనం

- **ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**
- **ఎక్సైజ్ సీఐ బాల గంగాదర్**

**తాండూరు జూన్ 2(జనం సాక్షి)**



నాటు సారాయికి ఉపయోగించే 648 కిలోల బెల్లం స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ బాల గంగాదర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ సీఐ బాల గంగాదర్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి డిప్యూటీ కమీషనర్, వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ ఆధికారి ఆదేశాల మేరకు శనివారం తాండూరు ఎక్సైజ్ సీఐ బాల గంగాదర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పెద్దేముల్ మండలం మదనంతా పూర్ తాండాలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో నేనావత్ శంకర్ అనే వ్యక్తి వద్ద 2 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. తయారికి సరుకు ఎలా వస్తుందని విచారించగా తాండూరులోని జై భవాని ఎంటర్ ప్రైజెస్ షాపు యజమాని గురు రమేష్ వద్ద తీసుకవస్తున్నట్లు గుర్తించారు. దీంతో తాండూరులోని గురు రమేష్ షాపులో తనిఖీలు నిర్వహించారు. అక్కడ 648 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ బాల గంగాదర్ తెలిపారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ సబ్ ఇనుస్పెక్టర్లు మహమ్మద్ నిజాముద్దీన్, రవికుమార్. సిబ్బంది రాజేందర్, భీమయ్య, మహమ్మద్ సుల్తాన్, మహేష్‌లు పాల్గొన్నారు.



## టిఎన్జీఓ భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, జూన్ 02 (జనం సాక్షి):**

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని మంకమ్మ తోట టీఎన్జీవోస్ భవన్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి జాతీయ పథకాన్ని ఎగరవేసి అమరవీరులకు జోహార్లు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, టీజీవో జిల్లా నాయకులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, సహాధ్యక్షులు రాగి శ్రీనివాస్, ముప్పిడి కిరణ్ కుమార్, నాగుల నరసింహస్వామి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ హమీద్, పెన్షన్ల సంఘం అధ్యక్షుడు కేశవరెడ్డి, కార్యదర్శి లింగయ్య, ఉపాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగార రమేష్ , నాలుగో తరగతి ఉద్యోగుల ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు తోట రామస్వామి, నరసింహారెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, సుమంత్ రావు, నేరెళ్ల కిషన్, గూడ ప్రభాకర్ రెడ్డి, పవన్ పోల్ కిషన్, మహిళా ఉద్యోగుల నాయకులు సబిత, సునీత, సరిత, హరిప్రియ, శైలజ, అఫ్జల్ అజ్గర్ సేవియా నాయక్, రాజేశ్వరరావు, సుధీర్, నాగరాజు, నగేష్ గౌడ్, రాజేశ్వరరావు, అనిల్ కుమార్, అనిల్ గూడ ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, వంశీ, అల్లే శీను, కాంతయ్య, పవన్, నరసన్న భీమ్రావు, కర్ణాకర్, అశోక్, అజయ్, నారాయణ పాల్గొన్నారు.

# భావోద్వేగాలతో ముడిపడివున్న తెలంగాణ

**టీఎన్‌జీఓస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్**

**హైదరాబాద్ జూన్ 02 (జనం సాక్షి) :**



తెలంగాణ ఆవిర్భావదినోత్సవ సందర్భంగా టిఎన్‌జీఓస్, యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్‌ఎం.హుస్సేని (ముజీబ్) గృహకల్ప కార్యాలయంలో కార్యవర్గ సభ్యులు, ఉద్యోగుల సమక్షంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. దశాబ్దాల పాటు సాగిన ఉద్యమాలు, బలిదానాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉన్నదని గుర్తు చేశారు. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ రాష్ట్రం మన తెలంగాణ బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగులు ఇంకా కష్టపడి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని తెలియచేస్తూ అందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు వైదిక్ శస్త్ర, బొల్లిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషి, ముహమ్మద్ వహీద్, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉద్యోగులకు రాష్ట్ర సెంట్రల్ లైబ్రరీ, అఫ్జల్ గంజ్‌లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన స్టేట్ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ రియాజ్ అహ్మద్‌ని కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదేశ్వర్, జిల్లా అధ్యక్షులు డా.ముజీబ్ కలిసి ఉద్యోగుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. రియాజ్ అహ్మద్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముజీబ్‌ని సన్మానించారు. గ్రంథాలయ సంస్థలో దీర్ఘకాల సమస్యలు చైర్మన్ దృష్టికి డాక్టర్ ముజీబ్ క్లుప్తంగా వివరించారు. రియాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించి అతి త్వరలో అన్ని సమస్యలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం కేక్ కటింగ్ చేశాక డాక్టర్ ముజీబ్ ఉద్యోగులతో కలిసి గన్ పార్క్ లో అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

## చదువుతో పాటు సాంప్రదాయ నృత్యాలు ఎంతో ముఖ్యం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జూన్ 2 (జనం సాక్షి)**



చదువు తోపాటు సాంప్రదాయ నృత్యాలు ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఎస్ డ్యాన్స్ మరియు ఫిట్నెస్ స్టూడియో ఆధ్వర్యంలో ఆదివారం తాండూర్ పట్టణంలోని సాయిపూర్ లో నిర్వహించిన నృత్య ప్రదర్శన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నృత్యకారులకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడాలు, నృత్యం కూడా చాలా ముఖ్యమైనవని తెలిపారు. వేసవి కాలంలో విద్యార్థులకు విలువైన సమయం వృధా కాకుండా ఇలాంటి క్యాంపులు నిర్వహించడం అభినందనీయ మన్నారు.విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఎదుగుదలకు ఆటపాటలు ఉపయోగపడు తాయన్నారు. విద్యార్థులకు చక్కటి ప్రదర్శన చేసే విధంగా శిక్షణ ఇచ్చిన రమేష్ మాస్టర్‌ను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బహ్రెయిన్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు

**హైదరాబాద్, జూన్ 2 (జనంసాక్షి) :** బహ్రెయిన్ లో ఎన్నారై బిఆర్ఎస్ సెల్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎన్నారై బిఆర్ఎస్ సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్ అధ్యక్షతన అండాలస్ గార్డెన్‌లో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా అమరవీరులను స్మరించుకొని కొవ్వొత్తులను వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం కేకును కట్ చేసి ఆనందోత్సాలతో తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఈ సంధర్భంగా ఎన్నారై బిఆర్ఎస్ సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేష్ బొలిశెట్టి మాట్లాడుతూ బహ్రెయిన్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం చావు నోట్లో తల పెట్టి 15 సంవత్సరాలు రాజీలేని పోరాటం చేసి, అమరవీరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. స్వరాష్ట్రం సిద్ధించాక పదేండ్లలో అటు అభివృద్ధి, ఇటు సంక్షేమంలో ఏరంగంలో చుసిన తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దారు ఇదంతా అధినేత కేసీఆర్ వల్లే సాధ్యమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడం అంటే తెలంగాణ చరిత్రను చెరిపేయడమేనని పేర్కొన్నారు. అలాంటి ఆలోచనను కాంగ్రెస్ ప్రేభుత్వం విరమించు కోవాలని కోరారు. కేసీఆర్ పదేండ్లలో యాభై ఏండ్ల అభివృద్ధి చేసి చూపిస్తే ఐదు నెలలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఐదేండ్లు వెనక్కి తీసుకుపోయింది. రైతులు శ్రమించి పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వాళ్ళ కాంగ్రెస్ పాలనలో రైతులకు మిగిలింది కన్నీళ్లేనని తెలిపారు. 420 హామీలు ,ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ వైఫల్యం చెందిందన్నారు. ఎన్నికల ముందు ఒకమాట, ఎన్నికల తరువాత ఒకమాట ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయమని అడిగితె ముఖ్యమంత్రి ఏ ఊరికిపోతే ఆ ఊరి దేవుడిపై ఒట్టు వేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చెప్పారు కానీ ఏమి చేయలేక పోయారని, పదేండ్ల మోడీ పాలనలో దేశానికి, తెలంగాణ రాష్టానికి చేసింది ఏమి లేదు తెలంగాణ నేలపై విషం చిమ్మడం, తెలంగాణకు సాగు నీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని, ఒక నవోదయ, ఒక మెడికల్ కాలేజ్ ఇవ్వలేదని తెలిపారు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీసెల్ ధరలు పెంచుతూ ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరణ చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ఎప్పటికైనా ప్రజల పక్షాన నిలబడేది బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రతో అధినేత కేసీఆర్ బయటకు వచ్చాక ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలో భయం మొదలైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో జాతీయ పార్టీలకంటే బీఆర్ఎస్ అధిక స్థానాలు గెలిచే అవకాశముందన్నారు. ఈకార్యక్రమములో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు బొలిశెట్టి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పుప్పాల బద్రి, మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్, కార్యదర్శులు, చెన్నమనేని రాజేందర్, సంగేపోలు దేవన్న, ఉత్కం కిరణ్ గౌడ్, బొలిశెట్టి ప్రమోద్, అరవింద్ బిఆర్ఎస్ నాయుకులు హాజరైన వారిలో వున్నారు.





# దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఘనుడు కెసిఆర్

- ఆధునిక భారతంలో మరో స్వాతంత్ర్య పోరాటమిది
- ఎక్స్ వేదికగా కెటిఆర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్, జూన్ 2 (జనంసాక్షి) :** దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని.. దశాబ్దం గడిచిన సందర్భమిదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా పేర్కొన్నారు. ఆధునిక భారతం కళ్లారా చూసిన మరో స్వాతంత్య్ర పోరాటం తెలంగాణ ఉద్యమం అని అభివర్ణించారు. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలను మన తెలంగాణ పదేళ్లలో చేసి చూపింది. నాడు కరవు, రాళ్లురప్పలు, కల్లోలిత తెలంగాణ.. నేడు పచ్చని, సుభిక్షమైన కోటి రతనాల వీణ. ప్రతి ఒక్కరికి తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. 60 ఏండ్ల విధ్వంస గాయాలను.. పదేండ్ల వికాసంతో మాన్పేసుకున్నామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం మరో స్వాతంత్ర్య పోరాటమని తెలిపారు. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలు దశాబ్దంలో అయ్యాయని వెల్లడించారు. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా దశాబ్దం గడిచిందని పేర్కొన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ కొనసాగాలని ఎక్స్ వేదికగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ ట్వీట్ చేశారు. దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని దశాబ్దం గడిచిన సందర్భమిది. ఆధునిక భారతం కళ్లారా చూసిన మరో స్వాతంత్య్ర పోరాటం మన తెలంగాణ ఉద్యమం. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిది. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనది. సబ్బండ వర్గాలు కొట్లాడి, పొట్లాడి మా రాష్ట్రం మాకంటూ సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మన తెలంగాణది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది అని అన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు గురుకుల విద్యార్థులు





- ఎంజెపి విద్యార్థులకు స్పెషల్ జ్యూరీ అవార్డు
- సీఎం చేతుల మీదుగా అందుకున్న సెక్రటరీ బడుగు సైదులు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల విద్యార్థులను స్పెషల్ జ్యూరీ అవార్డు వరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ ఈ అవార్డును అందుకున్నారు. ఆదివారం ఉదయం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రంలో పలు విభాగాలకు చెందిన సిబ్బంది, స్కూల్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభను ఎంజెపి విద్యార్థులు కనబరిచారు. నాగార్జునసాగర్, కొలిముంతలపాడు, కమలాపూర్ స్కూల్ విద్యార్థులు 70 మంది ఈ మార్చ్ ఫాస్ట్‌లో పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభా సామర్థ్యాలు కనబరిచిన బృందాలకు ముఖ్యమంత్రి అవార్డులు అందించారు. విద్యార్థుల్లో చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, మార్ట్ ఫాస్ట్‌లో తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించి అందరిచేత ఔరా అనిపించుకున్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల విద్యార్థులను అభినందిస్తూ ప్రత్యేక జ్యూరీ అవార్డు అందించారు. విద్యార్థుల ప్రతిభా పాటవాలను ప్రత్యక్షంగా చూసిన ముఖ్యమంత్రి సైదులును అభినందించారు. విద్యార్థులలో చదువు, ఆటలతో పాటు వారిలోని ప్రతిభను వెలికి తీసేలా, క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా గురుకుల విద్యార్థులు ఉంటున్నారని, విద్యార్థులలో ప్రతిభా సామర్థ్యాలను పెంపొందిస్తున్న సెక్రెటరీ సైదులుని, మార్చ్ ఫాస్ట్ బృందం కెప్టెన్‌గా చందును ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల శక్తి సామర్థ్యాలకు పదునుపెట్టిన ఎంజెపి సొసైటీ ఫిజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్ రావు, భాస్కర్, రామయ్య, సొసైటీ జాయింట్ సెక్రటరి తిరుపతి, పర్యవేక్షకులు కేశవులు తదితరులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్పెషల్ జ్యూరీ అవార్డు అందుకున్న విద్యార్థులను బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్రా వెంకటేశం ఐఎఎస్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులలో శక్తిసామర్థ్యాలను వెలికితీస్తున్న ఫిజికల్ డైరెక్టర్లను, గురుకుల సిబ్బందిని ఈ సందర్భంగా వారు అభినందించారు.

# మండల స్థాయిలో వాలీబాల్, కబడ్డీ పోటీలు

- విజేతలు కబడ్డీ సింగూర్, ముద్దాయిపేట వాలీబాల్ టీంలు





**పుల్కల్, జూన్ 2 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన సింగూర్ లో దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్ ఆధ్వర్యంలో హజ్రత్ మహ్మద్ పీర్ బాబన్ షా వలీ ర.హ దర్గ షరీఫ్, ఖాజా బందననవాజ్ ఉర్సు ఉత్సవాలను పుర్కరించుకొని ఆదివారం నాడు కడడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించగా మండలంలోని వివిధ గ్రామాల నుండి కబడ్డీ 12 టీంలు, వాలీబాల్ 18 టీంలు పాల్గొన్నాయి. ఈ క్రీడ పోటీలలో క్రీడకారులు ఉత్సహంగా పాల్గొని పోటీ పడ్డారు. కబడ్డీ విజేతలుగా ప్రథమ బహుమతి సింగూర్ టీం, ద్వితీయ బహుమతి మింపూర్ టీం, కైవసం చేసుకోగా, వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి ముద్దాయిపేట టీం కాగా ద్వితీయ బహుమతి మునిపల్లి టీం విజేతలుగా నిలిచింది. వీరికి దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్, సింగుర్ సర్పంచ్ రాజాగౌడ్, ఉప సర్పంచ్ మదార్, చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌస్ సాహేబ్, సయ్యద్ అజ్మత్, తజోద్దిన్, ఖయ్యుమ్, నసీరుద్దిన్, నఖీబ్, షాహేద్ తదితరులు పాల్గొన్నారు.

# తీహార్ జైలుకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

- ముగిసిన మధ్యంతర బెయిల్ గడువు



**న్యూఢిల్లీ, జూన్ 2 (జనంసాక్షి):** మధ్యంతర బెయిల్ గడువు ముగియడంతో ఆదివారం తీహార్ జైలు అధికారుల ముందు సరెండర్ అయ్యారు. అంతకుమునుపు, కేజ్రీవాల్ జుడీషియల్ కస్టడీ కోరుతూ ఈడీ రౌస్ ఎవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై కోర్టు తాజాగా కేజ్రీవాల్‌కు జూన్ 5 వరకూ జుడీషియల్ కస్టడీ విధించింది. సరెండర్ తరువాత కేజ్రీవాల్‌కు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని సమాచారం. ఆయన షుగర్, బీపీలను రికార్డు చేయనున్నారు. అంతకుమునుపు కేజ్రీవాల్ రాజ్‌ఘాట్ వద్ద జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులు అర్పించారు. అనంతరం, కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించారు. మీడియాతో కూడా మాట్లాడిన కేజ్రీవాల్.. తాను నియంతృత్వానికి వ్యతిరేకంగా గొంతెత్తినందుకే మళ్లీ జైలుకెళ్లాల్సి వస్తోందని అన్నారు. ఈ కేసులో పోలీసులు 500 ప్రదేశాల్లో రెయిడ్లు నిర్వహించినా ఒక్క పైసా కూడా రికవర్ చేయలేకపోయారని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై కూడా స్పందించిన కేజ్రీవాల్ అవన్నీ అవాస్తవాలని అన్నారు.

# యూఏఈలో ఆవరణ దినోత్సవ వేడుకలు







**హైదరాబాద్, జూన్ 2 (జనంసాక్షి) :** ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక, సంక్షేమ సంఘం (ఈఒసీఏ) ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యూఏఈలోని అజ్మాన్‌లోని హాబిటేట్ స్కూల్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాల కాలం పూర్తి చేసుకొని పదకొండవ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 250 మంది తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖులు, కుటుంబాలు, ఉద్యోగులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రీయ గీతం జయ జయహే తెలంగాణ జనని జయకేతనం, మన దేశ జాతీయ గీతం జనగణమన మరియు యూఏఈ జాతీయ గీతాన్ని ఆలపిస్తూ తో వేడుకలను ప్రారంభించారు. తెలంగాణ అమరవీరుల త్యాగనిరతిని స్మరిస్తూ, వారి త్యాగాలకు చిహ్నంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న అమరవీరుల స్థూపానికి హాజరయిన ప్రతి ఒక్కరు పుష్ప గుచ్చాలను పెట్టి, రెండు నిముషాలు మౌనం పాటించి, జోహార్ తెలంగాణ అమరవీరులకు జోహార్ జోహార్ అని నినదిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయ శంకర్ ఉద్యమానికి అందించిన మార్గదర్శకాన్ని కొనియాడారు. రాజకీయ ప్రక్రియ ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ఉద్యమానికి న్యాయకత్వం వహించిన కెసిఆర్ కృషిని అభినందిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఏర్పాటుకై ఉద్యమించిన నాయకులను, జేఏసీ, విద్యార్థి , ఉద్యోగ , మేధావుల, కవుల, కళాకారుల, ప్రపంచంలోని వివిధ తెలంగాణ సంఘాల పాత్రను గుర్తుచేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రములో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియచేస్తూ, రెండో ముఖ్యమంత్రిగా రాష్ట్ర పదవి బాధ్యతలను చేపట్టిన తెలంగాణ రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియచేసారు. ఇరు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. ఎన్నారైల సంసక్షేమంపై ముఖ్యమంత్రి వివిధ సందర్భాలలో మాట్లాడుతూ గల్ఫ్ సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తామని, ఉద్యమ సమయంలో ఈటీసీఏ నిర్వర్తించిన బాధ్యతను చేసిన ఉద్యమ సంఘీభావ కార్యక్రమాల జ్ఞాపకాలను, సభ్యుల సహకారాన్ని , కృషిని గుర్తుకు చేసుకొన్నారు. తెలంగాణ రాష్ట్ర చారిత్రక విశిష్టతకు సంబందించిన ప్రముఖులను గౌరవిస్తూ చిన్నారులు ప్రదర్శించిన విభిన్న వేషధారణలు అందరిని ఆకట్టుకొన్నాయి. మహిళ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. లోకల్ టాలెంట్‌కు పెద్దపీట వేస్తూ చిన్నారులకు తెలంగాణ ఔన్నత్యాన్ని తెలియచేసేలా వారికీ అవకాశం కల్పించి నిర్వహించిన ఆట పాటలు ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ రుచులతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈటీసీఏ ఫౌండర్ కిరణ్ కుమార్ పీచర, అధ్యక్షులు మామిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈటీసీఏను రాబోయే రోజుల్లో మరింత పటిష్టపర్చి, సాంస్కృతిక సేవ కార్యక్రమాలను విస్తృతపరుస్తామని తెలియచేసారు. 2024 జూన్ నుండి 2025 జూన్ వరకు సంబందించిన సంఘ కార్యక్రమాల వివరాలను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి నిర్వహణకు సహకరించిన కంప్లీట్ కిచెన్ సొల్యూషన్ అనిల్ కుమార్ కటుకం, హావెల్ షిప్పింగ్ లాజిస్టిక్స్ - రమేష్ గదార్ల , బ్లూ మార్క్ టెక్నికల్ సర్వీసెస్-చైతన్య చకినంలను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్ రావు, వినోద్ ఆచార్యులు, పీచర వెంకటేశ్వర్ రావు, అరవింద్ బాబు రాగం, ఎస్ పి కస్తూరి, తిరుమల్ రావు , శ్రీనివాస్ ఎలిగేటి , శేఖర్ గౌడ్ గుండవేని, సురేష్ రెడ్డి, రఘు ఎలిగేటి, రాము, సామ శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి సరోజ, మౌనిక గౌడ్, రాణి కోట్ల, విపుల దుర్శేటి , దీపిక, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మిన కారుమేఘం

- మూడురోజుల ముందే ముద్దాడిన రుతుపవనం
- మరో మూడ్రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో విస్తరణ
- ఆంధ్రప్రదేశ్‌ను తాకిన నైరుతి
- ఉరుములతో పలు ప్రాంతాల్లో తొలకరి



**హైదరాబాద్ /విశాఖపట్నం, జూన్ 2 (జనంసాక్షి):** అనుకున్న సమయం కన్నా మూడు రోజులు ముందే రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ చెదురు ముదురుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పొడి వాతావరణం ఉన్నచోట మాత్రం కొంత ఉక్కపోత ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది మొదటి మంచి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారిని సునంద పేర్కొన్నారు. ఈసారి సకాలంలో దేశమంతా రుతు పవనాలు విస్తరించి భారీ వర్షాలు నమోదు కానున్నాయి. రెమాల్ తుపాను కూడా బంగ్లాదేశ్ వైపు మరలిపోవడంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలడానికి అనువైన వాతావరణం ఏర్పడింది. నైరుతి రుతు పవనాలు త్వరగా రాష్ట్రంలోకి ప్రవేశించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి త్వరగా తెలుగు రాష్ట్రాల్లో రుతు పవనాలు కదులుతుండటంతో రైతులు విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గత ఏడాది సరైన వర్షాలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈసారి జూన్ నెల సాధారణ వర్షపాతాన్ని మించి వర్షాలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. కేవలం జూన్ నెల ఒక్కటే కాకుండా సెప్టెంబర్ వరకూ సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దక్షిణాదిన సాధారణం కంటే అధిక వర్షపాతం ఉంటుంది. జూన్-సెప్టెంబర్ అధిక వర్షపాతం నమోదు కావచ్చని తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండ, వేడి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో 50 డిగ్రీలు దాటి అధిక ఉష్ణోగ్రత నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నైరుతి రుతు పవనాలు త్వరగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశిస్తుండటంతో ఎండ, వేడిగాలుల నుంచి ఉపశమనం లభించినట్లు అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

రాజధాని హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారింది. అప్పటి వరకు ఎండతో మండిపోయిన నగరంలో వాతావరణం చల్లబడింది. మేఘావృతమైన వర్ష సూచన కనిపిస్తోంది. ఉరుములు మెరుపులతో పలు చోట్ల వర్షం పడింది. భాగ్యనగరాన్ని కారుమబ్బులు కమ్మేశాయి. నల్లటి దట్టమైన మేఘాలు నగర వ్యాప్తంగా ముసురుకున్నాయి. ఈ నేపథ్యంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన చేసింది. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం అలర్ట్ అయ్యింది. ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, ఆయా విభాగాల సిబ్బంది క్షేత్రస్థాయిలో అలర్ట్‌గా ఉన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలకుండగా, రోడ్లపై నీళ్లు నిలిచిపోకుండా.. చెట్లు, హోర్డింగ్స్ కూలిపోతే వెంటనే తొలగించేలా అధికారులు సమాయత్తం అయ్యారు. మరోవైపు టోల్ ఫ్రీ నెంబర్లను కూడా ఏర్పాటు చేశారు. ప్రజలు తమ తమ ప్రాంతాల్లో ఏమైనా సమస్యలుంటే వెంటనే ఈ నెంబర్లకు కాల్ చేసి సమాచారం తెలియజేయాల్సిందిగా అధికారులు తెలిపారు.

తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల్లోనూ భారీ వర్షం కురుస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో తొలకరి పలకరించింది. బజార్ హత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ తదితర మండలాల్లో వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లాలో ఒక్క సారిగా వాతావరణం మారింది. పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. మందమర్రి, ధర్మపురి, కమలాపూర్, కరీంనగర్, చెన్నూరు, పెద్దపల్లి, సిర్పూర్, కాగజ్‌నగర్, షాద్‌నగర్, మోత్కూరు, వలిగొండ, భువనగిరి సహా హైదరాబాద్‌లోని ఉప్పల్, రామంతాపూర్, చిలుకానగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, మేడిపల్లిలో భారీ వర్షకురుస్తోంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370